





www.aksharamtelugudaily.com

సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

ఆదివారం 10 డిసెంబర్ 2023 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12+12 సంపుటి : 06 సంచిక : 264 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI


## రేవంత్ సర్కార్‌పై గవర్నర్‌కు బిజెపి ఫిర్యాదు



# ఇచ్చిన మాట తప్పం

### వంద రోజులలో ఆరు హామీలు అమలు చేస్తాం ..

### ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం.. ప్రారంభించిన సీఎం రేవంత్







**హైదరాబాద్, డిసెంబర్ 9 (అక్షరం న్యూస్)**

అసెంబ్లీ ఎన్నికల వేళ ఇచ్చిన ఆరు గ్యారంటీలను 100 రోజుల్లో అమలు చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. ఆరు గ్యారంటీల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యానికి నిర్దేశించిన మహాలక్ష్మి పథకాన్ని, ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.10 లక్షలకు పెంచే మరో పథకాన్ని సీఎం ఇవాళ లాంఛనంగా ప్రారంభించారు. ఎమ్మెల్యేల ప్రమాణ స్వీకారం అయ్యాక అసెంబ్లీ ప్రాంగణంలో జరిగిన ఈ కార్యక్రమంలో.. ప్రొటెం స్పీకర్ అక్బరుద్దీన్ ఒవైసీ, మంత్రులు, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, సీఎస్ శాంతికుమారి, ఆర్టీసీ ఎండీ సజ్జనార్, అధికారులు పాల్గొన్నారు. ముందుగా ఆయన ఆరోగ్యశ్రీ లోగో, పోస్టర్‌లను ఆవిష్కరించారు. అనంతరం తెలంగాణ ప్రభుత్వం తరఫున బాక్సర్ నిఖత్ జరీన్‌కు రూ.2 కోట్ల చెక్కును అందజేశారు. ఒలింపిక్ శిక్షణ కోసం ఈ మొత్తాన్ని ఇస్తున్నట్లు ప్రకటించారు..
ఈ సందర్భంగా రేవంత్ మాట్లాడుతూ.. ” ఇవాళ తెలంగాణ ప్రజలకు పండగ రోజు. 2009, డిసెంబర్ 9న తెలంగాణ ప్రక్రియ ప్రారంభమైంది. తెలంగాణ తల్లి అంటే సోనియమ్మ రూపం కనిపిస్తుంది. నాది తెలంగాణ అని చెప్పే అవకాశం మనకు సోనియమ్మ ఇచ్చారు. ఇక్కడి ప్రజల కోసమే సోనియమ్మ ఆరు గ్యారంటీలను ఇచ్చారు.

## రైతుబంధు ఎప్పుడు జమ చేస్తారు..?

### మాజీ మంత్రి హరీశ్‌రావు

హైదరాబాద్ : అధికారం పక్షమైనా.. ప్రతిపక్షమైనా ఎప్పటికీ తాము ప్రజల పక్షాన నిలబడుతాము అని మాజీ మంత్రి హరీశ్‌రావు తేల్చిచెప్పారు. అధికారంలోకి వచ్చాక డిసెంబర్ 9వ తేదీన రైతు బంధు కింద రూ. 15 వేలు ఇస్తామని చెప్పారుఎప్పుడు రైతు బంధు ఇస్తారో చెప్పాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు. అసెంబ్లీలోని మీడియా పాయింట్ వద్ద హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు.కొత్తగా ప్రమాణ స్వీకారం చేసిన ఎమ్మెల్యేలందరికీ శుభాకాంక్షలు. రైతాంగం అంతా రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం కోసం వేచి చూస్తోందని తెలిపారు. వడ్లు అమ్ముకోకండి.. తాము బోనస్‌తో వడ్లు కొనుగోలు చేస్తామని కాంగ్రెస్ నేతలు ఎన్నికల ప్రచారంలో చెప్పారు. అధికారంలోకి వచ్చారు.. రూ. 500 బోనస్‌తో వడ్లు ఎప్పుడు కొంటారో చెప్పాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా మిగ్‌జాం తుపాను కారణంగా కొన్ని చోట్ల వడ్లు తడిశాయని, అలాంటి రైతులను ఆదుకోవాలని హరీశ్‌రావు కోరారు.



## ప్రమాణ స్వీకారం చేసిన 101 మంది ఎమ్మెల్యేలు

**హైదరాబాద్, డిసెంబర్ 9 (అక్షరం న్యూస్)**

తెలంగాణ మూడో అసెంబ్లీ కొలువుదీరింది. శనివారం ఉదయం 11 గంటలకు శాసనసభ సమావేశాలు ప్రారంభమయ్యాయి. ప్రొటెం స్పీకర్ అక్బరుద్దీన్ ఒవైసీ.. ఎమ్మెల్యేల చేత ప్రమాణస్వీకారం చేయించారు. మొదట సీఎం రేవంత్ రెడ్డి, ఆ తర్వాత మంత్రులు భట్టి విక్రమార్క, సీతక్క, శ్రీధర్ బాబు, జూపల్లి కృష్ణారావు, కొండా సురేఖ, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వర్ రావు ప్రమాణం చేశారు. అనంతరం ఎమ్మెల్యేలు ప్రమాణస్వీకారం చేశారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు 61 మంది, బీఆర్ఎస్ నుంచి 32 మంది, ఎంఐఎం నుంచి ఆరుగురు, సీపీఐ నుంచి ఒకరు ఎమ్మెల్యేగా ప్రమాణం చేశారు. ప్రొటెం స్పీకర్‌తో కలిపి మొత్తం 101 మంది ప్రమాణం చేశారు.ప్రమాణం చేసిన కాంగ్రెస్ ఎమ్మెల్యేలు వీరే..



## అమల్లోకి రాజీవ్ ఆరోగ్యశ్రీ

### పథకం సాయం రూ.10 లక్షలకు పెంపు-ఇందులో 1672 రోగాలకు చికిత్సలు

**హైదరాబాద్, డిసెంబర్ 9 (అక్షరం న్యూస్)**

: దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న పేదలందరికీ కార్పొరేట్ వైద్యం అందించేందుకు చేయూత పథకం కింద రాజీవ్ ఆరోగ్యశ్రీ సాయాన్ని రూ.10 లక్షలకు పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం కింద ఎంపిక చేసిన అన్ని ఆసుపత్రుల్లో 1,672 రోగాలకు వైద్యం అందించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంది. రాజీవ్ ఆరోగ్యశ్రీ కింద సాయం పెంచుతూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని జిల్లాలో లాంఛనంగా జిల్లా




## గ్రేటర్ హైదరాబాద్‌ను వణికిస్తున్న చలి

**హైదరాబాద్, డిసెంబర్ 9 (అక్షరం న్యూస్)**

ఉష్ణోగ్రతలు సాధారణస్థాయి కంటే దిగువకు పడిపోవడంతో గ్రేటర్ హైదరాబాద్‌లో చలి తీవ్రత పెరుగుతున్నది. శనివారం ఉదయం నుంచి రాత్రి వరకు నగరంలో 30.6 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రత, 17.7 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. గాలిలో తేమ 43శాతంగా నమోదైనట్లు హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది.



## కౌన్ బనేగా ఛత్తీస్‌గఢ్ సీఎం..?

రాయపూర్: మూడు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ గెలిచి వారం రోజులవుతున్నా సీఎంల ఎంపికపై జరుగుతున్న జాప్యంపై వరుస విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఛత్తీస్‌గఢ్ సీఎం ఎవరనే విషయంలో సస్పెన్స్ కొనసాగుతుండటంపై ఆపద్ధర్మ ముఖ్యమంత్రి, కాంగ్రెస్ నేత భూపేష్ బఘేల్ శనివారంనాడు వ్యంగ్యోక్తులు గుప్పించారు. ఎవరు ముఖ్యమంత్రి అవుతారో తెలుసుకోవాలని తాము కూడా ఆసక్తిగా ఎదురుచూస్తున్నామని వ్యాఖ్యానించారు. 'కౌన్ బనేగా కరోడ్‌పతి' తరహాలోనే 'కౌన్ బనేగా సీఎం'



## వైద్యుల పర్యవేక్షణలో కేసీఆర్ నడక

ఎర్రవెల్లిలోని ఫామ్ హౌస్ లోని బాత్రూమ్ లో కేసీఆర్ ప్రమాదవశాత్తు కాలుజారి పడిన ప్రమాదంలో ఆయన కాలుకు ఫ్యాక్చర్ అయింది.హైదరాబాద్ లోని యశోద ఆసుపత్రిలో ఆయనకు శస్త్ర చికిత్సను నిర్వహించారు. స్టీల్ ప్లేట్లను అమర్చారు. మరోవైపు, వాకర్ ఆధారంగా కేసీఆర్ నడిచేందుకు ప్రయత్నిస్తున్నారు. ఆయన నడవడాన్ని వైద్యులు దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు.



## దేశంలో కరోనా కలకలం..

### ఒకే ఒక్క రోజులో ఎన్ని కేసులంటే..



# 100 రోజుల్లో గ్యారెంటీ



**తెలంగాణ ఇచ్చినంత పక్కాగా ఆరు హామీల అమలు**

**రెండ్రోజులకే రెండింటిని అమలు చేశాం**

**సంక్షేమ, అభివృద్ధి రాష్ట్రంగా తెలంగాణ**

**ప్రజలందరికీ ప్రభుత్వ వైద్యమే లక్ష్యం**

**ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలు**

**మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,**

**ఆరోగ్యశ్రీ చేయూత పథకాలు ప్రారంభం**

**బస్సులో ప్రయాణించిన రాష్ట్ర మంత్రులు**

**ఆరోగ్యశ్రీతో 90 లక్షల కుటుంబాలకు లబ్ధి**

**నిఖత్ జరీన్‌కు 2 కోట్ల చెక్కు అందజేత**

**హైదరాబాద్, డిసెంబరు 9 :**
కాంగ్రెస్ ఎన్నికల హామీ ఆరు గ్యారెంటీల్లో రెండింటిని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి శనివారం ప్రారంభించారు. ఏడో తేదీన ప్రమాణ స్వీకారం చేసిన రేవంత్ సర్కారు రెండు రోజుల్లోనే ఆరు హామీల్లో రెండింటికి శ్రీకారం చుట్టింది. తెలంగాణ ఏర్పాటు నిర్ణయాన్ని ప్రకటించిన సోనియా పుట్టిన రోజు డిసెంబరు 9నే ఇందుకు ముహూర్తంగా ఎంచుకోవడం విశేషం. అణా ఖర్చు లేకుండా మహిళలు ఆర్టీసీ బస్సుల్లో రాష్ట్రంలో ఎక్కడి నుంచి ఎక్కడికైనా ప్రయాణించడానికి వీలు కల్పించే మహాలక్ష్మి పథకం మొదటిదికాగా, రూ.10 లక్షల కవరేజీతో రాజీవ్ ఆరోగ్యశ్రీ చేయూత పథకం రెండోది. శనివారం శాసనసభ ప్రాంగణంలో రెండు పథకాలను ప్రారంభించిన అనంతరం సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రంలో అందరూ నా తెలంగాణ అని సగర్వంగా చెప్పుకొనే అవకాశాన్ని సోనియా కల్పించారని కొనియాడారు. 2009 డిసెంబరు 9న సోనియా, మన్మోహన్ నిర్ణయంతో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియను ప్రారంభిస్తున్నట్లు నాటి కేంద్ర మంత్రి చిదంబరం ప్రకటించారన్నారు. దాంతో 60 ఏళ్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షకు చట్టబద్ధత వచ్చిందని చెప్పారు. అందుకే, డిసెంబరు 9 తెలంగాణ ప్రజలకు పండుగ రోజని చెప్పారు. 2004లో కరీంనగర్ సభలో ఇచ్చిన హామీని సోనియాగాంధీ 2014 జూన్ 2న నెరవేర్చారన్నారు. అదే రీతిన ఈ ఏడాది సెప్టెంబరు 17న సోనియాగాంధీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను తప్పనిసరిగా అమలు చేస్తామని ప్రకటించారు.

ప్రభుత్వం ఏర్పాటు చేసిన రెండు రోజులకే రెండు గ్యారెంటీలను అమలు చేస్తున్నామని ప్రస్తావించారు. రాష్ట్ర ప్రజలందరికీ ప్రభుత్వమే వైద్యం అందించాలన్న లక్ష్యంతో రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాన్ని విస్తరించామని, తెలంగాణ నలుమూలల ఎక్కడి నుంచి ఎక్కడికైనా ఆడబిడ్డలు అణా పైసా ఖర్చు లేకుండా ఆర్టీసీ బస్సులో ప్రయాణించడానికి మహాలక్ష్మి పథకాన్ని తెచ్చామని చెప్పారు. మాణిక్‌రావు ఠాక్రేతో పాటు సహచర మంత్రులు, శాసనసభ్యులు, అధికారులంతా ఈ శుభ కార్యక్రమంలో పాల్గొని ఉచిత ప్రయాణ పథకాన్ని ప్రారంభించినట్టు పేర్కొన్నారు. మహిళా మంత్రులు, మహిళా శాసనసభ్యులు, మహిళా అధికారులతో కలిసి ట్యాంక్‌బండ్ అంబేద్కర్ విగ్రహం వరకు వెళ్లి, ఆయనకు నివాళులు అర్పించి తిరిగి వచ్చామన్నారు. తెలంగాణ గ్యారెంటీని సోనియా ఎలా నిలబెట్టుకున్నారో కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలను కూడా అంతే నిక్కచ్చిగా వంద రోజుల్లో అమలు చేస్తామని రేవంత్ ప్రకటించారు. తెలంగాణను సంక్షేమ రాష్ట్రంగా, అభివృద్ధి రాష్ట్రంగా తీర్చిదిద్దుతామన్నారు. ఈ సందర్భంగా రేవంత్ పటియాలాలో శిక్షణ పొందుతున్న ప్రపంచ బాక్సింగ్ చాంపియన్ నిఖత్ జరీనాకు రూ.2 కోట్ల ప్రోత్సాహకాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ప్రొటెం స్పీకర్ అక్బర్, రవాణా మంత్రి పొన్నం ప్రభాకర్, మంత్రులు ఉత్తమ్ కుమార్‌రెడ్డి, శ్రీధర్‌బాబు, పొగులేటి శ్రీనివాసరెడ్డి, దామోదర్ రాజనర్సింహ, సీతక్క, కొండా సురేఖ, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, రవాణా శాఖ కార్యదర్శి వాణి ప్రసాద్, ఆర్టీసీ ఎండీ సజ్జనార్, రవాణా శాఖ జాయింట్ కమిషనర్ పాండురంగ నాయక్ తదితరులు పాల్గొన్నారు. సీతక్క, కొండా సురేఖలు జెండా ఊపి బస్సును ప్రారంభించారు. మహిళా మంత్రులకు జీరో టిక్కెట్ అందజేశారు. మహిళలు కాకుండా బస్సులో ఎక్కిన పురుషుల టికెట్ చార్జీలను రవాణా మంత్రి పొన్నం ప్రభాకర్ భరించారు.

ఖుషీ ఖుషీగా విద్యార్థినులు

హైదరాబాద్ సిటీ/ మారేడుపల్లి, డిసెంబర్ 9 (ఆంధ్రజ్యోతి): హైదరాబాద్‌లో శనివారమే ఉచిత బస్సు ప్రయాణాలు మొదలయ్యాయి. ఈ పథకం పట్ల రాష్ట్ర వ్యాప్తంగా మహిళలతో పాటు ఇతర ప్రజల్లోనూ ఆసక్తి నెలకొంది. ఈ పథకం రాష్ట్రమంతటా ఉన్నప్పటికీ ప్రభావం హైదరాబాద్ నగరంలోనే ఎక్కువగా ఉంటుంది. ముఖ్యంగా బస్ పాసులతో ప్రయాణించే కాలేజీ విద్యార్థినులకు, ప్రయివేటు, ప్రభుత్వ ఉద్యోగినులకు ఇది గొప్ప ఊరటగా కనిపిస్తోంది. హైదరాబాద్ నుంచి ఇక ఎప్పుడైనా ఉచితంగా మా సొంత ఊరికి వెళ్లొచ్చు అని కరీంనగర్‌కు చెందిన ఓ విద్యార్థిని వ్యాఖ్యానించింది. మహాలక్ష్మి పథకంపై భారీ ఎత్తున ప్రచారం చేయాలని ఆర్టీసీ నిర్ణయించింది. నగరంలో 4 లక్షల మంది మహిళలు ఉచితంగా ప్రయాణిస్తారని అంచనా. నగరానికి వచ్చే జిల్లా బస్సుల్లో మరో 50 వేల మంది మహిళలు ఉంటారని చెబుతున్నారు. సోమవారం నుంచి సిటీ బస్సుల్లో మహిళా ప్రయాణికుల రద్దీ పెరిగే అవకాశాలుంటాయని అంచనా వేస్తున్నారు. ప్రయాణికులకు ఇబ్బందులు కలగకుండా పదిరోజుల పాటు బస్టాండ్లు, రద్దీ ప్రాంతాల్లో ఆర్టీసీ అధికారులు, సిబ్బందిని నియమిస్తారు. ఉచిత ప్రయాణాల నేపథ్యంలో యాదగిరిగుట్ట, శ్రీశైలం, వేములవాడ, కొమురవెల్లితో పాటు తెలంగాణ జిల్లాలోని పలు పుణ్యక్షేత్రాలకు సెలవు రోజుల్లో ప్రయాణికుల రద్దీ కొంత పెరిగే అవకాశాలుంటాయని ఆర్టీసీ భావిస్తోంది. ఇందుకు సన్నద్ధమవుతోంది. ఉచిత సేవల నేపథ్యంలో ఆర్టీసీ డ్రైవర్లు, కండక్టర్లు ఉన్నతాధికారులు మహిళా ప్రయాణికులతో మర్యాదగా ఉండాలంటూ ప్రత్యేక సూచనలు చేశారు. విద్యార్థినులతో పాటు విదార్థులకు కూడా ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఉచిత ప్రయాణానికి ప్రైవేటు సంస్థల ఉద్యోగ గుర్తింపు కార్డులను కూడా అనుమతించాలనే విజ్ఞప్తులు వస్తున్నాయి. ఉచిత ప్రయాణం అమలు చేయడం ద్వారా ముఖ్యమంత్రి మాట నిలబెట్టుకున్నారని జగిత్యాలకు చెందిన మహిళ ప్రశంసించారు.

# అమల్లోకి రాజీవ్ ఆరోగ్యశ్రీ

కలెక్టర్ నారాయణరెడ్డి ప్రారంభించారు. పేదలందరికీ ఉచిత కార్పోరేట్ వైద్యం అందించేందుకు చేయూత పథకం ద్వారా రాజీవ్ ఆరోగ్యశ్రీ కింద రూ.10 లక్షలు సంవత్సరానికి వైద్య ఆరోగ్య సహాయం ఇవ్వనున్నట్లు కలెక్టర్ తెలిపారు. అంతేకాకుండా ప్రభుత్వ పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్ పోట్రు అన్నారు. శనివారం శామీర్‌పేట సామాజిక ఆరోగ్య కేంద్రంలో చేయూత (రాజీవ్‌ఆరోగ్యశ్రీ ) పథకాన్ని ప్రారంభించారు. అనంతరం ఆరోగ్యశ్రీ పథకం పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ, డీఎంహెచ్‌వో పాల్వన్ కుమార్, ప్రదీప్ కుమార్, సుధాకర్ షిండే, జిసిహెచ్ సూపరింటెండెంట్ రామచంద్రయ్య, రాజీవ్ ఆరోగ్యశ్రీ ఇన్చార్జి వీరేశం, ఆర్టీసీ డిప్యూటీ రీజినల్ మేనేజర్ రాజు, డిపో మేనేజర్ బాక్సి నాయక్, తాసిల్దార్ లక్ష్మీనారాయణ , మున్సిపల్ కమిషనర్ జాకీర్ అహ్మద్ , వైద్య కళాశాల ప్రిన్సిపల్ నాగమణి, సుధాకర్ రెడ్డి, మండల అధ్యక్షుడు రాజశేఖర్ రెడ్డి, మండల కోఆప్షన్ మెంబర్ ఎర్రవల్లి జాఫర్ తదితరులు పాల్గొన్నారు.

## రేవంత్ సర్కార్‌పై గవర్నర్‌కు
# బిజెపి ఫిర్యాదు

హైదరాబాద్ కొత్తగా ఏర్పాటైన రేవంత్ సర్కార్ పై బిజెపి గరం గరం అవుతున్నది%ొా% సభా సంప్రదాయాలకు తిలోదకాలు ఇచ్చింటూ మండిపడుతున్నది.. ఈ మేరకు రాజ్?భవన్?లో గవర్నర్ తమిళిసైని తెలంగాణ బీజేపీ ఎమ్మెల్యేలు కలిశారు. ప్రభుత్వం సంప్రదాయం పాటించలేదని ఫిర్యాదు చేశారు. ప్రొటెం స్పీకర్ గా అక్బరుద్దీన్ నియామకంపై బీజేపీ అభ్యంతరం వ్యక్తం చేసింది.
సీనియర్లు ఉన్నప్పటికీ అక్బరుద్దీన్ ఓవైసీని ప్రొటెం స్పీకర్ గా నియమించారని ఎమ్మెల్యేలు గవర్నర్ కు వివరించారుఈ నేపథ్యంలో బీజేపీ ఎమ్మెల్యేలు 8 మంది అసెంబ్లీ సమావేశాలకు హాజరుకాలేదు.
తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల వేళ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను 100 రోజుల్లో అమలు చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఆరు గ్యారెంటీల్లో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యానికి నిర్దేశించిన మహాలక్ష్మి పథకాన్ని, ఆరోగ్య శ్రీ పరిమితిని రూ. 10 లక్షలకు పెంచే మరో పథకాన్ని సీఎం శనివారం అసెంబ్లీ వేదికగా ప్రారంభించారు. మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కోసం జీరో చార్జీ టికెట్‌ను సీఎం ఆవిష్కరించారు. ఆరోగ్య శ్రీ లోగో, పోస్టర్‌ను కూడా ఆవిష్కరించారు. అనంతరం తెలంగాణ ప్రభుత్వం తరపున బాక్సర్ నిఖత్ జరీన్‌కు రూ. 2 కోట్ల చెక్కును అందజేశారు.ఈ కార్యక్రమంలో ప్రొటెం స్పీకర్ అక్బరుద్దీన్ ఒవైసీ, మంత్రులు, ఎమ్మెల్యేలు, సీఎస్ శాంతి కుమారి, ఆర్టీసీ ఎండీ సజ్జనార్‌తో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు. అసెంబ్లీ ఆవరణ నుంచి ట్యాంక్‌బండ్ అంబేద్కర్ విగ్రహం వరకు సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు, ఎమ్మెల్యేలు ఆర్టీసీ బస్సులో ప్రయాణించారు.

# ప్రమాణ స్వీకారం చేసిన 101 మంది ఎమ్మెల్యేలు

రేవంత్ రెడ్డి, భట్టి విక్రమార్క, సీతక్క, శ్రీధర్ బాబు, జూపల్లి కృష్ణారావు, కొండా సురేఖ, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వర్ రావు, చిట్టెం పర్ణికా రెడ్డి, మట్టా రాగమయి, పద్మావతి రెడ్డి, యశస్విని రెడ్డి, ఆది శ్రీనివాస్, ఆది నారాయణ, ఆడ్లూరి లక్ష్మణ్ కుమార్, అనిరుధ్ రెడ్డి, మనోహర్ రెడ్డి, బాలు నాయక్ నేనావత్, చిక్కుడు వంశీకృష్ణ, విజయ రమణారావు, దొంతి మాధవరెడ్డి, గడ్డం ప్రసాద్ కుమార్, గడ్డం వినోద్, గండ్ర సత్యనారాయణ రావు, మధుసూదన్ రెడ్డి, బీర్ల ఐలయ్య, రామ్‌చందర్ నాయక్, కేఆర్ నాగరాజు, కే శంకరయ్య, కసిరెడ్డి నారాయణరెడ్డి, కవ్వంపల్లి సత్యనారాయణ, ప్రేమ్ సాగర్ రావు, కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, కోరం కనకయ్య, రాజేశ్ రెడ్డి, కుంభం అనిల్ కుమార్ రెడ్డి, జయవీర్ రెడ్డి, లక్ష్మీకాంతారావు, మదన్ మోహన్ రావు, మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, మల్ రెడ్డి రంగారెడ్డి, మందుల సామేల్, మేడిపల్లి సత్యం, తుడి మేఘారెడ్డి, మురళీ నాయక్ భుక్యా, మైనంపల్లి రోహిత్, నాయిని రాజేందర్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, పటోళ్ల సంజీవ్ రెడ్డి, పాయం వెంకటేశ్వర్లు, రాందాస్ మాలోత్, రేవూరి ప్రకాశ్ రెడ్డి, రేకులపల్లి భూపతి రెడ్డి, టీ రామ్మోహన్ రెడ్డి, వాకిటి శ్రీహరి, వెడ్మ బొజ్జు, వేముల వీరేశం, గడ్డం వివేక్, యెన్నం శ్రీనివాస్ రెడ్డి.

బీఆర్ఎస్ నుంచి ప్రమాణం చేసింది వీరే..
కోవా లక్ష్మి, లాస్య నందిత, పటోళ్ల సబితా ఇంద్రారెడ్డి, సునీతా లక్ష్మారెడ్డి, అనిల్ జాదవ్, అరికెపూడి గాంధీ, బండారి లక్ష్మారెడ్డి, బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, చామకూర మల్లారెడ్డి, చింతా ప్రభాకర్, దానం నాగేందర్, సుధీర్ రెడ్డి, గంగుల కమలాకర్, గూడెం మహిపాల్ రెడ్డి, జగదీశ్ రెడ్డి, కేపీ వివేకానంద, కాలే యాదయ్య, కాలేరు వెంకటేశ్, కల్వకుంట్ల సంజయ్, మాణిక్ రావు, మాధవరం కృష్ణారావు, మాగంటి గోపీనాథ్, మర్రి రాజశేఖర్ రెడ్డి, ముఠా గోపాల్, ప్రశాంత్ రెడ్డి, డాక్టర్ సంజయ్, పోచారం శ్రీనివాస్ రెడ్డి, ప్రకాశ్ గౌడ్, తలసాని శ్రీనివాస్ యాదవ్, తెల్లం వెంకట్రావ్, హరీశ్‌రావు, విజయుడు.

ఎంఐఎం నుంచి ఆరుగురు ప్రమాణం
అహ్మద్ బిన్ అబ్దుల్లా బలాల, జాఫర్ హుస్సేన్, కౌసర్ మెయినుద్దీన్, జుల్ఫికర్ అలీ, మహ్మద్ మాజీద్ హుస్సేన్, మహ్మద్ మోబిన్.

సీపీఐ నుంచి ఒకరు
కూనంనేని సాంబశివరావు

# కౌన్ బనేగా ఛత్తీస్‌గఢ్ సీఎం..?

అనే సస్పెన్స్ మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్‌లో కొనసాగుతోందని శనివారంనాడిక్కడ మీడియాతో మాట్లాడుతూ అన్నారు.కాగా, బీజేపీ నియమించిన ముగ్గురు కేంద్ర పరిశీలకులు అర్జున్ ముండా, సర్బానంద్ సోనోవాల్, దుష్యంత్ గౌతమ్‌లు శనివారంనాడు ఛత్తీస్‌గఢ్ చేరుకున్నారు. ఆదివారంనాడు బీజేపీ లెజిస్లేటివ్ పార్టీ సమావేశం జరుగనుంది. మధ్యప్రదేశ్‌కు సైతం పార్టీ కేంద్ర పరిశీలకు ఆదివారం చేరుకోనున్నారు. 11న లెజిస్లేటివ్ పార్టీ సమావేశం కానుంది.

బీజేపీకి క్రమశిక్షణ లేదన్న అశోక్ గెహ్లాట్

కాగా, రాజస్థాన్ ఆపద్ధర్మ ముఖ్యమంత్రి, కాంగ్రెస్ సీనియర్ నేత అశోక్ గెహ్లాట్ సైతం బీజేపీ అధినాయకత్వం సీఎం ఎంపిక విషయంలో చేస్తు్న్న జాప్యాన్ని శనివారంనాడు నిలదీశారు. బీజేపీలో క్రమశిక్షణ లేదంటూ చురకలు అంటించారు. అదే పని తాము (కాంగ్రెస్) చేసి ఉంటే ఎన్ని అభియోగాలు చేసేవారో చెప్పలేనని అన్నారు. ఇప్పటికి ఏడు రోజులైనా ముఖ్యమంత్రి ఎంపిక చేయడంలో బీజేపీ జాప్యం చేస్తోందని, త్వరగా నిర్ణయం తీసుకోవాలని తాను కోరుతున్నానని చెప్పారు

# దేశంలో కరోనా కలకలం..

ప్రపంచాన్నే వణికించిన కరోనా పేరు చెబితే చాలు అంతా భయంతో వణికిపోయేవారు. అయితే రాను రాను దాని ప్రభావం తగ్గిపోవడంతో ప్రస్తుతం చర్చించుకోవడమే మానేశారు. అయితే ప్రస్తుతం చలికాలం ప్రారంభమవడంతో కారోనా పాజిటివ్ కేసులు మళ్లీ పెరుగుతున్నాయి. దేశంలో శనివారం ఒక్కరోజే 148 కొత్త కేసులు నమోదయ్యాయి. కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ డిసెంబర్ 9న ఈ వివరాలు వెల్లడించింది.కొత్త కేసులతో కలిపి ప్రస్తుతం కరోనా కేసుల (%జశీతీశీఖ ఝంవం%) సంఖ్య 808కి పెరిగింది. ఇప్పటివరకు ప్రపంచ వ్యాప్తంగా 4,50,02,889 మంది కరోనా వైరస్ బారిన పడ్డారని తెలిసింది. అలాగే మొత్తం 5,33,306 మంది మృత్యువాత పడ్డారు. మరోవైపు కరోనా నుంచి 4,44,68,775 మంది కోలుకున్నారని ఆరోగ్య శాఖ ప్రకటించింది. అలాగే జాతీయ రికవరీ రేటు 98.81 శాతం, మరణాల రేటు 1.19 శాతంగా ఉందని వెల్లడించింది. దేశంలో ఇప్పటి వరకూ మొత్తం 20.67 కోట్ల కోవిడ్-19 వ్యాక్సిన్ డోసులు అందించినట్లు కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ (%ఖఅఱశీఅ వీఱఅఱర్‌తీఎ శీట ఎముశ్రీస్త్ర%) వెబ్‌సైట్ నివేదించింది.

# ఇక పల్లె పోరు

- **ఫిబ్రవరిలో ముగియనున్న పదవీ కాలం**
- **మొదలైన ఏర్పాట్లు**
- **జగిత్యాల జిల్లాలో 385 పంచాయతీలు.. 3,536 వార్డులు**

జగిత్యాల, డిసెంబరు 9: అసెంబ్లీ ఎన్నికల హడావుడి ముగిసింది. త్వరలోనే పల్లె పోరుకు నగారా మోగనుంది. గ్రామాల్లో పంచాయతీ ఎన్నికల సందడి మొదలైంది. గ్రామ పంచాయతీ సర్పం చులు, వార్డు మెంబర్ల పదవీకాలం ముగిసేందుకు ఇంకా కొద్ది రోజుల గడువు మాత్రమే ఉంది. దీంతో రాష్ట్రంలో పంచాయతీ ఎన్నికల నిర్వహణ కు ఎన్నికల కమిషన్ రంగం సిద్ధం చేస్తోంది. ఈ మేరకు ఎన్నికల నిర్వహణకు అవసరమైన పోలింగ్ కేంద్రాలు, అధికారుల నియామకం, ఓటరు జాబితా తదితర ఏర్పాట్లు పూర్తి చేయాలని రాష్ట్ర ఎన్నికల కమిషన్ జిల్లా అధికారులకు ఉత్తర్వులు జారీ చేసింది. ఎన్నికల నిర్వహ ణకు అవసరమైన సిబ్బందిని సర్దుబాటు చేసుకుని, వివరాలు టీపోల్ సాఫ్ట్‌వేర్‌లో నమోదు చేయాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఈ మేరకు జగిత్యాల జిల్లాలో అవసరమైన వివరాలను పంచాయతీ అధికారులు సేకరించి ఉన్నతాధికారులకు పంపారు.

మార్గదర్శకాలు విడుదల

రాష్ట్ర ఎన్నికల సంఘం ఎన్నికల నిర్వహణపై ఉత్తర్వుల్లో జిల్లా అధికారులకు స్పష్టమైన మార్గదర్శకాలు విడుదల చేసింది. అధికారులు, సిబ్బంది నియామక ప్రక్రియను ఈ నెల 30లోగా పూర్తి చేయాలని ఆదే శించింది. గ్రామాల వారీగా ఓటర్ల జాబితా, బ్యాలెట్ బాక్స్‌లను సిద్ధం చేసుకోవాలని సూచించింది. 200 మంది ఓటర్లు ఉన్న పంచాయతీకి ఒక ప్రిసైడింగ్ అధికారితో పాటు ఒక పోలింగ్ అధికారిని నియమించ నున్నారు. అలాగే 400 మంది ఓటర్లు ఉంటే ఒక పీవో, ఇద్దరు పోలింగ్ అధికారులు, 650 మంది వరకు ఓటర్లు ఉన్న పోలింగ్ కేంద్రంలో ఒక ప్రిసైడింగ్ అధికారితో పాటు ముగ్గురు పోలింగ్ అధికారులు విధులు నిర్వర్తించనున్నారు. మేజర్ పంచాయతీల్లో ఓటర్లు 650 మందిని మించి ఉంటే అదనంగా మరో పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయనున్నారు. జిల్లాలో గతంలో మాదిరిగా మూడు విడతల్లో పంచాయతీ ఎన్నికలు నిర్వహించ నున్నట్లు తెలుస్తోంది. ఒక్కో విడతలో సుమారు 4 వేల మంది ఉద్యోగు లు విధులు నిర్వహించాల్సి ఉంటుందనే అంచనా ఉంది.

జిల్లాలో 385 పంచాయతీలు

జిల్లాలో జగిత్యాల, కోరుట్ల, మెట్‌పల్లి పంచాయతీ డివిజన్లు ఉన్నాయి. 385 పంచాయతీలు, 3,536 వార్డులు ఉన్నాయి. జిల్లా వ్యాప్తంగా సుమా రు 7,25,702 మంది జనాభా ఉండగా ఇందులో ఎస్సీ జనాభా 1,40,361 మంది, ఎస్టీలు 21,839 మంది, ఇతరులు 5,63,502 మంది ఉన్నట్లు అంచనా ఉంది. ఇటీవల నిర్వహించిన అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా విడుదల చేసిన ఓటరు జాబితా ప్రకారం జిల్లాలోని మూడు నియోజక వర్గాల్లో 6,99,203 మంది ఓటర్లు ఉన్నారు. ఇందులో పురుషులు 3,37,919 మంది, స్త్రీలు 3,61,254 మంది, ఇతరులు 30 మంది ఉన్నారు. జిల్లాలో 2019 సంవత్సరంలో పంచాయతీ ఎన్నికలు మూడు విడతలుగా నిర్వహించారు. మొదటి విడత 2019 జనవరి 21న జరగగా, రెండో విడత 2019 జనవరి 25న, మూడో విడత 2019 జనవరి 30న జరిగింది. గత పంచాయతీ ఎన్నికలతో పోలిస్తే ప్రస్తుతం సుమారు 70 వేల మంది ఓట ర్లు పెరిగారు. ఎన్నికల సంఘం మరోసారి ఓటరు నమోదుకు అవకాశం కల్పిస్తే ఈ సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంది. అలాగే పోలింగ్ కేంద్రాల సంఖ్య కూడా పెరిగేందుకు ఆస్కారం ఉంది.



రిజర్వేషన్లపై అనుమానాలు

2019లో అప్పటి ప్రభుత్వం ప్రత్యేక జీవో ద్వారా ఖరారు చేసి పంచా యతీ ఎన్నికలు నిర్వహించింది. ఖరారు చేసిన రిజర్వేషన్లు పదేళ్ల వరకు వర్తిస్తాయని స్పష్టం చేసింది. సర్పంచులు, వార్డు మెంబర్లుగా ఎన్నికైన వారి పదవీ కాలం 2024 ఫిబ్రవరి 1తో ముగియనుంది. దీంతో ఎన్నికల సంఘం రానున్న రెండు, మూడు నెలల్లోనే ఎన్నికలు నిర్వహించే అవ కాశం ఉంది. అయితే పాత రిజర్వేషన్ల ప్రకారం ఎన్నికలు నిర్వహి స్తారా.. కొత్త ప్రభుత్వం మార్పులు చేస్తుందా...అనే దానిపై అనుమానాలు ఉన్నా యి. ఇప్పటికే ప్రస్తుత సర్పంచులు, వార్డు మెంబర్లు రిజర్వేషన్లు కొనసాగితే మరోసారి పోటీలో దిగేందుకు క్షేత్రస్థాయిలో ఏర్పాట్లు చేసుకుంటున్నారు. రిజర్వేషన్లు మారిస్తే పెరిగిన జనాభా ప్రాతిపదికన ఎస్సీ, ఎస్టీ, బీసీ జనరల్ స్థానాలకు మరోసారి రిజర్వేషన్లు ప్రకటించాలని ప్రస్తుత అసెంబ్లీ ఎన్నికల కోసం ప్రకటించిన ఓటరు జాబితాను ప్రామా ణికంగా తీసుకునే అవకాశం ఉంది. ఈ జాబితాను వార్డుల వారీగా విభ జించాల్సి ఉంటుంది. సర్పంచులు, వార్డు సభ్యుల పదవీకాలం ముగిసే లోపు ఎన్నికల ప్రక్రియ పూర్తి చే యాలని ఎన్నికల సంఘం భావిస్తోంది. దీంతో పల్లెల్లో మరోసారి ఎన్నికల సందడి నెలకొంది.



# చార్మినార్ 6వ జోన్లోనే...మెదక్ జిల్లా ఉండాలే...

**సర్కారు వెంటనే ప్రకటించాలి**

**ఉద్యమాలు,పోరాటాలు చేసి హక్కులు సాధించుకుంటాం**

**ప్రెస్మీట్‌లో... పెద్దశంకరంపేట్ మండల బీజేపీ అధ్యక్షుడు కోణం విట్టల్**

**మెదక్,ప్రతినిధి,పెద్దశంకరంపేట్, డిసెంబర్ 9 (అక్షరం న్యూస్)**
ప్రభుత్వం నూతనంగా ఏర్పాటు చేసిన జోన్లలో మెదక్ జిల్లాను చార్మినార్ జోన్ లో కలిపితే నిరుద్యోగులకు, ఉద్యోగులకు ఎంతో లాభం చేకూరుతుందని పెద్దశంకరంపేట మండలం బిజెపి అధ్యక్షులు కోణం విట్టల్ అన్నారు. ఆదివారం పెద్దశంకరంపేట లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలోని మెదక్ జిల్లా లోని అన్ని ప్రాంతాలు చాలా వెనుకబడి ఉన్నాయని ప్రస్తుతం రాజన్న సిరిసిల్ల జోన్ లో మెదక్ జిల్లాను కలపడం వల్ల మరింత వెనకబడి పోతుందని ఆయన ఆవేదన వ్యక్తపరిచారు. వెనుకబడిన ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలంటే అభివృద్ధి చెందుతున్న ప్రాంతంలో ఈ ప్రాంతాన్ని కల్ పాలని వెనుకబడిన జోన్ లో కలవడం ఎంతవరకు సమంజసమని ఆయన అన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా ఈ విషయంలో ఆలోచించి మెదక్ జిల్లాను రాజన్న సిరిసిల్ల నుండి తీసి చార్మినార్ జోన్లోకి కలపాలని ఆయన డిమాండ్ చేశారు. మౌలీక భౌగోళిక పరిస్థితులను చూస్తే మెదక్ జిల్లా హైదరాబాద్ కు చాలా దగ్గరగా ఉంటుందని దగ్గర్లో ఉన్న జోన్ లో కలపకుండా ఎంతో దూరంలో ఉన్న రాజన్న సిరిసిల్ల జిల్లా లో కలపడం ఎంతవరకు సమంజసమో ప్రభుత్వం ఆలోచించాలని ఆయన పేర్కొన్నారు. చార్మినార్ జోన్ లో కలిపితే ఈ ప్రాంత నిరుద్యోగులకు ఎక్కువ ఉద్యోగ అవకాశాలు కల్పించిన వారవుతారని అలాగే ప్రస్తుతం త్రి వన్ సెవెన్ జి ఓ ద్వారా



నష్టపోయామని ఉద్యోగులకు కూడా ఊరట కలుగుతుందని ఈ విషయంలో జిల్లాలోని ఎమ్మెల్యేలు ముఖ్యమంత్రి దృష్టికి ఈ విషయాన్ని తీసుకు వచ్చి మెదక్ జిల్లాను చార్మినార్ జోన్ లో కలిపే విధంగా ప్రభుత్వం నుండి ఉత్తర్వులు తీసుకువచ్చేలా చర్యలు గై కొనేలని ఆయన పేర్కొన్నారు

## సీతక్క కు శుభాకాంక్షలు తెలిపిన నేత కానీ నాయకులు జనగాం నరేష్ దుర్గం శిరీష్ విషు






**మహబూబాబాద్ జిల్లా/ గంగారం/ డిసెంబర్ 9(అక్షరం న్యూస్)**
ములుగు శాసనసభ నియోజకవర్గ నుండి మూడోవ సారి ఎమ్మెల్యే గా ఘనవిజయం సాధించిన దనసరి ఆనసూర్య సీతక్క కు కోమట్లగూడెం మామిడి గూడెం గ్రామాలకు చెందిన తెలంగాణ నేతకానీ సంక్షేమ సంఘం నాయకులు జనగాం నరేష్ దుర్గం శిరీష్ విష్ణ శుక్రవారం కలిసి శుభాకాంక్షలు తెలిపారు ఓటమి ఎరుగని నాయకురాలు సీతక్క అని కొనియాడారు ములుగు నుండి వరుసగా మూడు సార్లు భారీ మెజారిటీతో గెలిచిన గోప్ప (ప్రజాసేవకురాలు సీతక్క అని కీర్తించారు నిరంతరం నియోజకవర్గంలో అభివృద్ధి గురించి శ్రమించడం వల్లనే ఆమె ను (పజలు పదేపదే ఆదరిస్తున్నారని జనగాం నరేష్ దుర్గం శిరీష్ విష్ణ తెలిపారు రాష్ట్రంలో ఏపార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ములుగు లోమా(తం (పజలు దనసరి ఆనసూర్య సీతక్క ని గెలిపిస్తారని ధీమా వ్యక్తం చేశారు ఆమె హయాంలో (ప్రజల సమస్యలు లేకుండా సంక్షేమ పథకాలతో హాయిగా ఉంటారని పేర్కొన్నారు

## వృద్దులకు ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం.




**వరంగల్ జిల్లా /సంగెం /డిసెంబర్ 09/అక్షరం న్యూస్**
రెడ్ క్రాస్ హనుమకొండ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, హనుమకొండ మొబైల్ మెడికేర్ యూనిట్ ఆధ్వర్యంలో శనివారం హనుమకొండ జిల్లా దామెర మండలంలోని లాదెళ్ల గ్రామంలోని గ్రామీణ ఆరోగ్య కేంద్రంలో వృద్దులకు ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ ఆరోగ్య శిబిరమును హనుమకొండ రెడ్ క్రాస్ చైర్మన్డాక్టర్ పెసరు విజయచందర్ రెడ్డి ప్రారంభించారు.
ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం డిపార్ట్మెంట్ ఆఫ్ ఎంపవర్మెంట్ ఆఫ్ పర్సన్స్ విత్ డిసెబిలిటిస్, సీనియర్ సిటిజన్స్, భారత ప్రభుత్వ సహాకారంతో 60 సంవత్సరాలు పైబడిన వయో వృద్ధులకు ఇంటి వద్దనే సేవలనందించేందుకు హనుమకొండ రెడ్ క్రాస్ సంచార వైద్యశాల సేవలు అందిచడం జరుగుతుందని, ప్రతి నెల మీ గ్రామానికి వచ్చి క్యాంపు నిర్వహించి వృద్ధులకు బిపి. షుగర్ రక్త పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందించటం జరుగుతుందని, ఇలాంటి వైద్య శిబిరాలను గ్రామాలలోని వృద్ధులంతా సద్వినియోగం చేసుకోవాలని పాలకవర్గం తెలిపారు.
ఈ ఆరోగ్య శిబిరంలో రెడ్ క్రాస్ కోశాధికారి బొమ్మినేని పాపిరెడ్డి , డా. టి. మదన్ మోహన్ రావు, రెడ్ క్రాస్ సిబ్బంది : గుల్లెపెల్లి శివకుమార్, సాగర్, పవన్, కేశోజు రమేష్, పోశాలు, గ్రామస్తులు: పిడుగు అనిల్, సుమంత్,విశ్వంత్,శ్రీనివాస్ మరియు వృద్దులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఐటీ శాఖ మంత్రికి శుభాకాంక్షలు తెలిపిన బ్లాక్ కాంగ్రెస్, బీసీ సెల్ అధ్యక్షులు

**రామగిరి (పెద్దపల్లి జిల్లా) డిసెంబర్ 08 అక్షరం న్యూస్:**
మంథని నియోజకవర్గం నుండి గత నెల 30న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఘన విజయం సాధించి రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన దుద్దిల్ల శ్రీధర్ బాబును గురువారం హైదరాబాదులోని ఎల్బీ స్టేడియంలో కలిసి శుభాకాంక్షలు తెలిపిన మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్, రామగిరి మండల బీసీ సెల్ అధ్యక్షులు బండారి సదానందం. ఈ కార్యక్రమంలో వారి వెంట మాజీ సర్పంచ్ ఎరుకల బాపూరావు, గొల్లపల్లి రాయమల్లు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.




## ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు.

**తెలంగాణ తల్లి సోనియా గాంధీ.బుర్ర దేవేందర్ గౌడ్.**



**హన్మకొండ / పరకాల / డిసెంబర్ 09, అక్షరం న్యూస్.**
జాతీయ కాంగ్రెస్ నాయకురాలు తెలంగాణ తల్లి సోనియా గాంధీ 78వ జన్మదిన వేడుకలను పరకాల నియోజకవర్గం నడికూడ మండల కేంద్రంలో మండల అధ్యక్షుడు బుర్ర దేవేందర్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శనివారం నడికూడ మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో సోనియాగాంధీ జన్మదిన వేడుకలలో భాగంగా కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు దేవేందర్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజల చిరకాల వాంఛ తెలంగాణను ఇచ్చేందుకు సోనియా గాంధీ ఇవ్వడంతోనే ఈరోజు తెలంగాణ సస్యశ్యామలంగా ఉందని గుర్తు చేశారు. సోనియాగాంధీ రుణం తీర్చుకునేందుకు మరోసారి తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ కు పట్టం కట్టి ఆమెకు గౌరవించినందుకు తెలంగాణ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి డాక్టర్ మాలహాశ్రావు, గ్రామ అధ్యక్షుడు తల్లా నవీన్, యూత్ మండల యూత్ అధ్యక్షుడు అప్పం కుమారస్వామి, వర్కింగ్ ప్రెసిడెంట్ వనపర్తి నవీన్, మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు బోగం కమల , నడికుడా గ్రామ ప్రధాన కార్యదర్శి శ్రీను, వర్కింగ్ ప్రెసిడెంట్ యుగెంధర్, మండల నాయకులూ ప్రతాప్ రెడ్డి,రాజేశ్వర రావు, రవీందర్ రావు, సదానందం, వివిధ గ్రామాల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు



**హన్మకొండ / పరకాల / డిసెంబర్ 09, అక్షరం న్యూస్.**
కాంగ్రెస్ అగ్ర నాయకురాలు తెలంగాణ ప్రత్యేక రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియా గాంధీ 78వ జన్మదిన వేడుకలను శాయంపేట మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పేదలకు పండ్ల పంపిణీ చేసి ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి మాట్లాడుతూ ఇచ్చిన మాటకు కట్టుబడి 60 ఏళ్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షలు నెరవేర్చి తెలంగాణ ప్రత్యేక రాష్ట్రాన్ని ఇచ్చిన గొప్ప నాయకురాలు సోనియా గాంధీ అని యూపీఏ ప్రభుత్వ హయాంలో రెండుసార్లు ప్రధానమంత్రి పదవి అవకాశం లభించిన తను పదవిని తీసుకోకుండా ఇతరులను ప్రధానమంత్రి చేసిన త్యాగశీలి. యూపీఏ ప్రభుత్వ హయాంలో ప్రపంచంలోనే శక్తివంతమైన మహిళగా పేరుగాంచిన నాయకురాలు బడుగు బలహీన వర్గాల ప్రజల అభివృద్ధి కోసం తెలంగాణ రాష్ట్రంలో వారు ప్రవేశపెట్టిన 6 గ్యారంటీ పథకాలు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అమలు చేయబడి పేదల జీవితాల్లో వెలుగులో నింపుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దకొడపాక సర్పంచ్ అబ్బు ప్రకాష్ రెడ్డి, మండల నాయకులు చిందం రవి, దుబాసి కృష్ణమూర్తి, బాసని శంకర్, శాయంపేట పట్టణ గ్రామ శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రవిపాల్ రాజు, నిమ్మల రమేష్, రఫీ హైదర్, మామిడిపల్లి సాంబయ్య, కుమారస్వామి, కట్టయ్య, పత్తి శీను, రాజేందర్, శ్రీనివాస్, చంద్రమౌళి, జగన్, మోర శ్రీను, కుమారస్వామి, ఆదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## టీబీజీకేఎస్ నుండి ఐఎన్టీయూసీ యూనియన్‌లోకి భారీ చేరికలు

**రామగిరి (పెద్దపల్లి జిల్లా) డిసెంబర్ 09 అక్షరం న్యూస్:**

ఐఎన్టియుసి ఆర్జీ 3 ఉపాధ్యక్షులు కోట రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో గోదావరిఖనిలో ని జనక్ భవన్ ఏర్పాటుచేసిన కార్యక్రమంలో శుక్రవారం ఆర్జీ 3 ఏరియా ఓసిపి టు ఈ నుండి టీబీజీకేఎస్ సీనియర్ నాయకులుఎల్లంకి రామారావు తన సహచర మిత్రులు 50 మంది టీబీజీకేఎస్ నుండి ఐఎన్టీయూసీ యూనియన్ లో కి చేయడం జరిగింది.వారిని ఐ ఎన్ టి యు సి జాతీయ కార్యదర్శి జనక్ ప్రసాద్ జెండా కప్పి స్వాధరంగా పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది..ఐఎన్టియుసి యూనియన్ డైనమిక్ లీడర్ జనక్ ప్రసాద్ వలన కార్మికుల హక్కులు మరియు కార్మికుల సమస్యలు పరిష్కారం అవుతాయని పూర్తి నమ్మకంతో సింగరేణి కూల్ మైన్స్ లేబర్ యూనియన్- ఐ ఎన్ టి యు సి లో చేరడం జరిగింది అన్నారు, చేరిన వారిలో కే నరసింహ చారి, కే శ్రీనివాస్ రెడ్డి, గెల్లు కుమార్, కే ఓదెలు.. కోట్టె చంద్రయ్య, సుధాకర్ రెడ్డి, శ్రీనివాస్, నికేష్ రెడ్డి, సందీప రెడ్డి, విజయకుమార్, చంద్రమౌళి, రవీందర్, తిరుపతి, ఆకుల శ్రీనివాస్, మరియు అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు, ఈ కార్యక్రమంలో ఓసిపి -2 పిట్ కార్యదర్శి ఉయ్యాల కుమారస్వామి, బ్రాంచ్ కార్యదర్శి సత్రం సమ్మయ్య, కండి రవి, రాజ్ కుమార్, సందల కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.



## చెప్పిన మాట నిలబెట్టుకున్న కాంగ్రెస్

**-మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్**

**- మహాలక్ష్మి పథకం లోని ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభం**



**రామగిరి (పెద్దపల్లి జిల్లా) డిసెంబర్ 09 అక్షరం న్యూస్:**
అధికారంలోకి రాగానే మహిళలందరికీ ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం కల్పిస్తామన్న మాటను కాంగ్రెస్ పార్టీ నిలబెట్టుకుంది. మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్ అన్నారు. శనివారం రామగిరి మండలం సెంటినరీ కాలనీలో టౌన్ అధ్యక్షులు కాటం సత్యం ఆధ్వర్యంలో మహాలక్ష్మి పథకం క్రింద ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభం చేయడం జరిగింది.. ఈ సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మాట్లాడుతూ పదవి చేపట్టిన రెండ్రోజుల్లోనే అమలు చేయటం సంతోషంగా ఉందన్నారు. రాబోయే రోజులలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో నడుస్తుందని 6 గ్యారంటీలను కచ్చితంగా అమలు చేస్తుందని ఆయన తెలిపారు..సోనియమ్మ జన్మదినం సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి మహిళలందరి తరఫున కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా రామగిరి మండల కేంద్రములోని స్థానిక శ్రీపాద భవన్ వద్ద కాంగ్రెస్ నాయకులతో కలిసి సంబరాల్లో పాల్గొన్నారు అనంతరం తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన శ్రీమతి సోనియా గాంధి కి, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి కి, తెలంగాణ రాష్ట్ర ఐటి శాఖ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ల ఫోటో లకు పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రామగిరి మండల ఎంపీపీ అరేల్లి దేవక్క - కొమరయ్య, రామయ్య పల్లి సర్పంచ్ దేవునూరి రజిత - శ్రీనివాస్,పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు తోట చంద్రయ్య,బీసీ సెల్ అధ్యక్షులు బండారి సదానందం, రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ ప్రచార కన్వీనర్ ముస్త్యాల శ్రీనివాస్,రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పబ్బతి రాధ రెడ్డి, పన్నూరు2 ఎంపీటీసీ కొప్పుల గణపతి,నాగేపల్లి ఎంపీటీసీ తీగల స్వప్న-సమ్మయ్య,ఉడత శంకర్, టౌన్ మహిళా అధ్యక్షురాలు ఉమ, రామగిరి మండల సోషల్ మీడియా సిద్దం మురళి కృష్ణ,సిద్దం రాం నారాయణ, ఐ ఎన్ టి యు సి నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు..

## ఘనంగా సోనియాగాంధీ పుట్టినరోజు వేడుకలు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/డిసెంబర్ 9 సుజాతనగర్ మండలం అక్షరం న్యూస్ :**
సుజాతనగర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రధాత తెలంగాణ తల్లి ఎఐసిసి మాజీ అధ్యక్షురాలు శ్రీమతి సోనియా గాంధీ పుట్టినరోజు వేడుకలను కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా రాష్ట్ర కార్యదర్శి వీరాపురం రామలక్ష్మణ్ రావు,సుజాత నగర్ మండల మైనారిటీ సెల్ చైర్మన్ అజ్మత్ పాషా,జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు పూరేటి నరేష్ బానోత్ కోటేష్ నాయక్ ఎస్కే రషీద్ బండి సాయి చిన్నారి రాజు వెంకటేష్ నవీన్ జావిద్ బాబు షన్ను శకు నవీన్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,నాయకులు, అభిమానులు,పాల్గొన్నారు.

## మహాలక్ష్మి పథకాన్ని జెండా ఊపి ప్రారంభించిన జిల్లా కలెక్టర్ ప్రియాంక అల

**మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలు బస్సుల్లో ఉచితంగా ప్రయాణించవచ్చు**










భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ అక్షరం న్యూస్/ డిసెంబర్ 9: తెలంగాణ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలు ఇచ్చింది. ఇందులో కీలకమైంది కర్ణాటక తరహాలో ఇచ్చిన మహాలక్ష్మి పథకం ఈ పథకం ద్వారా మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తుంది. శనివారం కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియా గాంధీ జన్మదినం పురస్కరించుకుని మధ్యాహ్నం 1.30 కు ఈ పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించింది ఇందులో భాగంగానే భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఈ పథకాన్ని ప్రారంభించేందుకు జిల్లా కలెక్టర్ ప్రియాంక అల మాత శిశు ఆరోగ్య కేంద్రం నుంచి కొత్తగూడెం బస్టాండ్ వరకు ప్రయాణించి అనంతరం మహాలక్ష్మి పథకాన్ని జిల్లా కలెక్టర్ జెండా ఊపి లాంఛనంగా ప్రారంభించారు. ఉచిత బస్సు ప్రయాణం కల్పించిన ప్రభుత్వం పట్ల మహిళలు హర్షం వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి అనుకూలంగా నినాదాలు చేశారు. అనంతరం రాజీవ్ ఆరోగ్యశ్రీ, మహాలక్ష్మి పథకాల కర పత్రాలను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాల్లో జడ్పీ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్ రావు, మున్సిపల్ ఛైర్మన్ సీతాలక్ష్మి, జిల్లా వైద్యాధికారి డా శిరీష, సర్వజన ఆసుపత్రి పర్యవేక్షకులు డా కుమారస్వామి, ఆర్టీసీ డివిఎం భవాని ప్రసాద్, డిఎం వివి రావు, కౌన్సిలర్లు జమలయ్య, రూపా తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత ప్రయాణంతో మా బ్రతుకులు ఆగమేనా...?

- ఆర్టీసీ నిర్ణయంతో ఆటో డ్రైవర్లలో మొదలైన ఆందోళన
- ఇప్పటికే అరకొర ప్రయాణాలు..ఇక ఉచిత ప్రయాణమంటే మాకు నష్టాలే ఎక్కువ
- అయోమయంలో ఆటో డ్రైవర్ల జీవితాలు

**మహబూబాబాద్/కేసముద్రం/డిసెంబర్ 9/అక్షరం న్యూస్:-**

తెలంగాణలో నూతనంగా ఏర్పాటైన కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం ఏర్పాటు చేయడం సంతోషకరమే అయినప్పటికీ మాలాంటి మధ్యతరగతి ఆటో డ్రైవర్లకు మాత్రం కష్టంగానే ఉంటుందని ఆటో డ్రైవర్ మంద సదానందం ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..తెలంగాణలో శనివారం నుండి మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణానికి ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.ఇకపై మా ఆటోలో ఎవరు ప్రయాణిస్తారని ఆటో డ్రైవర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని అన్నారు.ఇప్పటికే ఉదయం 6 గంటల నుండి రాత్రి పది గంటల వరకు అడ్డా మీద ఉండి రోజంతా కష్టపడితే కనీసం ఖర్చులు పోను 300 కూడా మిగలడం లేదని,ఇప్పుడు ఉచిత ప్రయాణంతో మాకు మరిన్ని కష్టాలు మొదలుకానున్నట్లు తెలిపారు. కేసముద్రం మండలం ఉప్పరపల్లి గ్రామానికి చెందిన మంద సదానందం అనే ఆటో డ్రైవర్ ఆవేదనతో తెలిపారు.ఇప్పటికే పెరిగిన డీజిల్ ధరలతో ఫైనాన్స్ తీసుకున్న ఆటోలకు ఇన్స్టాల్మెంట్లు కట్టలేక ఇబ్బందులు పడుతున్నామని,ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో మా బతుకులు మరింత భారం కానున్నట్లు ఆయన ఆందోళన చెందారు.పేదవాడికి అందుబాటులో ఉండే ఏకైక సాధనం ఆటోనే నని అలాంటి ఆటో డ్రైవర్లకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం పథకంతో పెద్ద దెబ్బ తగలబోతున్నట్లు దిగ్భ్రాంతికి లోనయ్యారు.ఉదయం నుండి రాత్రి వరకు కష్టపడితే వచ్చే 300 రూపాయలు కూడా ఇకపై రావేమో అని ఆందోళనలో ఆటో డ్రైవర్ల కుటుంబాలు ఉన్నాయని చెప్పారు.కేసముద్రం మండల వ్యాప్తంగా సుమారు 800 పైచిలుకు ఆటోలు ఉంటాయని వారందరూ కూడా ఈ ఆటోల పైన ఆధారపడి జీవిస్తున్నారని,ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో



మహిళలకు లాభం జరుగుతున్నప్పటికీ సుమారు 800 ఆటో డ్రైవర్ల కుటుంబాలు నడిరోడ్డున పడే అవకాశం ఉందన్నారు.వారందరినీ రాష్ట్ర ప్రభుత్వమే ఆదుకోవాలని వేడుకున్నారు.ప్రతి ఒక్క ఆటో డ్రైవర్ కు రాష్ట్ర ప్రభుత్వం నెలకు 20వేల రూపాయల చొప్పున ఇవ్వాలన్నారు.మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించడం పట్ల సంతోషంగా ఉన్నప్పటికీ మా బతుకులు ఆగమైపోతున్నాయని బాధ కూడా ఉందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.....

## నూతన వధూ వరులకు ఎంపీ వద్దిరాజు ఆశీస్సులు



**ఖమ్మం/ తల్లాడ డిసెంబర్ 9 (అక్షరంన్యూస్)**

రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర చిరకాల అభిమాని జెన్నాయికోడే జగన్మోహన్ పటేల్-పల్లవిల పెళ్లి శనివారం ఉదయం ఘనంగా జరిగింది.యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం గుడిమల్కాపూర్ శ్రీబాలాజీ గార్డెన్స్, ఫంక్షన్ హాలులో జరిగిన ఈ వివాహ మహోత్సవానికి బంధుమిత్రులు పెద్ద సంఖ్యలో హాజరై నూతన వధూవరులకు తమ ఆశీస్సులు అందజేశారు.ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర నూతన వధూవరులకు పుష్పగుచ్ఛమిచ్చి అక్షింతలు జల్లి మనస్ఫూర్తిగా ఆశీర్వదించారు. వరుడు జగన్మోహన్ తల్లిదండ్రులు జెన్నాయికోడే అలివేలు-లచ్చయ్య పటేల్,వధువు పల్లవి తల్లి ఆకుల వాణి, వారి కుటుంబ సభ్యులు, బంధుమిత్రులకు ఎంపీ రవిచంద్ర హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.అలాగే, ఎంపీ వద్దిరాజు కుమారులు నిఖిల్ చంద్ర, నాగరాజు, అనుచరులు వాసుదేవుల వెంకటనర్సయ్య,వేం రాంచంద్రారెడ్డి, వేముల శ్రీనివాస్ రెడ్డి, సికిందర్ రెడ్డి,గాయత్రి గ్రానైట్స్ మేనేజర్ శ్రీనివాస్ రెడ్డి, అభిమానులు ప్రవీణ్,మహేష్ తదితరులు నూతన వధూవరులకు శుభాకాంక్షలు చెప్పారు.

# మహాలక్ష్మీ పథకం ద్వారా ఆర్టీసీ బస్సులో మహిళలకు ఉచిత ప్రయాణం,

**రాజీవ్ ఆరోగ్యశ్రీ చేయూత ప్రారంభించిన జిల్లా కలెక్టర్ ఉదయ్ కుమార్, ఎమ్మెల్సీ కూచుకుళ్ళ దామోదర్ రెడ్డి**
**మహాలక్ష్మి పథకం ద్వారా ఆర్టీసీ బస్సుల్లో నేటి నుండి మహిళలకు రాష్ట్రవ్యాప్తంగా ఉచిత ప్రయాణం .**
**జిల్లా కలెక్టర్ పి ఉదయ్ కుమార్**
**పేద ప్రజల వైద్యానికి నూతన ప్రభుత్వం పెద్దపీట .**
**ఎమ్మెల్సీ కూచుకుళ్ళ దామోదర్ రెడ్డి**

**నాగర్ కర్నూల్ డిసెంబర్ 9(అక్షరం న్యూస్)**

నాగర్ కర్నూల్ జిల్లా ప్రభుత్వ జర్నల్ ఆస్పత్రి లో ఎమ్మెల్సీ కూచుక దామోదర్ రెడ్డి తో కలిసి జిల్లా కలెక్టర్ ఉదయ్ కుమార్, మహిళ ప్రజా ప్రతినిధులు, వైద్యులు అధికారుల సమక్షంలో రాజీవ్ ఆరోగ్యశ్రీలో పదిలక్షల రూపాయల వైద్య ఖర్చుల చేయూతను ప్రారంభించడంతో పాటు, నాగర్ కర్నూల్ బస్టాండ్ లో రిబ్బన్ కట్ చేసి మహాలక్ష్మి పథకంలో భాగంగా ఉచిత బస్సులను ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఉదయ్ కుమార్ మాట్లాడుతూ...రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీలో భాగంగా శనివారం రెండు గ్యారెంటీలను ప్రారంభం చేయడం జరుగుతుందని తెలిపారు.ఇకపై రాష్ట్రంలోని మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణించడానికి ఈ పథకం ద్వారా వీలు కలుగుతుందని, అలాగే రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా నిరుపేదలకు ఉచితంగా కార్పొరేట్ వైద్యంఅందుతుందన్నారు.ఐదు లక్షల నుండి పది లక్షలకు వరకూ పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో పేద ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందన్నారు.రాజీవ్ ఆరోగ్యశ్రీ ఎంప్యానల్ ఉన్న ఆసుపత్రులలో నిరుపేదలకు పదిలక్షల రూపాయల



వరకు కార్పొరేట్ వైద్య సహాయం అందనుందన్నారు.ఈ బృహత్కర కార్యక్రమంలో తను భాగ్యస్వామ్యం అవుతున్నందుకు సంతోషంగా ఉందని తెలిపారు.

శాసనమండలి సభ్యులు కూచుకుళ్ళ దామోదర్ రెడ్డి మాట్లాడుతూ.రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఇచ్చిన వాగ్దానాల ప్రకారం నేడు రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకానికి 5 లక్షల నుండి 10 లక్షలకు పేదల వైద్య సహాయానికి పెంచుతూ పేద ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని తెలిపారు.మహాలక్ష్మి పథకంలో భాగంగా మహిళలకు ఉచిత ప్రయాణం ఆర్టీసీ బస్సుల్లో నేటి నుంచి లాంచనంగా ప్రారంభిస్తున్నట్లు ఆయన తెలిపారు.రాజీవ్ ఆరోగ్యశ్రీ పోస్టర్లను ఆవిష్కరిస్తూ పథకాన్ని ప్రారంభించారు.ఆర్టీసీ బస్సుల్లో మహిళలతో కలిసి ప్రయాణించారు.ఈ కార్యక్రమంలో డిఎంహెచ్వో సుధాకర్ లాల్, ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ రఘు, ఆర్టీసీ ఆర్ ఎం ఓ శ్యామల డిపో మేనేజర్ దేవరాజ్ ఆర్టీవో ఎర్రి స్వామి, తాడూరు తెలకపల్లి పెద్దకొత్తపల్లి జెడ్పిటిసిలు రోహిణి గౌరమ్మ సుమిత్ర ఇతర ప్రజా ప్రతినిధులు ఆధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) డిసెంబర్ 09 అక్షరం న్యూస్**

రామగిరి మండల వ్యాప్తంగా ఏఐసీసీ మాజీ అధ్యక్షురాలు,తెలంగాణ ప్రదాత సోనియా గాంధీ జన్మదిన వేడుకలను శనివారం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు.. రామగిరి మండల కేంద్రములోని ఐ ఎన్ టి యు సి శ్రీపాద భవన్ కార్యాలయం ఆవరణలో ఏఐసీసీ కార్యదర్శి ,తెలంగాణ రాష్ట్ర ఐటి, పరిశ్రమల,శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రోడ్డ బాపన్న, ఎంపీపీ ఆరెల్లి దేవక్క కొమురయ్య గౌడ్, టౌన్ అధ్యక్షులు కాటం సత్యం, ఐ ఎన్ టి యు సి ఆర్.జి.3 ఉపాధ్యక్షులు కోట రవీందర్ రెడ్డి, ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చడానికి ఆత్మ బలిదానాలను ఆపేందుకు ఆంధ్రాలో కాంగ్రెస్ పార్టీకి నష్టం కలుగుతుందని తెలిసి కూడా తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన దేవత,తెలంగాణ తల్లి శ్రీమతి సోనియా గాంధీ అని అన్నారు. ప్రధానమంత్రి పదవి చేపట్టేందుకు శ్రీమతి సోనియా గాంధీ కి అవకాశం వచ్చిన కూడా అవకాశాన్ని తృణప్రాయంగా వదిలిపెట్టిన గొప్ప నాయకురాలు అని తెలిపారు. సోనియా గాంధీ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండి ఇటువంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని వారు కోరారు..ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు తోట చంద్రయ్య, మంథని నియోజవర్గ కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు బర్ల శ్రీనివాస్,బీసీ సెల్ అధ్యక్షులు బండారి సదానందం, రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ ప్రచార కన్వీనర్ ముస్త్యాల శ్రీనివాస్,రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పబ్బది రాధ రెడ్డి, పన్నురు2 ఎంపీటీసీ కొప్పుల గణపతి,నాగేపల్లి ఎంపీటీసీ తీగల స్వప్న-సమ్మయ్య, మాజీ ఎంపీపీ కొరుకొప్పుల నీరజ,మాజీ జెడ్పీటీసీ మైదం భారతి - వరప్రసాద్,మాజీ జెడ్పీటీసీ గంట వెంకటరమణ రెడ్డి,గ్రామ శాఖ అధ్యక్షులు కొలిపాక సారయ్య,ఉడత శంకర్, బండ కిరణ్ రెడ్డి, సీ న్ సీ టౌన్ మహిళా అధ్యక్షురాలు ఉమ, ఉయ్యాల కుమారస్వామి, సందెల కుమారస్వామి, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు....

## తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన దేవత సోనియాగాంధీ

**ఘనంగా సోనియాగాంధీ జన్మదిన వేడుకలు**



**హనుమకొండ/భీమదేవరపల్లి/డిసెంబర్ 9(అక్షరం న్యూస్):**

తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన దేవత సోనియా గాంధీ అని భీమదేవరపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిట్టంపల్లి ఐలయ్య అన్నారు. మండలంలోని ముల్కనూర్ అంబేద్కర్ కూడలి వద్ద కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీ 77 వ జన్మదిన వేడుకలను మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఊసకోయిల ప్రకాష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంక్షేమమే ధ్యేయంగా సీఎం రేవంత్ రెడ్డి సారధ్యంలో రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ప్రజారంజక పాలననే ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ ఎన్నికల వేళ ఇచ్చిన హామీలైన 6 గ్యారెంటీల్లో రెండు గ్యారెంటీలను ప్రభుత్వం కొలువుదీరిన రెండు రోజుల్లోనే అమలుకు శ్రీకారం చుట్టినట్లు వెల్లడించారు. ఇందిరమ్మ రాజ్య స్థాపనకు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టిన ప్రజలకు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. అనంతరం సోనియాగాంధీ చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించి, సీట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మండల మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఊస కోయిల ప్రకాష్, చంద్రశేఖర్ గుప్తా, మండల కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు చిదురాల స్వరూప, కోడూరి సరోజన, కొలుగూరి రాజు, ఆదరి రవీందర్, కొడకండ్ల సుదర్శన్ రెడ్డి, మంగ రామచంద్రం, మాడుగుల సంపత్ కుమార్, ఎదులాపురం తిరుపతి, మాడుగుల ప్రభాకర్, డబ్బ శంకర్, పచ్చునూరి కర్ణాకర్, ఆదరి రాజేందర్, గుడికందుల రాజు, చిట్కూరి అనిల్, పోగుల శ్రీకాంత్, నద్దునూరి జయకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## సోనియమ్మ జన్మదిన వేడుకలు..





**ఖమ్మం/తల్లాడ డిసెంబర్ 9 (అక్షరంన్యూస్)**

కూసుమంచి :పాలేరు నియోజకవర్గంకూసుమంచి మండలం జీళ్ళచెరువు గ్రామంలోని శ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయ ఆవరణలో జీళ్ళచెరువు కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో పెండ్ర అంజయ్య పర్యవేక్షణలో తెలంగాణ తల్లి సోనియాగాంధీ పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పీసీసీ సభ్యులు రాయల నాగేశ్వరరావు , మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి హాజరై కేక్ కట్ చేసి సోనియాగాంధీకి అభినందనలు తెలిపారు. అనంతరం వెంకటేశ్వర స్వామి ఆలయంలో 148మెట్లకు మొట్టుకో కొబ్బరికాయ చొప్పున కొట్టి మొక్కులు చెల్లించుకున్నారు. అంతకంటే ముందుగా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినందుకు, పాలేరు నియోజకవర్గంలో పొంగులేటి శ్రీనివాసరెడ్డి భారీ మెజారిటీతో గెలిచినందుకు, మంత్రిగా బాధ్యతలు చేపట్టినందుకు హర్షం వ్యక్తం చేస్తూ శ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయం ప్రత్యేకంగా పూజలు చేశారు. అర్చకులు, చైర్మన్ ఘనంగా స్వాగతం పలికి ప్రత్యేక పూజలు చేశారు.

## మహాలక్ష్మితో మహిళలకు మేలు

**- మాజీ జెడ్పిటిసి పద్మ,మాజీ సర్పంచ్ అల్లం రమ...**



**మహబూబాబాద్/కేసముద్రం/డిసెంబర్ 9/అక్షరం న్యూస్:-**

తెలంగాణలోని అన్ని వర్గాల సమగ్ర అభ్యున్నతి,సంక్షేమం లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని మాజీ జెడ్పిటిసి బండారు పద్మ,మాజీ సర్పంచ్ అల్లం రమ అన్నారు.మహిళలకు ప్రయాణ సదుపాయం కల్పించేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'మహాలక్ష్మి' పథకం ఉచిత బస్సును శనివారం నాడు బోడమచ్చ తండా నుండి పూలె సెంటర్ వరకు కాంగ్రెస్ పార్టీ మహిళా కార్యకర్తలతో పాటు మాజీ జెడ్పిటిసి బండారు పద్మ,మాజీ సర్పంచ్ అల్లం రమ ఎక్కి ఆర్టీసీ సర్వీసును సద్వినియోగం చేసుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం కొలువు దీరగానే రెండు గ్యారెంటీలు అమలు చేసిందని సోనియా గాంధీ జన్మదినం సందర్భంగా ఉచిత బస్సు ప్రయాణ పథకం మహిళలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు.ఆరు గ్యారెంటీలలో భాగంగా ప్రవేశ పెట్టే సంక్షేమ పథకాల వల్ల రాష్ట్రం లోని మహిళలు సాధికారత సాధిస్తారని అన్నారు.మహిళలు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారెంటీలను వంద రోజులలో దశల వారీగా అమలు జరుగుతాయని నాడు కాంగ్రెస్ అధిష్టానం ప్రజల ఆకాంక్షలను గుర్తించి ప్రత్యేక రాష్ట్రాన్ని ఇచ్చిందని,నేడుతెలంగాణ సమగ్ర అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు.అలాగే ఆరోగ్యశ్రీ 10 లక్షలు పెంచడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ,సిఎం రేవంత్ రెడ్డికి ఈ సందర్భంగా వారు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రభురాణి,కుమ్మగిరి మంజుల,కళ్లెం.మమత,సామ రజిత,కొనకటి స్వరూప,చిలుక సంధ్య,లింగాల స్పందన,కొనకటి రజిత,కళ్లెం సౌమ్య,సాయి ప్రసన్న,మడుపు రాణి,కుసుమ స్వరూప,జ్యోతి,బోనగిరి హేమలత,భారతమ్మ తదితరులు పాల్గొన్నారు...

## సోనియమ్మ ఆశీస్సులతో సంక్షేమ పాలన..

**కాంగ్రెస్ రాష్ట్ర నాయకురాలు స్వర్ణకుమారి**
**మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయంలో అధినేత్రి జన్మదిన వేడుక ..**



**ఖమ్మం/ తల్లాడ డిసెంబర్ 9 (అక్షరంన్యూస్)**

ఖమ్మం: కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ ఆశీస్సులతో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పాలన అందిస్తుందని ఆ పార్టీ రాష్ట్ర నాయకులు మద్దినేని స్వర్ణకుమారి తెలిపారు. సోనియా జన్మదినోత్సవం సందర్భంగా శనివారం రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖ ల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంప్ కార్యాలయంలో నాయకులు ముదిరెడ్డి నిరంజన్ రెడ్డి తదితరులతో కలిసి కేక్ కట్ చేశారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..పొంగులేటి శీనన్న కు ఉన్న జనాదరణ ను చూసి కీలక మూడు శాఖలు కేటాయించడం హర్షణీయం అని అన్నారు. బీ ఆర్ ఎస్ పాలనలో జిల్లాకు ఉన్న ఒక్క మంత్రి పోయి..ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వంలో ముగ్గురు మంత్రులు రావడం గొప్ప మార్పు అని తెలిపారు. పొంగులేటి సారథ్యంలో జిల్లా సమగ్రాభివృద్ధి చెంది రాష్ట్ర స్థాయిలో ప్రత్యేక గుర్తింపు పొందనుందని తెలిపారు. అనంతరం జై కాంగ్రెస్..జై సోనియమ్మ..జై పొంగులేటి అంటూ శ్రేణులంతా నినదించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ఖమ్మం రూరల్ మండల అధ్యక్షులు కళ్లెం వెంకటరెడ్డి, నాయకులు మద్ది మల్లారెడ్డి, మేకల మల్లిబాబు యాదవ్, గుమ్మా రోశయ్య, కొంగర జ్యోతిర్మయి, మద్ది కిషోర్ రెడ్డి, అజ్మీరా అశోక్ నాయక్, ఏనుగు వెంకట రెడ్డి, కీసర పద్మజా రెడ్డి, శ్రీ కళా రెడ్డి, కొత్తపల్లి సరిత, చంద్రు నాయక్, రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

**మహబూబాబాద్ జిల్లా/గంగారం/ డిసెంబర్ 9 (అక్షరం న్యూస్ )**

గంగారం మండల కేంద్రంలో భారత జాతీయ కాంగ్రెస్ నాయకురాలు సోనియాగాంధీ పుట్టినరోజు వేడుకలు శనివారం గంగారం మండల కాంగ్రెస్ పార్టీ ఎంపిపి సుర్ణపాక సరోజన జగ్గారావు ఆధ్వర్యంలో మండల కేంద్రము లో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోనియా గాంధీ పుట్టిన రోజు ఘనంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు జాడి వెంకటేశ్వర్లు వైఎస్ ఎంపిపి ముడిగె వీరభద్ర జడ్పీటీసీ ఈసం రమ పుట్టినరోజు కేక్ కట్ చేసి సోనియాగాంధీ పుట్టినరోజులు వేడుకలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ లు చింత సారక్క చుంచ వెంకటలక్ష్మి సీనియర్ నాయకుడు గిరిగాని శంభయ్య పురుషోత్తం జెజ్జరి సాంబయ్య ప్రధాన కార్యదర్శి రాధారపు కొమురయ్య ముడిగె పోతయ్య బాలు మండల మహిళా అధ్యక్షురాలు ఈసం నర్సక్క యూత్ అధ్యక్షులు ముడిగె విజయ్ గుండగాని శ్రీ ధర్ జున్ను అశోక్ తాళ్ళ అశోక్ బోమ్మగాని వెంకన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## తాటిపూడిలో ఘనంగా సోనియా గాంధీ కి జన్మదిన వేడుకలు..

**ఖమ్మం/ వైరా డిసెంబర్ 9 (అక్షరంన్యూస్)**



తాటిపూడి సెంటర్లో మాజీ ఏఐసిసి అధ్యక్షురాలు. శ్రీమతి సోనియా గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ నాయకులు జవ్వాజి నాగరాజు ఆధ్వర్యంలో మచ్చల జయరాజు ,జవ్వాజి కృష్ణయ్య జన్మదిన సందర్భంగా కేకును కట్ చేసి కార్యకర్తలకు స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ శ్రీమతి సోనియా గాంధీ దయ వల్లే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని, తెలంగాణప్రజల ఆకాంక్షను శ్రీమతి సోనియా గాంధీ గారు అర్థం చేసుకొని ప్రత్యేక రాష్ట్రాన్ని ఏర్పాటు చేశారని, సోనియా గాంధీ కుటుంబం త్యాగాల కుటుంబమని, శ్రీమతి సోనియా గాంధీ ఆయురారోగ్య ఐశ్వర్యాలతో సుఖంగా ఉండాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సంపసాల శ్రీనివాసరావు ,నల్లమోతు రామయ్య ,నల్లమోతు వెంకటేశ్వర్లు, జవ్వాజి వెంకటేశ్వర్లు, పాపగంటి వెంకటేశ్వర్లు, సైదులు ,పిడియాల వినోదు ,తిరపయ్య ,ఇస్మాయిల్ సమూల్లా , చిత్తార్ కృష్ణ,ఆంజనేయరావుతదితరులు సోనియాగాంధీ జన్మదిన వేడుకల్లో పాల్గొన్నారు.

# యస్.బి.ఐ.టి. లో బహుళజాతి హెచ్. ఆర్‌ల ముఖాముఖీ



ఖమ్మం/ తల్లాడ డిసెంబర్ 9 (అక్షరంన్యూస్)

విద్యార్థులు క్రమ శిక్షణతో కష్టపడి చదవడంతో పాటు ప్రణాళికతో ముందుకు సాగితే దేనినైనా సాధించవచ్చుని హెచ్.సి.యల్. కంపెనీ అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ శివప్రసాద్ సూచించారు. ఖమ్మం యస్.బి.ఐ.టి. ఇంజనీరింగ్ కళాశాలలో ఐ.సి.టి. అకాడమీ వారు నిర్వహించిన పలు బహుళజాతి కంపెనీల ప్రతినిధులతో విద్యార్థుల ముఖాముఖీ కార్యక్రమానికి ఆయన అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన హెచ్.సి.యల్. కంపెనీ బ్రాంచ్ గురించి, పనితీరు గురించి పవర్పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. అదేవిధంగా విద్యార్థులు తమ కంపెనీ బ్రాంచ్ కు ఇండస్ట్రియల్ టూరుకు కూడా రావచ్చునని తెలిపారు. టీ.సి.యస్. కంపెనీ నుండి రీజియన్ హెడ్ సి. హెచ్. రిచర్డ్ కింగ్ మాట్లాడుతూ విద్యార్థులు కంపెనీల ఇంటర్వ్యూలలో వారికి నైపుణ్యాన్ని ఎలా పెంచుకోవాలో వివరించారు. అదే విధంగా టీ.సి.యస్. కంపెనీలో ఉన్న అవకాశాల గురించి తెలియచేశారు. బిర్లా సాఫ్ట్ అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ అబు బాకర్ మాట్లాడుతూ ప్రస్తుతం మార్కెట్లో డిమాండ్ ఉన్న టెక్నాలజీ గురించి వివరించారు. కాన్సెప్ట్ ఆఫ్ ఇన్నోవేషన్ ఎలా ఉండాలి, కంపెనీలో జాయిన్ అయ్యే విధానం, అవకాశాల ఎలా ఉంటాయి వంటి అంశాలను తెలియచేశారు. అనంతరం విద్యార్థులు అడిగిన పలు ప్రశ్నలకు వారు ముఖాముఖీ సమాధానాలు ఇచ్చారు.ఆ తరువాత సర్వీస్ నౌ డైరెక్టర్ జి. భాస్కర్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా భారతదేశంలో ఐటి రంగ పురోగతి, ఉద్యోగ అవకాశాల గురించి వివరిస్తూ ప్రస్తుత జాబ్ మార్కెట్ ఉద్యోగార్హత సాధించాలంటే అవసరమైన వృత్తి నైపుణ్యాలను విద్యార్థులకు వివరించి, వారి ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చారు.యాజమాన్యం లక్ష్యమని తెలిపారు. కళాశాల విద్యార్థులతో పలు బహుళజాతి కంపెనీల ప్రతినిధులు శనివారం నిర్వహించిన ముఖాముఖి కార్యక్రమాన్ని ఆయన అతిథులతో కలసి జ్యోతి ప్రజ్వలన కావించి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్య స్వర్ణోత్సవాలకు గుర్తుగా ఖమ్మం స్వర్ణభారతి ఇంజనీరింగ్ కళాశాలను మంచి లక్ష్యంతో ప్రారంభించిట్లు తెలిపారు. ఆనాటి నుండి ఆ లక్ష్యం కోసం కృషిచేస్తూ ఎంతో మంది ఉత్తమ ఇంజనీర్లను సమాజానికి అందించామని చెప్పారు. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం దేశవిదేశాలలోని ప్రముఖ బహుళజాతి కంపెనీలలో వారు ప్లేస్మెంట్స్ సాధించి జీవితంలో స్థిరపడేలా పలు కార్యక్రమాలు చేపడుతున్నామని వెల్లడించారు. కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా" జి. ధాత్రి మాట్లాడుతూ యాజమాన్యం నిర్వహించే ఇటువంటి కార్యక్రమాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సమాజంలో నూతన టెక్నాలజీకి అనుగుణంగా తాము శిక్షణలు ఇప్పించేందుకు కార్యాచరణ సిద్ధంచేశామని తెలిపారు. కళాశాల ప్రిన్సిపల్ డా" జి. రాజ్కుమార్ మాట్లాడుతూ బహుళజాతి కంపెనీల నుండి హాజరై తమ విద్యార్థులకు అనేక అంశాలపై తర్ఫీదు ఇవ్వడంతో పాటు వారి సందేహాలను నివృత్తిచేసిన ఆయా కంపెనీల ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డా"అమిత్ బింధాజ్, ఎకడమిక్ డైరెక్టర్స్, గంధం శ్రీనివాసరావు, డా" ఎ.వి.వి. శివ ప్రసాద్, జి. ప్రవీణ్ కుమార్, డా" జె. రవీంద్రబాబు, డా"యన్. శ్రీనివాసరావు, టి.పి.ఒ. యన్ సవిత తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా సాగిన అయ్యప్ప పంబా అరంట్టు





వరంగల్ జిల్లా/నర్సంపేట డిసెంబర్ 9 అక్షరం న్యూస్/

శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప దేవాలయ ప్రాంగణంలో ఆలయ సేవా చారటం ట్రస్ట్ చైర్మన్ శింగిరికొండ మాధవశంకర్ గుప్తా ఆధ్వర్యంలో 23వ మండల పూజ మహోత్సవం లోపంబాఅరంట్టు ప్రతి సంవత్సరం డిసెంబర్ 9 గా అయ్యప్పకు మాదన్నపేట చెరువు సమీపంలో జలక్రీడలకై ముస్తాబవుతున్న స్వామి వారిని స్థానిక నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ముఖ్యఅతిథిగా 20 సంవత్సరాలుగా మహా అన్నదాతగా పాల్గొని ఆలయ చైర్మన్ చేతుల మీదుగా నూతన వస్త్రాలు ధరించి యువ నాయకులు గోగుల రాణా ప్రతాపరెడ్డి నగరపురపాలక సంఘం చైర్మన్ గుంటి రజిని కిషన్ పెద్ది సుదర్శన్ అనుచరులు ముఖ్య నాయకులు స్వీకరించగా ఆలయ ప్రధాన అర్చకులు శ్రీమాన్ బ్రహ్మశ్రీ సి వెంకటేశ్ శర్మ పూజ నిర్వహణలో అలంకార ప్రియుడిగా స్వామివారి విగ్రహాన్ని శిరస్సుపై ధరించి ఆలయ చుట్టూ ప్రదక్షిణ చేస్తూ అర్చకుల చేతుల మీదుగా బంగారు పూత పదునెట్టంబడి 18 మెట్ల పైనుండి తీసుకురాగా మాలాదర స్వాముల భక్తుల శరణు ఘోషతో మంగళ వాయిద్యాలు శివ శంకరుడు పార్వతి ఆంజనేయ స్వామి వేషాదారులు ముత్యాలతో మహిళలు మంగళహారతులు స్వాగతించగా ఆలయ ముఖద్వారం గుండా స్వామి రథంలో ఊరేగింపుతో నర్సంపేట భక్తుల సందడి మాలదర స్వాముల నృత్యాలు తో ప్రధాన అంబేద్కర్ సెంటర్ నుండి మల్లంపల్లి రోడ్డులో కమలాపురం గ్రామం మీదుగా మాదన్నపేట చెరువు కట్టపై శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయం ప్రాంగణంలో మాదన్నపేట చెరువులో స్వామివారి ప్రత్యేక వేదిక పై అభిషేకదాతల సమక్షంలో స్వామివారికి పంచామృతం తేనా, పాలు పెరుగు చక్కెర బెల్లం అటుకులు అభిషేకాల అనంతరం జలక్రీడలలో స్వామివారిని భక్తుల సందడితో చందనాభిషేకం విబూదాభిషేకం కుంకుమాభిషేకం పుష్పాభిషేకంతో అలంకరించగా శిరస్సుపై అన్నదాతలు స్వామివారికి నైవేద్యం సమర్పించగా పదివేల మంది భక్తులు మారధర స్వాములు నైవేద్యం స్వీకరించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్నవారు చైర్మన్ శింగిరికొండ మాధవశంకర్ గుప్తా, నగర పురపాలక సంఘ చైర్మన్ గుంటి రజని కిషన్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి రాయుడు రవీందర్ రెడ్డి, రామస్వామి, నామాల సత్యనారాయణ,గందె రజిత చంద్రమౌళి, నాగిశెట్టి పద్మ ప్రసాద్, రాయిడు దుష్యంత్ రెడ్డి, మునిగాల వెంకటరెడ్డి, రాజ్ కుమార్, దార్ల రమాదేవి బిఆర్ఎస్ నాయకులు, మాదారపు చంద్రశేఖర్ గుప్తా, శ్రీరాం ఈశ్వరయ్య గుప్త, బాల్నే సర్వేశం వంగేటి గోవర్ధన్ గుప్తా, చింతల కమలాకర్ రెడ్డి, శ్రీరాముల శంకరయ్య, ఇరుకుల వీరలింగం, దొడ్డ వేణు మల్యాల రాజు, పాలకుర్తి శ్రీనివాస్, స్థల దాతలు,మహారాజ పోషకులు, అన్నదాతలు,ఆలయ కమిటీ సభ్యులు, గురుస్వాములు ఆలయ అర్చకులు గుమస్తాలు పలు గ్రామాల నుండి దాతల బంధుమిత్రులు భక్తులు పాల్గొనగా మాదన్నపేట కట్టపై పంబ సద్ది ఐదువేల పై చిలుకు భక్తు లకు ఏర్పాటు చేశారు

# మహిళలు లైంగిక వేధింపుల చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

– ఆర్జీ 3, ఏపీపీఏ జీఎంలు



రామగిరి (పెద్దపెల్లి జిల్లా) డిసెంబర్ 09 అక్షరం న్యూస్:

మహిళలు లైంగిక వేధింపుల చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని ఆర్జీ –3 జీ ఎం ఎస్ సుధాకర రావు ఏ పీ ఏ జీ ఎం కె.వెంకటేశ్వర్లు తెలిపారు..పని ప్రదేశాల్లో మహిళలపై లైంగిక వేధింపుల (నివారణ, నిషేధం, సంస్కరణ) చట్టం అనే అంశం పై ఒక అవగాహన సదస్సును జీ ఎం కార్యాలయము నందు శని వారము నిర్వహించడం జరిగినది. ఇట్టి అవగాహన సదస్సులో ఆర్జీ –3 %ఁ% ఏ పి ఏ లోని అన్ని గనుల, డిపార్ట్మెంట్ లలో పనిచేయు మహిళా ఉద్యోగులు, మహిళా ఉన్నతాధికారులతో నిర్వహించడం జరిగినది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆర్జీ –3, ఏ పీ ఏ జీ ఎం లు పాల్గొని మాట్లాడుతూ పని ప్రదేశాల్లో మహిళలపై లైంగిక వేధింపుల (నివారణ, నిషేధం, సంస్కరణ) చట్టం, 2013 అనేది భారతదేశంలో మహిళలకు కార్యాలయాల్లో లైంగిక వేధింపుల నుండి రక్షణ కలిగించటానికి ఏర్పడ్డ చట్టం అని తెలిపారు. ఈ చట్టం 2013 డిసెంబరు 9న అమలులోకి వచ్చింది. లైంగిక వేధింపుల నివారణకు సుప్రీం కోర్ట్ ఆఫ్ ఇండియా జారీచేసిన మార్గదర్శకాలను ఈ శాసనం పాటిస్తుంది. చట్టాల ద్వారా కార్యాలయంలో మహిళల లైంగిక వేధింపుల నుండి రక్షణ కల్పించి లైంగిక వేధింపులను నివారించడం, ఫిర్యాదులకు న్యాయం చేసి వారి బాధ పోగొట్టడం ఇందులో భాగం అని అన్నారు. భారత రాజ్యాంగంలో ఆర్టికల్స్ 14, 15 ప్రకారం లైంగిక వేధింపు అనేది స్త్రీ ప్రాథమిక సమానత లను ఉల్లంఘిస్తుంది. కార్యాలయాలలో మహిళా ఉద్యోగుల పట్ల ఎవరైనా లైంగిక వేధింపులకు గురి చేసిన ఎడల తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. అనంతరం ఆర్జీ 1లా ఆఫీసర్ అఫ్రిన్ సుల్తానా మహిళ ఉద్యోగులకు లైంగిక వేధింపు చట్టం పై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఎస్ వో టు జీ ఎం జీ. రఘుపతి,గౌరవ కమిటీ సభ్యులు పర్సనల్ మేనేజర్/నోడల్ అధికారి ఎం. రవీందర్ రెడ్డి, ఐ టి డిప్యూటీ మేనేజర్/ప్రెసిడింగ్ ఆఫీసర్ ఆర్.రాజేశ్వరి, మెంబర్స్ కంది రమ్య,ఆర్. శ్వేత, డీ వై పీ ఎం లు వి. సునీల్ ప్రసాద్,హరీష్, సీనియర్ పర్సనల్ అధికారులు పీ. రాజేషం, మతీన్ హుస్సేన్,రవిచంద్ర లతో పాటు అన్ని గనుల, డిపార్ట్మెంట్ ల మహిళా ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

# వైరా బస్టాండ్ లో మహిళలకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్వీట్లు పంపిణీ..





ఖమ్మం/ వైరా డిసెంబర్ 9 (అక్షరంన్యూస్)

వైరా. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వైరా బస్టాండ్ నందు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మహిళలకు బస్సుల్లో ఉచిత ప్రయాణం నేడు సోనియాగాంధీ జన్మదినం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీ పథకాల్లో ఒకటైన మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణ పథకాన్ని నేడు ప్రారంభించడం పట్ల టీపీసీసీ కార్యదర్శి కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ రాష్ట్ర కోకన్వీనర్ కట్ల రంగారావు ఆధ్వర్యంలో వైరాలో మహిళలకు స్వీట్లు పంపిణీ చేయడం జరిగింది అదేవిధంగా బస్సులో ప్రయాణించే మహిళలకు కూడా స్వీట్లు పంచిపెట్టడం జరిగింది. అనంతరం మాట ఇస్తే తప్పనిది కాంగ్రెస్ పార్టీ
అని గ్యారంటీ పథకాలు 100 రోజులు అమలు చేస్తామని చెప్పి కేవలం రెండు రోజే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించడం కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధికి నిదర్శనమని వారు పేర్కొన్నారు. అదేవిధంగా ఆరోగ్యశ్రీ పథకం కింద నిరుపేదలకు 10 లక్షల రూపాయలు పెంచుతూ అన్ని ఆసుపత్లకు ఆదేశాలు జారీ చేయడం మధ్యతరగతి కుటుంబాలకు ఎంతో మేలు జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. మిగిలిన గారండి పథకాలను కూడా రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం నెరవేరుస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కట్ల సంతోష్, నంద్రు నాగరాజు, రేచర్ల నాగేశ్వరరావు, వెంపటి రంగారావు, డెంటల్ డాక్టర్ దారెల్లి హరిత, దారెల్లి మదన్మోహన్, వైరా మత్స్య శాఖ సొసైటీ డైరెక్టర్. గుడిమల్ల రత్తయ్య, ఐ ఎన్ టి సి పట్టణ అధ్యక్షుడు గుత్తికొండ వీరబాబు, కంభంపాటి సత్యనారాయణ, కొరకప్పు శ్రీను, దేవరపల్లి వేణు, ఇండ్ల నాగరాజు, ఇండ్ల కిరణ్, కట్ల శ్రీకాంత్, ఇండ్ల నాగేంద్రబాబు, నంద్రు గోపి, గొల్లమందల సుధాకర్, కోట ప్రభాకర్, ముచ్చారపు శ్రీను, అటుకూరి ప్రభుదాసు, కోట రాజేష్, బండ్ల కృష్ణ, జీవన్, అంబటిపూడి నాగరాజు, పిడియాల భాను తదితరులు మిఠాయిలు పంచి పెట్టిన వారిలో ఉన్నారు.

# తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం ఆధ్వర్యంలో ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు..



ఖమ్మం/ తల్లాడ డిసెంబర్ 9 (అక్షరంన్యూస్)

తెలంగాణ రాష్ట్ర తొలి మలివిడత అమరవీరుల త్యాగాలను గుర్తించి, తెలంగాణ ప్రజల ఆకాంక్ష మేరకు తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసినందుకు, నూతనంగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వము, తన ఆరు గ్యారంటీలలో ఉద్యమకారుల గురించి ఆలోచన చేసి అర్హత కలిగిన ప్రతి తెలంగాణ ఉద్యమకారునికి 250 గజాల ఇంటి స్థలం కేటాయిస్తానని కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పెట్టడం ఉద్యమకారులకు ఇది గొప్ప గౌరవంగా ,ఆత్మగౌరవంగా భావించి తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీ పుట్టినరోజును తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర స్టీరింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ డాక్టర్.కె.వి. కృష్ణారావు అధ్వర్యంలో ఖమ్మం మయూరి కుడలిలోని అమరవీరుల స్థూపం వద్ద జరుపుకున్నారు. జిల్లా కేంద్రంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం అధ్వర్యంలో సోనియా గాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించి, ఉద్యమకారుల ఐక్యతను బలంగా చాటారు. ఉద్యమకారుల కుటుంబ బాధలు చూసి చలించిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రమాణ స్వీకారం రోజే ఉద్యమకారుల మీద ఉన్న కేసులను ఎత్తెస్తున్నము అని ప్రకటిచడం హర్షించదగ్గ విషయమన్నారు, ఈ సందర్భంగా తెలంగాణ ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యమకారుల ఫోరమ్ కన్వీనర్ బచ్చల పద్మాచారి , ఉద్యమకారులు గోపగాని శంఖరావు , అర్వపల్లి విద్యాసాగర్ , పాలకుర్తి కృష్ణ, భూక్యా రాంబాబు నాయక్ , దొడ్డా శ్రీనివాస్ రెడ్డి , పెళ్ళూరి విజయ కుమార్ , ఆమరణ శ్రీను , షేక్ మస్తాన్ , భట్టు రాజేందర్ నాయక్ , బత్తిన మధు గౌడ్ , శ్రీనివాస్ నాయక్ , సోమరాజ్ , యాకలక్ష్మి , నరసింహరావ్ ఐ , భూషణ్ , ప్రణయ్ ,లక్ష్మాన్ , బాలిన భాస్కర్ రెడ్డీ , రెడ్డెబోయిన వరలక్ష్మి , సింగరం యాక లక్ష్మి , నీలిమా , కొప్పుల నాగమణి , సామాజిక ఉద్యమ కారుడు రహమాన్ , గద్దె వెంకట రామయ్య , నాగేటి బాబు , అడపా ప్రవీణ్ కుమార్ , వసీమ్ , కామ ప్రభాకర్ , నేలవెల్లి వెంకటేశ్వర్లు , కరుణాకర్ గౌడ్ , తీగల రాము , శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు .

# మహిళ కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుల నియామకం

నియామక పత్రాలు అందజేసిన మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు చిదురాల స్వరూప

హనుమకొండ/భీమదేవరపల్లి/డిసెంబర్ 9 (అక్షరం న్యూస్):

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ గ్రామంలో మండల మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో సోనియాగాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.మహిళా కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు సునీతా రావు, హనుమకొండ జిల్లా అధ్యక్షులు బంక సరళ యాదవ్ ఆదేశాల మేరకు మహిళా కాంగ్రెస్ గ్రామ కమిటీ నియామకాలు చేపట్టారు. సోనియాగాంధీ జన్మదినం సందర్భంగా మండలంలోని వివిధ గ్రామాల మహిళా కాంగ్రెస్ అధ్యక్షుల నియామక పత్రాల్ని మండల కాంగ్రెస్ మహిళ అధ్యకులు చిదురాల స్వరూప అందజేసారు. ముల్కనూర్ చిదురాల విజయ రెడ్డి, మల్లారం గోపగాని రాణి, వంగర కులకంత అమలా రెడ్డి, రంగయ్యపల్లి మామిడాల విజయ, మాణిక్య పూర్ అంకతి లక్ష్మి, గాంధీ నగర్ సుమలత, భీమదేవరపల్లి కక్కర్ల యశోద, ముస్తఫాపూర్ కడారి మైసమ్మ, రసూల్ పల్లి కనవేన దివ్య, కొప్పూరు సంగం ఉపేంద్ర, విశ్వనాథ కాలనీ వల్లపు తిరుమల, గట్ల నర్సింగాపూర్ కవ్వం పల్లి స్వర్ణలత, ధర్మారం బొక్క పద్మ, బొల్లోనిపల్లి మెడబోయిన రమ, మంగళపల్లి పెద్దబోయిన వసంత లను గ్రామ శాఖ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాళ్లు గా నియామక పత్రాలు అందుకున్నారు. కాగా కొత్తకొండ, కొత్తపల్లి, చంటయ్య పల్లి,వీర్లగడ్డ తండా గ్రామాల నియామకం త్వరలో చేపట్టనున్నట్లు మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు చిదురాల స్వరూప తెలిపారు.



# పండితాపురం గ్రామంలో సోనియా గాంధీ జన్మదిన వేడుకలు..



ఖమ్మం/ తల్లాడ డిసెంబర్ 9 (అక్షరంన్యూస్)

ఖమ్మం జిల్లా పండితాపురం గ్రామంలో ఎల్ హెచ్ పి ఎస్, ఎంఆర్ పిఎస్ కామేపల్లి మండల అధ్యక్షులు భూక్య నాగేంద్రబాబు నాయక్ పాటిబండ్ల ప్రసాద్ మాదిగ ఆధ్వర్యంలో సోనియా గాంధీ జన్మదిన వేడుకలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఖమ్మం జిల్లా డిసిసిబి డైరెక్టర్ కామేపల్లి మండల మాజీ జెడ్పిటిసి వర్యులు శ్రీ మేకల మల్లిబాబు యాదవ్ హాజరై సోనియా గాంధీ జన్మదిన వేడుకల సందర్భంగా కేక్ కట్ చేసి అందరికీ పంపిణీ చేశారు మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ కోట్లాది ప్రజల స్వరాష్ట్ర కాలనీ సహకారం చేసిన తెలంగాణ తల్లి జన్మదిన వేడుకలు జరుపుకోవడం చాలా సంతోషంగా ఉన్నదని తెలంగాణ చరిత్రలో సోనియా గాంధీ పేరు సువర్ణ అక్షరాలికితం స్వరాష్ట్ర ఆకాంక్ష నెరవేర్చిన సంకల్పం మీ సొంతమని తెలియజేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలందరి పక్షాన జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ మీరు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని భగవంతుని ప్రార్థించారు.
ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బానోతు నరసింహ నాయక్, మేకల మల్లికార్జునరావు, చల్లా మల్లయ్య, ప్రసాద్,చల్ల నాగేశ్వరరావు, ధరావతలాలు హరిచంద్ర, తుర్క బిక్షం, బానోతు లక్ష్మ, తొండల ముత్తయ్య, ఏడుకొండలు, బత్తుల ఉపేందర్ రావ్, రాయల నాగశంకర్, వీరనాగులు, శివ, తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్, సీతక్కల కోసం హోమం పూజ పెట్టిన వీరాభిమాని

కాంగ్రెస్ పార్టీ జిల్లా జనరల్ సెక్రటరీ నోముల ప్రశాంత్ యాదవ్



మహబూబాబాద్/కొత్తగూడ /డిసెంబర్ 09/అక్షరం న్యూస్ :–

మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలానికి చెందిన నోముల సతీష్, ప్రశాంత్ యాదవ్ ల ఆధ్వర్యంలో హోమం పూజ జరిపించారు,కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించి, ముఖ్యమంత్రి గా ఏనుముల రేవంత్ రెడ్డి, ముఖ్య శాఖలకు ధనుసరి అనసూయ సీతక్క కు మంచి పదవులు వస్తే హోమం పూజ పెట్టుకుంటానని వెంకటేశ్వర స్వామికి మొక్కుకున్న నోముల సతీష్, ప్రశాంత్ ల కల నెరవేరడంతో మహబూబాబాద్ లోని వెంకటేశ్వర టెంపుల్ లొ పూజ నిర్వహించారు, సీతక్క కు గిరిజన,రూరల్ డెవలఫ్ మెంట్ రూరల్ వాటర్ సప్లైస్త్రీ శిశు సంక్షేమ,పంచాయతీ రాజ్,శాఖలను ఇచ్చిన సందర్భంగా కుటుంబం తో కలిసి హోమం పూజ జరిపారు.

# గాంధీభవన్లో సోనియా గాంధీ జన్మదిన వేడుకలు




ఖమ్మం/ తల్లాడ డిసెంబర్ 9 (అక్షరంన్యూస్)

శనివారం హైదరాబాద్ గాంధీ భవన్ లో నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల కలను సహకారం చేసి. తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన ఏఐసిసి మాజీ అధ్యక్షురాలు కాంగ్రెస్ పార్టీ అధినేత్రి శ్రీమతి సోనియా గాంధీ జన్మదినోత్సవానికి పురస్కరించుకొని.తెలంగాణ రాష్ట్ర పిసిసి కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలలో పాల్గొన్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మాణిక్ రావు ఠాక్రే , రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు మరియు ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క , పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి , కోమటిరెడ్డి వెంకటరెడ్డి , పొన్నం ప్రభాకర్ ,శ్రీధర్ బాబు,
వి. హనుమంతరావు , మధుయాష్కి ,మహేష్ కుమార్ గౌడ్ తో పాటు పలువురు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా సోనియమ్మ పుట్టినరోజు వేడుకలు




మెదక్ బ్యూరో/ చిలిపిచేడ్/ డిసెంబర్, 9 (అక్షరం న్యూస్)

మెదక్ జిల్లా చిలిపిచేడు మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో తెలంగాణ ప్రదాత సోనియమ్మ పుట్టినరోజు వేడుకలను మండల కాంగ్రెస్ పార్టీ నాయకులంతా కలిసి అట్టహాసంగా జరుపుకున్నారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నారాయణరెడ్డి ఉపాధ్యక్షుడు పాండరీల ఆధ్వర్యంలో ఐదు కేజీల బర్త్ డే కేక్ ను కట్ చేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు తదనంతరం అధ్యక్షుడు మాట్లాడుతూ 2009 డిసెంబర్ 9వ తేదీన సోనియమ్మ తన పుట్టినరోజు సందర్భంగా పార్లమెంట్ సాక్షిగా తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేయడానికి కంకణ బద్ధులయ్యారని కానీ కొన్ని అనూహ్య శక్తుల వల్ల అది కాస్త వాయిదా పడటంతో తెలంగాణలో ఎంతోమంది విద్యార్థులు ఉద్యోగ సంఘాలు ఉద్యమాలు చేసి ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం బలిదానాలు చేసుకోవడంతో ఏదేమైనా తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేయడానికి రాష్ట్ర ప్రజలు కొందరి మాయమాటలను నమ్మి 9 సంవత్సరాలు తెలంగాణ రాష్ట్రాన్ని సోనియమ్మకు కాకుండా చేసినప్పటికీ నేటి సీఎం రేవంత్ రెడ్డి సోనియా గాంధీకి తెలంగాణ ప్రజల తరఫున అతి పెద్ద పుట్టినరోజు బహుమానాన్ని ఈ నెల ఏడో తారీఖున రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తూ అందించాలని తెలిపారు. ఆ తర్వాత పిల్లలకి విద్యార్థులకి కార్యకర్తలకి అరటిపండ్లను పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నారాయణరెడ్డి, ఉపాధ్యక్షుడు పాడేపు పాండరి,జనరల్ సెక్రటరీ బేస్త సుధాకర్, పిఎసిఎస్ డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ భూమయ్య, చిలిపిచేడు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నర్సింలు, మండల ఎన్ఎస్యుఐ అధ్యక్షుడు నరేష్,గంగారం ఉపసర్పంచ్ సుధీర్ రెడ్డి,సీనియర్ నాయకులు శంకర్ రెడ్డి,గ్యాలబోయిన నర్సింలు, ధర్మపురి శశికాంత్, బుచ్చిరెడ్డి మేకల రవి, శ్రీనివాస్ రెడ్డి, జంగారెడ్డి, రెడ్యానాయక్, రమేష్ నాయక్, భగవంతు రెడ్డి, పరుషోత్తంరెడ్డి,చిలిపిచేడ్ గ్రామ బీసీ సెల్ అధ్యక్షుడు బిక్షపతి,వార్డ్ మెంబర్లు శ్రీకాంత్,నరసింహగౌడ్, అర్జున్, నాయకులు శ్రీనివాస్ గౌడ్, పోతుగంటి సుధాకర్,ఖలీల్, వడ్ల ఆంజనేయులు,రమేష్,యాదగిరి,శ్రీను,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో సోనియాగాంధీ జన్మదిన వేడుకలు... డాక్టర్ కె.వి.కృష్ణారావు...



ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్ / డిసెంబర్ 9/ అక్షరం న్యూస్ :/

తెలంగాణ రాష్ట్ర తొలి మలి విడత అమరవీరుల త్యాగాలను గుర్తించి తెలంగాణ ప్రజల ఆకాంక్ష మేరకు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు చేసినందుకు మరియు నూతనంగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం తన ఆరు గ్యారెంటీలలో ఉద్యమకారుల గురించి ఆలోచన చేసి అర్హత కలిగిన ప్రతి తెలంగాణ ఉద్యమకారునికి 250 గజాల ఇంటి స్థలం కేటాయిస్తానని కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పెట్టడం ఉద్యమకారులకు ఇది గొప్ప గౌరవంగా భావించి తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీ జన్మదిన వేడుకలను తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర స్టీరింగ్ కమిటీ చైర్మన్ కె.వి.కృష్ణారావు ఆధ్వర్యంలో శనివారం ఖమ్మం మయూరి సెంటర్ నందు అమరవీరుల స్థూపం వద్ద జరుపుకున్నారు. ఖమ్మం జిల్లాలో ఉద్యమకారులంతా ఐక్యతగా జన్మదిన వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యమకారుల కుటుంబాల బాధలను చూసి చలించిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రమాణ స్వీకారం రోజే ఉద్యమకారుల మీద ఉన్న కేసులను ఎత్తివేస్తామని ప్రకటించటం హర్షించదగ్గ విషయమని అన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారుల ఫోరం జిల్లా కన్వీనర్ పద్మచారి గోపగాని శంకరరావు విద్యాసాగర్ పాలకుర్తి కృష్ణ భూక్య రాంబాబు ఆమరణశ్రీను షేక్ మస్తాన్ మధు గౌడ్ శ్రీనివాస్ రెడ్డి వరలక్ష్మి నీలిమ విజయ్ కుమార్ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## సోనియాగాంధీ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకోని వృద్ధాశ్రమంలో నిత్యవసర సరుకుల అందజేత



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / డిసెంబర్ 09/ అక్షరం న్యూస్ : ప్రతి ఒక్కరు సేవా కార్యక్రమాలను నిర్వహిస్తు ఆపదలో ఉన్న వారిని ఆదుకోవాలని మణికొండ మున్సిపాలిటీ చైర్ పర్సన్ కస్తూరి నరేందర్ అన్నారు. సోనియాగాంధీ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకోని మణికొండ మున్సిపాలిటీ హుడా కాలనీలోని ఎస్ఆర్ఆర్ వృద్ధాశ్రమంలో నిత్యవసర సరుకులు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హజరైన ఆయన మాట్లాడుతూ వృద్ధాశ్రమంలో ఉంటున్న వారికి తమవంతు బాధ్యతగా ఆదుకోవాలన్నారు. వారికి కావాల్సిన సౌకర్యాలను అందించేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలన్నారు. సేవా భావాన్ని అలవర్చుకోవడం గోప్ప వరమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ప్రభుత్వమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు లక్ష్మినారాయణ, జితేందర్, కిరణ్‌కుమార్, ముత్యాలు, అహ్మద్‌షాఖాన్, కస్తూరి సతీష్, మహేష్‌రెడ్డి, ప్రవీణ్‌కుమార్, పృధ్వీరాజ్, ఇందిరరెడ్డి, ప్రభావతి, సావిత్రి, ఇమ్రాన్, పవన్ తదితరులు పాల్గొన్నారు.






## తెలంగాణ చరిత్రలో సోనియమ్మ పేరు సువర్ణాక్షరాల్లో లిఖించదగింది..

- **జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్**
- **స్వరాష్ట్ర ఆకాంక్ష నెరవేర్చిన సంకల్పం సోనియమ్మకే సొంతం...**
- **నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావేద్**

ఖమ్మం/ తల్లాడ డిసెంబర్ 9 (అక్షరంన్యూస్)

ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలుతెలంగాణ చరిత్రలో సోనియా గాంధీ పేరు సువర్ణక్షరాలలో లిఖించదగిందని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళదుర్గా ప్రసాద్ తెలిపారు. శనివారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో సోనియా గాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు దుర్గా ప్రసాద్,నగర కాంగ్రెస్ అధ్యక్షులు జావేద్ లు పార్టీ శ్రేణులతో కలిసి కేక్ కట్ చేసి, సోనియా గాంధీ గారి చిత్ర పటానికి పాలాభిషేకం చేసి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటులో ఆమె చేసిన కృషి చిరస్థాయిగా నిలిచి పోతుందని అన్నారు. సోనియా గాంధీ నేతృత్వంలో తెలంగాణలో ప్రజా ప్రభుత్వం ఏర్పాటు చేయడం జరిగిందని కాంగ్రెస్ హామీలో భాగంగా మహిళలకు ఉచిత ప్రయాణం హామీ ప్రారంభించడం జరిగిందని తెలిపారు. సోనియా గాంధీ ఆకాంక్షించిన తెలంగాణ మరి కొద్ది రోజుల్లోనే మారబోతోందని అన్నారు. అనంతరం మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరరావు మరియు శ్రేణులలో కలిసి శ్రీ సత్యసాయి వృద్ధాశ్రమంలో పండ్ల పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం నియోజకవర్గ పి సి సి సభ్యులు జిల్లా ఓబిసి సెల్ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం,మాజీ జిల్లా రైతుబంధు కన్వీనర్ నల్లమల వెంకటేశ్వరరావు, జిల్లా మహిళా కాంగ్రెస్ కమిటి అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, రాష్ట్ర ఓబిసి సెల్ నాయకులు వడ్డెబోయిన నరసింహరావు, రాష్ట్ర %ూజ% సెల్ కన్వీనర్ దర్జీ చెన్నారావు, నగర కాంగ్రెస్ కార్పొరేటర్లు మలీదు వెంకటేశ్వరరావు, పల్లెబోయిన భారతి చంద్రం, దుద్దుకూరి వెంకటేశ్వరరావు, లకావత్ సైదులు నాయక్, కమర్తపు మురళి , ఫాతిమా జోహరా ముక్తార్, మిక్కిలినేని మంజుల, రఫేదా బేగం, పాకాలపాటి విజయనిర్మలశేషగిరి,మాజి కౌన్సిలర్స్ కూల్ హెూమ్ ప్రసాద్,పాలకుర్తి నాగేశ్వరరావు, బెడద సత్యనారాయణ ,జిల్లా సేవాదళ్ అధ్యక్షులు సయ్యద్ గౌస్, దిరిశాల చినవేంకటేశ్వర్లు, జిల్లా నాయకులు మద్దినేని రమేష్ బాబు, గజ్జెల్లి వెంకన్న, ముడుముంతల గంగరాజు యాదవ్, మద్ది వీరారెడ్డి,కొంటేముక్కల నాగేశ్వరరావు, గుత్తా ద్రౌపది,మారం కరుణాకర్ రెడ్డి, నల్లమల సత్యం బాబు,నగర కాంగ్రెస్ మైనారిటీ, ఎస్ టి, ఐఎన్ టియుసి అధ్యక్షులు ఎస్ కె అబ్బాస్ భేగ్, శంకర్ నాయక్, నరాల నరేష్, నగర కాంగ్రెస్ నాయకులు దుంపల రవికుమార్,కృష్ణయ్య, తవిడబోయిన రవి, బోజెడ్ల సత్యనారాయణ,సంపటం నరసింహారావు, మహమూద్, కిలారు వెంకటరమణ, కిలారు అనిల్ కుమార్, దొడ్డా ప్రవీణ్, ఏలూరి రవికుమార్, దొన్ వాన్ వెంకట్ రావు,వాసిమ్, షేక్ అబ్దుల్ రెహమాన్, ముజాహిద్, బందెల నాగార్జున, కొత్తపల్లి పుష్ప, దివ్య, స్వరూప, జ్యోతి, రజి, నాగటి చంద్రం, బండి నాగేశ్వరరావు, నూకారపు వెంకటేశ్వరరావు, ఇబ్రహీం, గుడిపుడి, తేజావత్ శ్రీను,గోపి, కాలవ నరసింహరావు, కందుల శ్రీను, జహీర్, ప్రభావతి రెడ్డి, రేష్మ, నీలవేణి, దనమ్మ, లక్ష్మి, జోగుపర్తి రాజ, సోందు మియా తదితర నాయకులు పాల్గొన్నారు.



## పట్టణ మైనారిటీ జనరల్ సెక్రటరీగా ఎం.డి కలీం నియామకం

రాజన్న సిరిసిల్ల/ స్టాపర్/ డిసెంబర్ -9 (అక్షరం న్యూస్):

సిరిసిల్ల పట్టణ మైనారిటీ జనరల్ సెక్రటరీగా ఎండి కలీం ను నియమిస్తూ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఎం.డి అహ్మద్ ఖాన్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయనకు నియమాక పత్రం అందజేశారు. తనపై నమ్మకం తో మైనార్టీ జనరల్ సెక్రటరీ గా నియమించిన పట్టణ అధ్యక్షులు చొప్పదండి ప్రకాష్ , అహ్మద్ ఖాన్, ఆకునూరి బాలరాజు, మ్యాన ప్రసాద్ లకు కలీం ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



## మహాలక్ష్మి పథకం ద్వారా ఉచితంగా మహిళలకు ఆర్టీసీలో ప్రయాణం...

- **టికెట్ కొనుక్కొని బస్సులో ప్రయాణించిన...**
- **టీపీసీసీ అధికార ప్రతినిధి డాక్టర్ లోకేష్ యాదవ్**

ఖమ్మం/ వైరా నవంబర్ 9 (అక్షరంన్యూస్)

శనివారం హైదరాబాద్ లోని అసెంబ్లీలో మహాలక్ష్మి పథకం పేరుతో ఆర్టీసీ బస్సులలో మహిళలకు ఉచిత ప్రయాణ పథకాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క , మంత్రులతో కలిసి ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రారంభించిన బస్సులో టికెట్ తీసుకుని టిపిసిసి అధికార ప్రతినిధి, తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచార కమిటీ మరియు స్ట్రాటజీ కమిటీ మెంబర్, ఖమ్మం కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమన్వయకర్త డాక్టర్ లోకేష్ యాదవ్ ప్రయాణించారు.

## ప్రజా సమస్యలపై పోరాడుతా..సురేష్ యాదవ్

వరంగల్, నెక్కొండ, అక్షరం న్యూస్:



వరంగల్ జిల్లా నెక్కొండ మండలంలోని తోపన్పల్లి గ్రామ నివాసి భూషబోయిన. సురేష్ యాదవ్ నర్సంపేట నియోజకవర్గం నుండి ఇండిపెండెంట్ అభ్యర్థిగా నామినేషన్ వేసి గెలుపొందకపోగా తాను ప్రచారం చేసే సమయంలో నియోజకవర్గంలోని పలు గ్రామాలలో ప్రజల సమస్యలను గుర్తించి శనివారం రోజు విలేకరుల సమావేశం నిర్వహించి ఆయన మాట్లాడుతూ.. గత ఎన్నికలలో ప్రజల ఆదరణ పొందాలేకపోయానని అన్నారు.ఈ క్షణం నుండి ప్రజల కోసం పోరాడి ప్రజల పక్షాన నిలబడి వారి సమస్యలపై పోరాడుతానని అన్నారు. అలాగే ప్రతి మండలానికి మూడు వైన్ షాపులు పెట్టారు. కానీ ఒకటైన ఇంటర్నేషనల్ స్కూల్, సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ పెట్టలేకపోయారని వాపోయారు. రైతులకు కనీస సౌకర్యాలు కూడా కల్పించడంలో విఫలం అయ్యారని అన్నారు. ఐదు సంవత్సరాల తర్వాత రాబోయే ఎన్నికల్లో అయినా ప్రజలు నన్ను ఆదరించి గెలిపించినట్లయితే ప్రతి ఒక్క గ్రామాన్ని అభివృద్ధి చేసి ప్రజల మధ్య ఉంటూ ప్రజా సమస్యలను గుర్తించి చెదోడు వాదోడుగా ప్రజలకు అండగా నిలబడతానని విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.

## ఫిర్యాదులు చేయండి తక్షణమే స్పందిస్తాం

**-వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**



వరంగల్ జిల్లా / క్రైమ్ / అక్షరం న్యూస్:

శాంతి భద్రతలు లేదా ఇతరత్రా ఎద్కైన ఫిర్యాదులు చేస్తే తక్షణమే స్పందించడంతో పాటు తగు చర్యలు తీసుకోబడుతాయని వరంగల్ పోలీస్ కమిషనర్ ప్రజలకు సూచించారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో శాంతి భద్రత పరిరక్షణకై తీసుకుంటున్న చర్యలతో పాటు ప్రజలు పోలీస్ కమిషనర్‌కు మరింత సులువుగా తమ ఫిర్యాదులను అందజేసేందుకు ప్రత్యేక చర్యలు గైకోనడం జరుగుతుంది. ఇందులోభాగంగానే ఫిర్యాదుదారులు తమ ఫిర్యాదులను వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయములోని సెంట్రల్ కంప్లయింట్ సెల్ విభాగంలో అందజేయాల్సి వుంటుంది. ఆలాగే ఫిర్యాదుదారులు 8712685061, 8712685070 నంబర్లకు ఫోన్ ద్వారాగాని లేదా వాట్సప్, %ఎఎఝుతీఝఅ-స్త్రుఝశ్రీ99ఏస్త్రఝఅశ్రీ.ఎశీఎ%లి మెయిల్ ద్వారా కుడా తమ ఫిర్యాదులను అందజేయవచ్చని. ఈ విభాగానికి వచ్చిన ఫిర్యాదులను పరిశీలించిన అనంతరం సంబంధిత పోలీస్ అధికారులకు పంపించి వచ్చినఫిర్యాదులపై తక్షణమే తగు చర్యలు తీసుకునే విధంగా ప్రత్యేక ప్రణాళికను రూపోందించడం జరిగిందని. అలాగే వరంగల్ పోలీస్ కమిషనర్‌కు వ్యక్తిగతంగా తమ ఫిర్యాదులను అందజేయాలనుకునేవారు.

## మహాలక్ష్మి పథకాన్ని జెండా ఊపి ప్రారంభించిన.. జిల్లా కలెక్టర్ వి.పి గౌతమ్



ఖమ్మం /తల్లాడ డిసెంబర్ 9 (అక్షరంన్యూస్)

మహిళా సాధికారత కు తొలి అడుగుగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మహాలక్ష్మి పథకం ప్రవేశపెట్టినట్లు జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. శనివారం కలెక్టర్ స్థానిక నూతన బస్ స్టేషన్ లో టీఎస్ ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యానికి సంబంధించి మహాలక్ష్మి పథకాన్ని జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మహిళలు ఇంటికి పరిమితం కాకుండా బయటకు వచ్చి, సామాజికంగా, ఆర్థికంగా క్రియాశీలక పాత్ర పోషించాలని అన్నారు. ప్రయాణానికి మెజారిటీ ప్రజలు ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణిస్తున్నట్లు, మహిళలకు ఉచిత ప్రయాణంతో ఆర్థిక భారం తగ్గనున్నట్లు ఆయన అన్నారు. ప్రస్తుతమున్న లెక్కల ప్రతిరోజూ 40 నుండి 50 వేల మంది మహిళలు ప్రయాణం చేస్తున్నట్లు, మహాలక్ష్మి పథకంతో ఈ సంఖ్య పెరుగుతుందన్నారు. చిన్న పాప నుండి పెద్దవాళ్ళ దాకా, వయసుతో సంబంధం లేకుండా మహిళలందరికి, ట్రాన్సజెండర్లకు ఈ పథకం వర్తిస్తుందన్నారు. రాష్ట్ర పరిధిలో ఉచితంగా ప్రయాణించవచ్చని ఆయన తెలిపారు. ఈ పథకం పల్లెవెలుగు, ఎక్స్ ప్రెస్ సర్వీసులకు వర్తిస్తుందని, జిల్లాలో ఈ రకమైన సర్వీసులకు 371 బస్సులు ఉన్నాయని ఆయన తెలిపారు. బస్సుల ఛార్జీలతో దూరం వెళ్లి చదవలేక అమ్మాయిలు చదువు మానివేసేవారని ఆయన అన్నారు. పురుషులతో సమానంగా మహిళలు ఎదగాలని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా మహాలక్ష్మి ఉచిత ప్రయాణ టికెట్ ను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ ఆర్ఎం సిహెచ్. వెంకన్న, జిల్లా రవాణాధికారి టి. కిషన్ రావు, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారిణి విద్యాచందన, జిల్లా సంక్షేమ అధికారిణి సుమ, ఆర్టీసీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# అప్పుడే మొదలైన ప్రచారం









- **చాప కింద నీరు లాగా**
- **బరిలో ఉంటున్నానాని, ని మద్దతు నాకే..అని మొదలు**

రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/డిసెంబర్-09(అక్షరం న్యూస్)

బాపు బాగున్నవా....ఆరోగ్యం ఎట్లా ఉంది.?.అవ్వ నడువస్తున్నదా.....ఆరోగ్యం జాగ్రత్త....తమ్మి చాయ్ తగినవా. బావ బాగున్నవా..! అంటూ వరసలు కలుపుతూ ఇప్పటి నుండే సర్పంచ్ ల ఎన్నికల ప్రచారం మొదలు పెట్టిర్రు. త్వరలో మరోసారి ఎన్నికల సందడి షురూ కాబోతుంది. గ్రామ పంచాయతీ ఎన్నికల నగారా త్వరలో మోగనుంది.ప్రస్తుత పాలకవర్గ పదవీకాలం 53 రోజులు మాత్రమే ఉంది.

ఈ మేరకు డిసెంబర్ చివరి వారంలో నోటిఫికేషన్ వెలువడే ఛాన్స్ ఉన్నట్లు తెలుస్తుండడంతో ముస్తాబాద్ మండలంలోని 22 గ్రామాలల్లో ఈసారి రసవత్తరంగా గ్రామ పంచాయతీ ఎన్నికలకు పోటీ చేసే అభ్యర్థులు ఉన్నట్లు తెలుస్తుంది. దీంతో ఇప్పటి నుంచి గ్రౌండ్ స్థాయిలో ఎవరి ప్రయత్నాలు వారు చేసుకుంటున్నట్లు వినిపిస్తున్నాయి.బరిలో ఉంటున్న ఒక్క సారి అవకాశం ఇవ్వాలని ఇప్పటినుండే ప్రాధేయ పడుతున్నారు. సర్పంచ్ గా పోటీ చేసే అభ్యర్థులు ఆయా గ్రామాల్లో ఎన్నికల్లో గెలుపొందెందుకు ఎంత ఖర్చుకైనా వెనుకాడేది లేదంటూ రెడీగా ఉన్నట్లు తెలుస్తోంది.

ఒక్కొక్క గ్రామంలో ముగ్గురు ఆపైన అభ్యర్థులు పోటీకి సిద్ధంగా ఉండే అవకాశం లేకపోలేదు. ఇప్పటికే మేజర్ గ్రామపంచాయతీలలో ఏ కుల సంఘాల ఓట్లు ఎక్కువ ఉంటే వారి కుల పెద్దలను మెప్పించే పనిలో అభ్యర్థులు వారి స్థాయికి మించి ప్రయత్నాలతో నిమగ్నం అవుతున్నారు. ఎన్నికల సంఘం నోటిఫికేషన్ తేదీలు ఖరారు చేసే వరకు గ్రామాలల్లో ఓటర్లను మెప్పించే పనిలో ముక్క చుక్క తాగిపించడంలో నిమగ్నం అవుతున్నారనే ప్రచారం జోరుగా ఊపందుకుంది. దీంతో ఇప్పటి నుంచే గ్రామాలల్లో జోరుగా ఏ సంఘం మద్దతు కూడగట్టుకుంటే సర్పంచ్ గా గెలుపొందగలము అనే చర్చలు ఇప్పటికే గ్రామాలల్లో ఉపందుకున్నట్లు తెలుస్తుంది. ఏదేమైనా పల్లెటూరులో డబ్బుల రాజకీయానికి పట్టం కడతారా లేదా ప్రజలకు అందుబాటులో ఉండే నాయకులకు పట్టం కడతారో ఇంకా కొన్ని రోజులు వేచి చూడాల్సిందే.

### జిల్లాలో...

జిల్లాలో 12 మండలాలు ఉన్నాయి. జిల్లాలోని మండలాల పరిధిలో 255 గ్రామపంచాయతీలు, 12 అనుబంధ గ్రామాలు ఉన్నాయనీ, ఇందులో వెయ్యి జనాభా కంటే తక్కువగా 100 గ్రామ పంచాయతీలు, 1001 నుంచి 5 వేల వరకు 148 గ్రామ పంచాయతీలు, 5 వేలకుపైగా ఉన్న గ్రామ పంచాయతీలు 7 ఉన్నాయి

### అధికార యంత్రాంగం నిమగ్నం..

ఎంత మంది సిబ్బంది అవసరం పడుతారు, ఇటీవల శాసనసభ ఎన్నికల్లో ఎంత మంది సిబ్బందిని వినియోగించుకున్నారు. తదితర లెక్కలను తీసే పనిలో జిల్లాల అధికార యంత్రాంగం నిమగ్నమైంది. ఆయా గ్రామాల రిజర్వేషన్ల డేటాను జిల్లా అధికార యంత్రాంగం క్షేత్రస్థాయి నుంచి సేకరించింది. అన్నింటిని క్రోడీకరించి ఒక నివేదికను సిద్ధం చేస్తున్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఎక్కువ మొత్తంలో సిబ్బంది అవసరం ఉంటుంది. ఒక్కో జిల్లాలో రెండు లేదా మూడు విడతల్లో ఎన్నికలు నిర్వహిస్తారు. ప్రతి 200 మందికి ఒక ప్రిసైండింగ్ అధికారితోపాటు ఒక పోలింగ్ అధికారిని నియమించాల్సి ఉంటుంది. 200 నుంచి 400 మంది ఓటర్లు ఉంటే ఒక ప్రిసైడింగ్ అధికారితో పాటు ఇద్దరు పోలింగ్ అధికారులను నియమిస్తారు. 401 నుంచి 650 మంది ఓటర్లు ఉంటే ఒక ప్రిసైడింగ్ అధికారితో పాటు ముగ్గురు పోలింగ్ అధికారులను నియమించేలా అధికారులు సిద్ధం చేస్తున్నారు. గ్రామ పంచాయతీలో 650 మంది ఓటర్లు దాటితే రెండు పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయనున్నారు. అక్కడి ఓటర్ల సంఖ్యకు అనుగుణంగా ప్రణాళికను సిద్ధం చేయడంలో అధికార యంత్రాంగం నిమగ్నమైంది.

### రిజర్వేషన్ పై తర్జనభర్జనలు

ఆయితే బీఆర్ఎస్ ప్రభుత్వం పోయి ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం రావడంతో పాత రిజర్వేషన్ విధానం కొనసాగిస్తారా..? లేక నూతనంగా మళ్లీ రిజర్వేషన్లు అమలు చేస్తారా..? అనే విషయం ఇంకా తేలాల్సి ఉంది. అన్ని అనుకున్నట్లు జరిగితే%ా%ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల నిర్వహణకు పచ్చజెండా ఊపితే నూతన సంవత్సరం 2024 జనవరిలో పంచాయతీ ఎన్నికల పోరు ఉండనున్నది. మరో వైపు 1 జనవరి 2024 నాటికి 18 ఏండ్లు నిండిన వారు అంతా ఓటరు నమోదుకు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ తెలిపారు.

### అధికార పక్షమా..? ప్రతిపక్షమా..?..అధికార పార్టీ వైపు సర్పంచ్‌లచూపు

స్థానిక సంస్థల ఎన్నికల్లో రాష్ట్రంలో ఏ పార్టీ అధికారంలో ఉంటే .. ఆ పార్టీయే అత్యధిక స్థానాలు గెలుచుకుంటుంది. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ పార్టీలో ఉన్న సర్పంచ్ లు, వార్డు సభ్యులలో అంతర్మథనం మొదలైంది. బీఆర్ఎస్ పార్టీలోనే కొనసాగుదామా...? లేదా అధికార కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లదామా..? అనే ఆలోచనలో పలువురు సర్పంచ్ లు మల్లగుల్లాలు పడుతున్నట్లు తెలుస్తోంది.

## ఎమ్మెల్యే మక్కాన్సింగ్ కు ఎన్ టి పి సి కాంగ్రెస్ అధ్యక్షుడు సన్మానం



జ్యోతి నగర్ డిసెంబర్ 9 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ నూతన ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ ప్రమాణ స్వీకారం సందర్భంగా హైదరాబాదులో సింగరేణి కార్మికుని యూనిఫాంలో శాసనసభకు హాజరవుతున్న సందర్భంగా ఎన్ టి పి సి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆసిఫ్ పాషా సన్మానం చేశారు భారీ మెజార్టీతో గెలిచిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ కు శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు.

## కేసీఆర్ త్వరగా కోలుకోవాలని ఆలయంలో ప్రత్యేక పూజలు



రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/డిసెంబర్-09(అక్షరం న్యూస్)

తెలంగాణ జాతిపిత, బీఆర్ఎస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు ,మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ త్వరగా కోలుకొవాలని వేడుకుంటూ శనివారం ముస్తా బాద్ మండలము చీకోడ్ గ్రామంలోని శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో , కార్యకర్తలు, నాయకులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ పురోహితులు కొండపాక నర్సింహ చార్యులు స్వామి వారికి అర్చన, అభిషేకం నిర్వహించారు.అనంతరం నాయకులు మాట్లాడుతూ ఎన్నికల్లో ఓడిపోయినా, ప్రజల హృదయాల్లో కేసీఆర్ ఎప్పటికీ చిరస్థాయిగా నిలిచి ఉంటారని చెప్పారు. ప్రజలు మార్పు కోరారు కానీ కేసీఆర్‌ను దూరం చేసుకోలేదని అభిప్రాయపడ్డారు. తెలంగాణ ప్రజల ఆశీస్సులు ఎల్లవేళలా కేసీఆర్‌కు రక్షగా ఉంటాయని అన్నారు.కేసీఆర్ త్వరగా కోలుకుని ప్రజలకు మరిన్ని సేవలందించాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ బొమ్మన ఆంజనేయులు బీ ఆర్ ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు బనక నాగరాజు ఎంపీటీసీ పడిగె సవిత అంజనేయులు మాజీ సర్పంచ్ కాంపల్లి శ్రీనివాస్ మాజీ సర్పంచ్ కోటగిరి దేవేందర్ పొగులవెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## ఉచిత బస్ ప్రయాణము మహిళలు వినియోగించుకోవాలి..కాంగ్రెస్ నాయకులు దీటి నర్సింలు



రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/డిసెంబర్-09(అక్షరం న్యూస్)

తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టినందుకు కాంగ్రెస్ సీనియర్ నాయకులు దీటి నర్సిములు ప్రత్యేక కృతజ్ఞతలు చేశారు. ఏవైతే కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తామని ఇచ్చిన ఆరు గ్యారంటీలు ఉన్నాయో వాటిలో సోనియా గాంధీ పుట్టిన రోజు సందర్భంగా శనివారం మహిళలకు ఉచిత బస్ ప్రయాణం ప్రారంభమైందన్నారు. మహిళలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ ఉచిత బస్సులో మహిళలందరూ ఉత్సాహంగా పాల్గొని హర్షము వ్యక్తం చేసారన్నారు. సోనియాగాంధీ ఇచ్చినటువంటి ఏవైతే ఆరు గ్యారెంటీ ఉన్నాయో దశలవారీగా వాటిని పూర్తి చేస్తామని ఇప్పటి వరకు ఉన్నటువంటి పథకాలు పెన్షన్లు కానీ ఇతర పథకాలు గాని రావని ప్రజలను టిఆర్ఎస్ తప్పుతో పట్టిస్తుందని తప్పకుండా కాంగ్రెస్ పార్టీ వాటిని అమలు చేస్తుంది అన్నారు

మహాలక్ష్మి పథకం ద్వారా తెలంగాణలోని మహిళలందరూ ఆర్టీసీ బస్సులలో ఉచితంగా ప్రయాణం చేయవచ్చుఅని,. పల్లె వెలుగు, ఎక్స్ ప్రెస్ బస్సులో మాత్రమే ఈ సదుపాయం ఉంటుంది అన్నారు. సిటీలో అయితే ఆర్డినరీ, మెట్రో బస్సులలో మహిళలు ఉచితంగా ప్రయాణించవచ్చు. తెలంగాణ మహిళలకు మాత్రమే ఈ పథకం వర్తిస్తుంది. వీరు రాష్ట్రంలో ఎక్కడి నుంచి ఎక్కడికైనా ప్రయాణించవచ్చు. ఏదైనా గుర్తింపు కార్డును చూపించాల్సి ఉంటుంది.అన్నారు



## జిల్లా ప్రభుత్వ ఉపాధ్యాయులకు 40 రోజుల ఉచిత ఆన్లైన్ ఆంగ్ల భాష బోధన తరగతులు

రాజన్న సిరిసిల్ల/ స్టాపర్/ డిసెంబర్ -9 (అక్షరం న్యూస్):

రాష్ట్ర పరిశోధన విద్యాసంస్థ వారి సహకారంతో విల్ టు కెన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంగ్లీష్ డైరెక్టర్ రామేశ్వర్ గౌడ్ ఆధ్వర్యంలో సిరిసిల్ల జిల్లా ఉపాధ్యాయులకు 40 రోజుల ఉచిత ఆన్లైన్ శిక్షణా తరగతులు నిర్వహించబడుతున్నాయి. ఈ ప్రోగ్రాంలో భాగంగా ఒక రోజు ఫిజికల్ క్లాస్ ఆదివారం స్థానిక గీతా నగర్ ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి దాదాపు 200 మంది ప్రభుత్వ ఉపాధ్యాయులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంల. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ తరగతుల యొక్క ముఖ్య ఉద్దేశం గవర్నమెంట్ పాఠశాలలలో చదివే ప్రతి విద్యార్థి కూడా తెలుగు మాట్లాడినట్టుగా ఇంగ్లీష్ మాట్లాడేటట్టు చేయటమన్నారు. ఉపాధ్యాయులు ఎంతో శ్రద్ధగా తరగతులకు హాజరు కావడం పట్ల వారు సంతోషాన్ని వ్యక్తం చేశారు. విల్ టు కెన్ సంస్థ డైరెక్టర్ రామేశ్వర్ గౌడ్ మాట్లాడుతూ ఇప్పటివరకు తెలంగాణలో 21 జిల్లాల ఉపాధ్యాయులకు ఈ తరగతులను పూర్తి చేశామని, అలాగే ఎస్సీఈఆర్టీ సహకారంతో మొత్తం తెలంగాణలో మిగతా జిల్లాలకు కూడా క్లాసెస్ త్వరలో పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు. తెలంగాణలోని గవర్నమెంట్ స్కూల్లో చదివే ప్రతి విద్యార్థి కూడా తెలుగు మాట్లాడినట్టుగా ఇంగ్లీష్ మాట్లాడేటట్టు చేయటమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశమని ఆయన తెలిపారు. ఈ అవకాశం ఇచ్చిన ఎస్సీఈఆర్టీ డైరెక్టర్ గారికి ఇంత మంచి సహకారాన్ని అందించిన సిరిసిల్ల డీఈఓకు, ఏఎం ఓ కు రామేశ్వర్ గౌడ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



## కాంగ్రెస్ పార్టీ అంటేనే బడుగు బలహీన వర్గాల పార్టీ ..కేకే మహేందర్ రెడ్డి



రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/డిసెంబర్-09(అక్షరం న్యూస్)

నియోజకవర్గ శాసనసభ ఎన్నికల్లో నా వెంట ఉండి అహర్నిశలు కృషి చేసిన కార్యకర్తలు అందరికీ ధన్యవాదాలు అని సిరిసిల్ల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కేకే మహేందర్ రెడ్డి అన్నారు.శనివారం రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం కేంద్రంలో స్థానిక మాతృశ్రీ గార్డెన్ లో కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిరిసిల్ల ఇలా కాలో కేటీఆర్ అభివృద్ధి చేశామని చెప్పి గెలుస్తానని హామీలు చేస్తూ అనేక ప్రలాభాలకు గురి చేశాడని. సిరిసిల్లలో మేము ఓడిపోలేదని మద్యం, మనీ పంచుతూ ఓడింప చేశారన్నారు.సోనియా గాంధీ పుట్టినరోజు సందర్భంగా ఇచ్చిన తెలంగాణ బంగారు తెలంగాణ కావాలని ఏ ఒక్కరు కోరుకోలేదని.. ప్రజాస్వామ్య తెలంగాణ, బహుజన బతుకుతెలంగాణ, స్వేచ్ఛ యుత తెలంగాణ కావాలని ప్రజలు కోరుకున్నారని.కానీ వారి నియంతృత్వ పోకడలను అరాచకాలను, అవినీతిని ప్రజాస్వామిక పరిపాలన ప్రజలు ఎప్పుడు కోరుకోలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ ఏవైతే ఇచ్చిన 6 గ్యారంటీలు ఉన్నాయో వాటిలో సోనియాగాంధీ జన్మదినం సందర్భంగా ఈరోజు మహాలక్ష్మి పథకం కింద ఉచిత బస్సు ప్రయాణంతో పాటు రాజీవ్ ఆరోగ్యశ్రీ కింద పది లక్షల స్కీం అమలు చేసిందన్నారు .కాంగ్రెస్ కార్యకర్తలు ఒక్కొక్క సైనికుడై కష్టనష్టాలను ఎదుర్కొని ప్రజల పక్షాన నిలిచి అనేక సమస్యలపై పోరాడారాని, ఇప్పుడు మనమంతా ఆరు గ్యారెంటీలను ప్రజల వద్దకు తీసుకోవలసిన బాధ్యత మన అందరి పైన ఉందన్నారు కేటీఆర్ గెలుపు గెలుపే కాదని, నైతికంగా ఓడిపోయారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే బడుగు బలహీన వర్గాల పార్టీ అనితెలిపారు కేటీఆర్ మంత్రిగా ఉన్నప్పుడే అందుబాటులో లేరని సాధారణంగా మంత్రిగా ఉన్నప్పుడు పూర్తిగా అందుబాటులోకి రాదని ఎద్దేవా చేశారు కేటీఆర్ సిరిసిల్ల జిల్లాలో మాఫియా పెంచి పోషించి దొంగల ముఠాకు అడ్డగా నిలిపారన్నారు. ప్రభుత్వం అధికార పార్టీ కాదు అది అందరి పార్టీ అని అన్నారు రేవంత్ రెడ్డి పరిపాలన ప్రారంభించిన వెంటనే విద్యుత్ లో జరిగిన 87 వేల కోట్ల విద్యుత్ కుంభకోణాన్ని బయట తీశారు అన్నారు నేనెప్పుడూ ప్రజల మనిషిని సామాన్యులకు అందరికీ అందుబాటులో హామీ ఇచ్చారు ముస్తాబాద్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఏళ్ల బాల్ రెడ్డి,పట్టణ అధ్యక్షుడు గజ్జెల రాజు, కనమేని చక్రధర్ రెడ్డి గడ్డం నర్సయ్య, గుండెల్లి శ్రీనివాస్, ఓరుగంటి తిరుపతి, రాజేశం బుర్ర రాములు గౌడ్, పెద్దిగారి శ్రీనివాస్,ఎల్లగౌడ్ విజయ్ రెడ్డి నిమ్మల రవి,కొండల్ రెడ్డి,దేవిరెడ్డి,మోహన్ రెడ్డి,మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## గాంధీభవన్లో ఏఐసీసీ మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న...టీపీసీసీ అధికార ప్రతినిధి డాక్టర్ లోకేష్ యాదవ్



ఖమ్మం/ వైరా డిసెంబర్ 9 (అక్షరంన్యూస్)

శనివారం హైదరాబాద్ లోని గాంధీ భవన్ లో తెలంగాణ రాష్ట్ర ఇచ్చిన ఏఐసీసీ మాజీ అధ్యక్షురాలు శ్రీమతి సోనియా గాంధీ జన్మదిన వేడుకల్లో పాల్గొని తదనంతరం మీడియా సమావేశంలో టీపీసీసీ అధికార ప్రతినిధి, తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచార కమిటీ మరియు స్ట్రాటజీ కమిటీ మెంబర్, ఖమ్మం కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమన్వయకర్త డాక్టర్ లోకేష్ యాదవ్ హాజరయ్యారు.

# టిఆర్టిఎఫ్ జిల్లా కార్యవర్గం ఎన్నిక

**జిల్లా అధ్యక్షునిగా బుర్ర కృష్ణ ప్రసాద్ గౌడ్**

రాజన్న సిరిసిల్ల/ స్టాపర్/ డిసెంబర్- 9 (అక్షరం న్యూస్):

రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని జెడ్ పి హెచ్ ఎస్ వెంకంపేట పాఠశాలలో తెలంగాణ రాష్ట్ర టీచర్ ఫెడరేషన్ (టి ఆర్ టి ఎఫ్) రాజన్న సిరిసిల్ల జిల్లా శాఖ కౌన్సిల్ సమావేశం బోయన్నగారి నారాయణ, సుంకి శీల ప్రభాకర్ రావు అధ్యక్షతన జరిగింది. అనంతరం టిఆర్టిఎఫ్ రాజన్న సిరిసిల్ల జిల్లా నూతన కార్య వర్గాన్ని ఎన్నుకున్నారు. టిఆర్టిఎఫ్ జిల్లా అధ్యక్షునిగా బుర్ర కృష్ణ ప్రసాద్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శిగా బోయన్న గారి నారాయణ, రాష్ట్ర కౌన్సిలర్లుగా కటకం రవికుమార్, గద్యాడపు శ్రీనివాస్, పోతుగంటి రమేష్, బానోతు వర్జున్, మీస రవి, ఆసాని అనిల్ రెడ్డి, రెంటాల రమణారెడ్డి, గుగులోతు రమేష్, జిల్లెల్ల శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యక్షులుగా ఇప్పలపల్లి శ్రీలత, పద్మజ, దాసరి శ్రీధర్, కార్యదర్శులుగా శ్వేతా కుమారి దుమాల శైలజ, సుల్తాన్ రాజు,

మహేశుని లక్ష్మీనారాయణ, ఒరగంటి భాస్కరాచారి, ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని ఎన్నికల అధికారి సుంకిశీల ప్రభాకర్ రావు, ఎన్నికల పరిశీలకులు అశోకరావులు తెలిపారు.అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు తమ ఎన్నికకు సహకరించిన రాష్ట్ర సంఘానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా అధ్యక్ష వప్రధాన కార్యదర్శులు బుర్ర కృష్ణ ప్రసాద్ గౌడ్, బోయన్న గారి నారాయణ మాట్లాడుతూ సంవత్సరాల తరబడి మండల విద్యాధికారులు లేక పదోన్నతులు ఇవ్వక ఒక హైస్కూల్ ప్రధానోపాధ్యాయుని




కి తన పాఠశాలతో పాటు 4, 5 మండల విద్యాధికారి ఇన్చార్జి బాధ్యతలు అప్పచెప్పడం ప్రాథమిక విద్యారంగం గాడి తప్పిపోయిందని, ప్రభుత్వం తక్షణం పదోన్నతులు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయ సమస్యలైన సిపిఎస్ రద్దు, పాత పెన్షన్ పునరుద్ధరణ, జీవో నెంబర్ 317 బాధిత ఉపాధ్యాయుల సమస్యలు వెంటనే తీర్చాలన్నారు. ప్రతినెల ఒకటో తేదీన ఉద్యోగ ఉపాధ్యాయులకు వేతనాలను చెల్లించాలన్నారు. ప్రతి పాఠశాలలో పారిశుద్ధ్య కార్మికులను, స్కావెంజర్లను నియమించాలన్నారు.నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం తన ఏజెండాలో ఉద్యోగ ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చాలన్నారు. తక్షణమే నిలిచిపోయిన ఎస్జీటీ ఉపాధ్యాయుల ప్రమోషన్లను నిర్వహించి, బదిలీలు జరిపించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బుర్ర కృష్ణ ప్రసాద్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి బోయన్న గారి నారాయణ, ఎన్నికల అధికారి సుంకి శీల ప్రభాకర్ రావు, గుగులోతు రమేష్, మహేశు ని లక్ష్మీనారాయణ, అశోక్ రెడ్డి, పి అనిల్ కుమార్, ఎం నాగరాజు, సిహెచ్ బాలకిషన్, సుల్తాన్ రాజు బూట్ల శ్రీనివాస్, పోతుగంటి రమేష్, జిల్లెల్ల శ్రీనివాస్, వి భాస్కరాచారి, గోలి రాధాకృష్ణ, అశోక్ రావు, వెంకటేశ్వరరావు శ్రీలత, పద్మజ, తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ ఆరోగ్యశ్రీ, వైద్య సహాయం పరిమితి పెంపుతో పేద కుటుంబాలకు మేలు

- **జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి**
- **మహాలక్ష్మి పథకాన్ని ప్రారంభించిన కలెక్టర్**
- **మహిళా ప్రయాణికులతో ఆర్టీసీ బస్సులో ప్రయాణించిన కలెక్టర్**

రాజన్న సిరిసిల్ల బ్యూరో/ డిసెంబర్ - (అక్షరం న్యూస్):

రాజీవ్ ఆరోగ్యశ్రీ వైద్య సహాయం పరిమితి రూ.5 లక్షల నుండి రూ.10 లక్షలకు పెంపుతో పేద కుటుంబాలకు మేలు జరుగుతుందని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు. హైదరాబాద్ లో సిఎం రేవంత్ రెడ్డి మహాలక్ష్మి, చేయూత పథకాలకు ప్రారంభించిన అనంతరం రాజన్న సిరిసిల్ల జిల్లాలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యానికి నిర్దేశించిన మహాలక్ష్మి పథకాన్ని సిరిసిల్లలో డా.బి ఆర్ అంబేద్కర్ కూడలి లో, ఆరోగ్యశ్రీ పరిమితిని రూ. 10 లక్షలకు పెంచే చేయూత పథకాన్ని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి లో శనివారం కలెక్టర్ అనురాగ్ జయంతి లాంఛనంగా ప్రారంభించారు. మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కోసం జీరో చార్జీ టికెట్ను , ఆరోగ్య శ్రీ లోగో, పోస్టర్ను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని రాజీవ్ ఆరోగ్యశ్రీ ఎంపానల్డ్ ఆసుపత్రుల్లో రాజీవ్ ఆరోగ్యశ్రీ వైద్య సహాయం పరిమితి పెంపు అమలులోకి వస్తుందన్నారు. ఆరోగ్యశ్రీ కింద ఒక ఫ్యామిలీకి రూ.10 లక్షల వరకు వైద్య సహాయం అందించడానికి ప్రభుత్వం తీసుకున్న ఇంపార్టెంట్ స్టెప్ తో ఆరోగ్యశ్రీ ఎంపానల్డ్ ఆసుపత్రుల్లో రూ.10 లక్షల వరకు చికిత్సలు ఉచితంగా లభిస్తాయని చెప్పారు. ఈ రోజు సంతోషకరమైన రోజని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ పథకం కింద రాజన్న సిరిసిల్ల జిల్లాలోని 1,73,974 పేద కుటుంబాలకు లబ్ధి చేకూరనుందన్నారు. మహిళలకు పల్లె వెలుగు , ఎక్స్ప్రెస్ ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణ సౌకర్యానికి నిర్దేశించిన మహాలక్ష్మి పథకం మంచి పథకమని ... మహిళా సాధికారిత దోహదం



చేస్తుందన్నారు. ముఖ్యంగా పేద మహిళలకు ప్రయాణ ఆర్థిక భారం తగ్గుతుందన్నారు.

అనంతరం జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి మహిళా ప్రయాణికులతో కలిసి ఆర్టీసీ బస్సులో అంబేద్కర్ కూడలి నుండి రగుడు వరకు బస్సులో ప్రయాణించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళా చక్రపాణి , జిల్లా రవాణా అధికారి కొండల్ రావు, జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ ఏ సుమన్ మోహన్ రావు , జిల్లా ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ మురళీధర్ రావు , జిల్లా ఆస్పత్రి ఆర్ఎంవో సిహెచ్ సంతోష్ , జిల్లా ఆరోగ్యశ్రీ టీం లీడర్ తిరుపతి, సిరిసిల్ల డిపో మేనేజర్ ఎన్.మనోహర్, ట్రాఫిక్ ఇంచార్జి ఎల్.సారయ్య, మెకానికల్ ఇంచార్జి ఎకె.ఖాన్ , ప్రోగ్రాం ఆఫీసర్స్, డాక్టర్స్ , పారామెడికల్ సిబ్బంది, నర్సింగ్ స్టూడెంట్స్ , ఆర్టీసీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**మహాలక్ష్మి పథకం నిబంధనలివే..**

మహిళలు బస్సుల్లో ఉచితంగా ప్రయాణించాలంటే..

1) తెలంగాణకు చెందిన మహిళ అయి ఉండాలి. స్థానికత ధ్రువీకరణ కోసం గుర్తింపు కార్డులు ఆధార్, ఓటరు కార్డు, డ్రైవింగ్ లైసెన్స్ వంటి కార్డులు ప్రయాణ సమయంలో కండక్టర్లకు చూపించాలి.

2) అన్ని వయసుల మహిళలు, ట్రాన్స్ జెండర్లు ఈ సదుపాయం వాడుకోవచ్చు.

3) తెలంగాణ సరిహద్దు లోపల ఎక్కడైనా ఉచితంగా ప్రయాణించొచ్చు.

4) పల్లె వెలుగు, ఎక్స్ప్రెస్ బస్సులతో పాటు, హైదరాబాద్లో నడిచే సిటీ ఆర్డినరీ, మెట్రో ఎక్స్ప్రెస్ బస్సుల్లో ఉచితంగా ప్రయాణించొచ్చు.

5) బయటి రాష్ట్రాలకు వెళ్లే పల్లె వెలుగు, ఎక్స్ప్రెస్ బస్సుల్లో తెలంగాణ సరిహద్దు వరకే ఉచితంగా వెళ్లగలరు, తరువాత టికెట్ కొనాలి.

6) ప్రయాణంలో కిలోమీటర్ల పరిధిపై ఎలాంటి పరిమితులు లేవు.

7) ప్రయాణించే ప్రతీ మహిళకు 'జీరో టికెట్' ఇస్తారు.

8) మహిళలు ప్రయాణించిన దూరాన్ని బట్టి ఆ మొత్తం ఛార్జీని ప్రభుత్వం టీఎస్ఆర్టీసీకి చెల్లిస్తుంది.

ఈ పథకం కింద మహిళలకు త్వరలో ప్రభుత్వం 'మహాలక్ష్మి స్మార్ట్ కార్డ్' అందించనుంది.

# బాల్య స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సహాయం

జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) డిసెంబర్ 9:

రఘునాథపల్లి మండలంలో ని బానాజీపేట గ్రామానికి చెందిన కూటిగంటి బాబు గౌడ్ ఇటీవల మృతి చెందగా అతని పదవ తరగతి తోటి మిత్రులు రూ.30వేలు ఆర్థిక సహాయాన్ని శనివారం అందించారు. బాబుకు ఒక కూతురు. కుమారుడు ఉండగా బాబు నిరుపేద కుటుంబానికి చెందిన వాడు. కాగా హైదరాబాద్ లో వలస వెళ్లి ఆటో నడుపుకుంటూ కుటుంబాన్ని పోషించుకునే వాడు.కొద్ది నెలల క్రితం కిడ్నీ చెడిపోగా నవంబర్ 30న చనిపోయాడు. అతనితో పదవ తరగతి వరకూ చదువుకున్న జిల్లా పరిషత్ హైస్కూల్ రఘునాథపల్లి 2000-01 బ్యాచ్ మిత్రులు అతని కుటుంబానికి ముప్పై వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈకార్యక్రమంలో అతని బ్యాచ్ మిత్రులు దొమ్మాట మధు, ఎండీ అజ్మాద్, రామగుండం శ్రీనివాస్, ఎండీ అక్రమ్, దుబ్బాక సతీష్ తదితర మిత్రులు పాల్గొన్నారు.





# ఘనంగా సోనియా గాంధీ 77వ జన్మదిన వేడుకలు..

రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/డిసెంబర్-09(అక్షరం న్యూస్)

సోనియాగాంధీ 77 వ జన్మదిన వేడుకలను ముస్తా బాద్ కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా నిర్వహించాయి. స్థానిక రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద కార్యకర్తలు, నేతల సమక్షంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు యెల్ల బాల్ రెడ్డి ఆధ్వర్యంలో కేక్ను కట్ చేశారు.ఈ కార్యక్రమం కు ముఖ్య అతిథిగా జిల్లా కాంగ్రెస్ ఇంచార్జి కేకే మహేందర్ రెడ్డి,గడ్డం నర్సయ్య కనమేని చక్ర దర్ రెడ్డి లు హాజరయ్యారు.అనంతరం చక్రధర్ రెడ్డి మాట్లాడుతూ సోనియా గాంధీ నిర్ణయంతోనే తెలంగాణ ప్రజల ఆరు దశాబ్దాల కల నెరవేరిందని పేర్కొన్నారు ఆరు గ్యారంటీల హామీల్లో రెండిటిని సోనియాగాంధీ పుట్టినరోజు నుంచి ప్రారంభించడం సంతోషకరమన్నారు సోనియా గాంధీ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు గజ్జెల రాజు కనమేని చక్ర దర్ రెడ్డి గడ్డం నర్సయ్య, ఎంపీటీసీ గుండెల్లి శ్రీనివాస్,బుర్ర రాములు గౌడ్, పెద్ది గారి శ్రీనివాస్,కొండం రాజీ రెడ్డి,ఒరుగంటి తిరుపతి, ఎల్లగౌడ్, మిర్యాల్ కార్ శ్రీనివాస్ నిమ్మల రవి,కరెడ్ల కొండల్ రెడ్డి,విజయ్ రెడ్డి.మోహన్ రెడ్డి,దేవిరెడ్డి తదితరులు పాల్గొన్నారు



## పరామర్శ...

రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్/డిసెంబర్-09(అక్షరం న్యూస్) ముస్తాబాద్ మండల కేంద్రానికి చెందిన రచమడుగు వెంకటేశ్వర్ రావు,(ఎస్ ఎస్ కేబుల్ మా టీవీ)మాజీ బీ ఆర్ ఎస్ పార్టీ ముస్తాబాద్ పట్టణ అధ్యక్షులు రచమడుగు సంతోష్ రావు ల తండ్రి రచమడుగు కిషన్ రావు గత 2 రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందడంతో వారీ కుటుంబ సభ్యులను రాజన్న సిరిసిల్ల బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తోట అగయ్య పరామర్శించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి ని తెలిపారు వీరి వెంట ముస్తాబాద్ మండల రైతు బంధు అధ్యక్షులు కల్వకుంట్ల గోపాల్ రావు , మండల బీ ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు సురేందర్ రావు ,మాజీ ఉమ్మడి జిల్లా కో అప్షన్ మెంబర్ ఎం డి సర్వర్ పాషా ,మాజీ కోఆప్షన్ మెంబర్ అన్వర్ ,అల్లం లక్ష్మణ్,నరాయనోజు సతీష్ ఎద్దండి మహేందర్ రెడ్డి ,వేణు రావు తదితరులు పాల్గొన్నారు



# ప్రమాదవశాత్తు గాయపడిన చిన్న దేవన్నకు ఆర్థిక సహాయం

- **చిన్న దేవన్నకు సోషల్ రెస్పాన్స్ బులిటి సంస్థ చేయూత**
- **మానవత్వమే మా కులం మానవసేవయే మతం**
- **ఆపదలో ఉన్న వారికి చేయూత ఇవ్వడమే మా ప్రధాన లక్ష్యం**
- **సోషల్ రెస్పాన్స్ బులిటి సంస్థ**

జోగులాంబ గద్వాల జిల్లాగద్వాల జిల్లా/అయిజ మండలం/డిసెంబర్09 /అక్షరం న్యూస్:-మండల పరిధిలో ప్రమాదవశాత్తు గాయపడిన చిన్న దేవన్నకు ఆర్థిక సహాయం చిన్న దేవన్నకు సోషల్ రెస్పాన్స్ బులిటి సంస్థ చేయూత. మానవత్వమే మా కులం మానవసేవయే మతం ఆపదలో ఉన్న వారికి చేయూత ఇవ్వడమే మా ప్రధాన లక్ష్యం సోషల్ రెస్పాన్స్ బులిటి సంస్థజోగులాంబ గద్వాల జిల్లా. ఈ సమాజంలో ఇంట్లో ఉన్నవారుకాని ఇంటిప్రక్కన ఉన్న వారుకాని ఆపదలో వున్నప్పుడు కనీసం కొంతైనా అండగా నిలబడటానికి వెనుకాడుతున్న ఈ సమాజంలో అలాంటిది తమ కుటుంబాలకు,బంధుత్వాలకు చేయుతగా అండగా నిలుస్తూనే. సమాజంలో ఎంతోమంది నిస్సహాయ బాధిత కుటుంబాలు కూడా పేదరికంలో ఉంటూ కుటుంబాలకు భారమవుతూ ఆర్థిక స్థిగతులతో కొట్టుమిట్టాడుతున్న కొన్ని కుటుంబాలకు మనకున్నంతలో కొంతైనా అండగా నిలబడాలన్న గొప్ప ఉద్దేశంతో. ఇటిక్యాల మండలం,చాగపురం గ్రామానికి చెందిన చిన్న దేవన్న ప్రమాదవశాత్తు బైక్ పై నుండి క్రిందపడిపోయి తన భుజంలోని ఎముక విరిగిపోవడంతో ధీనాస్తితిలో ఉన్న చిన్న దేవన్న కుటుంబ ఆర్థిక పరిస్థితి గద్వాల సోషల్ రెస్పాన్స్ బులిటి సంస్థకు తెలియడంతో వెంటనే స్పందించిన సంస్థ సభ్యులు శనివారం చాగపురం గ్రామంలోని చిన్న దేవన్న ఇంటిదగ్గరికి చేరుకొని ఆస్పత్రి ఖర్చుల నిమిత్తం ?.40000 వేల రూపాయలను అందించారు.

ఈ సందర్భంగా నిస్సహాయ స్థితిలో ఉన్న చిన్న దేవన్న మాట్లాడుతూ రెక్కాడితే కానీ డొక్కారని పరిస్థితులలో నా ఆరోగ్యం మెరుగుపడుటకై గొప్ప మనసుతో నలభై వేల రూపాయలను ఆర్థిక సహాయం అందించిన గద్వాల జిల్లా సోషల్ రెస్పాన్స్ బులిటి సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు అని అన్నారు. ఈ కార్యక్రమంలో గద్వాల జిల్లా సోషల్ రెస్పాన్స్ బులిటి సంస్థ సభ్యులు మల్లేష్,నాగేష్,మురళి,రామన్న,అశోక్,వీరన్న,ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు అయిజ అంజనేయులు మాదిగ పాల్గొన్నారు.

## ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

### తెలంగాణ ఇచ్చిన దేవత సోనియా

**మండల అధ్యక్షుడు హమీద్**



రాజన్న సిరిసిల్ల/గంభరావుపేట/డిసెంబర్9(అక్షర న్యూస్)

గంభీరావుపేట మండల కేంద్రంలో మండల అధ్యక్షుడు హమీద్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ అగ్రనేత సోనియాగాంధీ జన్మదిన వేడుకలు తెలంగాణ స్తుపం వద్ద కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి సారాధ్యంలో.రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందనరు పార్టీ ఎన్నికలో చెప్పిన ఆరోగ్యారంటీల్లో రెండు గ్యారంటీలు సోనియాగాంధీ జన్మదినం సందర్భంగా అమలు చేసుకోవడం జరిగిందన్నారు మునుముందు.అన్ని గ్యారెంటి లు అమరవుతాయని కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టిన ప్రజలకు ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో.పట్టణ అధ్యక్షులు పాపా గారి రాజు, ఎంపీటీసీ పరశురాములు, జంగం రాజు,ప్రభాకర్ నరసింహులు,నుస్రత్,వివిధ గ్రామ శాఖ అధ్యక్షులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

**60 ఏళ్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన మహనీయురాలు సోనియా గాంధీ**



గద్వాల్ జిల్లా/అయిజ మండలం/డిసెంబర్09/అక్షరం న్యూస్:-మండల పరిధిలో అయిజ మండల కొత్త బస్టాండ్ ప్రాగణంలో మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు అయిజ పార్టీ కార్యాలయంలో, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు గర్భిణీ స్త్రీలకు పాలు బెడ్స్ పళ్ళు పంపిణీ చేసి సోనియాగాంధీ జన్మదిన వేడుకలు టపాకాయ ఘనంగా నిర్వహించారు. 60 ఏళ్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన మహనీయురాలు సోనియా గాంధీ అని టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాస్టర్ మధుకుమార్ పేర్కొన్నారు. అనంతరం ఏఐసీసీ కార్యదర్శి, మాజీ శాసనసభ్యులు డాక్టర్ ఎస్ఏ సంపత్ కుమార్ ఆదేశాల మేరకు అయిజ పట్టణంలో టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాస్టర్ మధుకుమార్ అధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియా గాంధీ జన్మదినం సందర్భంగా పట్టణంలోని కొత్త బస్ స్టాండ్ కూడలిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సోనియా గాంధీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేసి,బాణాసంచా పేల్చి,స్వీట్స్ పంచి సోనియమ్మకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు మాస్టర్ మధుకుమార్ మాట్లాడుతూ దేశంలో ప్రధాని గా అవకాశం వచ్చిన త్యాగం చేసిన గొప్ప నాయకురాలు సోనియా గాంధీ అని,60 ఏళ్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన మహనీయురాలు సోనియా గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే మహాలక్ష్మి పథకం క్రింద మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,నిరుపేదలకు 10 లక్షల ఆరోగ్య శ్రీ పథకం ప్రారంభించడం ప్రజల మనసులో గుర్తుండిపోతుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా,పట్టణకాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సోనియమ్మ ఆశీస్సులతో రాష్ట్రంలో సుపరిపాలన..

**ఐ.ఎన్.టి.యు.సి ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ఘనంగా సోనియాగాంధీ జన్మదిన వేడుకలు..**




ఖమ్మం /తల్లాడ డిసెంబర్ 9 (అక్షరంన్యూస్)

సోనియమ్మ ఆశీస్సులతో ముఖ్యమంత్రి ఎనముల రేవంత్ రెడ్డి ద్వారానే రాష్ట్రంలో సుపరిపాలన సాధ్యం అవుతుందని ఐ.ఎన్.టి.యు.సి ఆటో యూనియన్ నాయకులు జంగిపల్లి ప్రసాద్ అన్నారు. ఖమ్మం జిల్లా ఐఎన్టీయూసీ ఆటో యూనియన్ నాయకులు శనివారం సోనియా గాంధీ పుట్టినరోజు వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా బొల్లిని నాగరాజ్ యాదవ్, బొడ్డు సైదులు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున ఆటో డ్రైవర్లు పాల్గొనడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కార్పొరేటర్ కమర్తవు మురళి, ముక్తార్ పాల్గొని సోనియా గాంధీ జన్మదిన వేడుక సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ ఖమ్మం పట్టణ కార్యదర్శి విప్లవ ఆటో కార్మికులు ప్రవీణ్ ఉపేందర్, నరసింహారావు, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున జయప్రదం చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరున ప్రియతమ నేత మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, మరో ప్రియతమ నేత, మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరావు తరపున ఆటో యూనియన్ తరపున ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా మంత్రి పదవులు స్వీకరించిన తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు.




## అతివల సంబరాలు

**ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం**

హనుమకొండ/భీమదేవరపల్లి/డిసెంబర్ 9 (అక్షరం న్యూస్):

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో భాగంగా ఆరు గ్యారంటీలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యానికి శ్రీకారం చుట్టారు. కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టిన రెండు రోజుల్లోనే మహాలక్ష్మి పథకాన్ని సీఎం రేవంత్ రెడ్డి శనివారం అసెంబ్లీ వేదికగా వెల్లడించారు. భీమదేవరపల్లి మండలం ముల్కనూరు గ్రామంలో మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కోసం జీరో టికెట్ ను మండల మహిళా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మహిళ కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు చిదురాల స్వరూప మాట్లాడుతూ గత ప్రభుత్వంలో మహిళలకు ఎలాంటి పథకాలు అమలు చేయలేదని,కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన రెండు రోజులకే మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం పథకం ప్రారంభించడం ఎంతో సంతోషకరమని స్పష్టం చేశారు. అనంతరం మహిళా కాంగ్రెస్ నాయకులు ముల్కనూర్ నుండి భీమదేవరపల్లి స్టేజ్ వరకు బస్సులో ఉచితంగా ప్రయాణం చేశారు. ఈ కార్యక్రమంలో చిదురాల విజయ రెడ్డి, గోపగాని రాణి, కలకుంట అమలా రెడ్డి, మామిడాల విజయ, వల్లపు తిరుమల, కనవేన దివ్య, పెద్ద బోయిన వసంత తదితరులు పాల్గొన్నారు.





## అమ్మ సోనియమ్మ 77 వ జన్మదిన వేడుకలు

- **టిపిసిసి ఆర్గనైజింగ్ సెక్రటరీ చల్ల నారాయణరెడ్డి**
- **కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వజ్జ సారయ్య**

మహబూబాబాద్ /కొత్తగూడ /డిసెంబర్ 09/అక్షరం న్యూస్ :- మహబూబాబాద్ జిల్లా కొత్త గూడ మండల కేంద్రంలో నీ అంబేద్కర్ సెంటర్ లో అమ్మ సోనియమ్మ 77 వ పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి బాణ సంచా కాల్చి సంబరాలు చేసు కున్న కొత్తగూడ మండల కాంగ్రె స్ పార్టీ నాయకులు,సోనియా గాంధీ 77 వ పుట్టిన రోజు సందర్భంగా తెలంగాణ రాష్ట్రం లో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఆరు పథకాల్లో ఆరు గ్యారెంటీల్లో రెండు గ్యారెంటీల ను అమలు పరుస్తున్న సంద ర్భంగా సంబరాలు చేసుకు న్నారు,మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,ఆరోగ్యశ్రీలో పది లక్షల పెంపుపై హర్షం వ్యక్తం చేశారు,ఈ సందర్భంగా టీపీసీసీ నాయకులు చల్లా నారాయణ రెడ్డి,కొత్తగూడ మండలం పార్టీ అధ్యక్షులు వజ్జ సారయ్య, లు మాట్లాడు తూ తెలంగాణ ఇచ్చిన అమ్మ సోనియమ్మ ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీల అమలులో భాగంగా తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, సోనియాగాంధీ పుట్టిన రోజు సందర్భంగా రెండు పతకాలను అమలు చేయడం అద్భుతమని అన్నారు, ఈ కార్యక్రమం లొ జడ్పీటీసీ పులుసం పుష్పలత శ్రీనివాస్,ఎంపీపీ మాలోత్ విజయ రూప్సింగ్ , వైస్ ఎంపిపి కాడబోయిన జంపయ్య, సుంక ర బొయిన మొగిలి, జిల్లా నాయ కులు లావణ్య వెంకన్న, జిల్లా ఎస్సి సెల్ అధ్యక్షులు పశుల గట్టయ్య ,కర్ర జనార్దన్ రెడ్డి, స్థానిక కొత్తగూడ 01 ఎంపీటీసీ సాలు కి సురేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు దితరులు పాలుగోన్నారు.

## నేడు మంత్రి పొంగులేటి జిల్లాకు రాక..

- **అమాత్య హెూదాలో తొలిసారి...**
- **డిప్యూటీ సీఎం భట్టి, మరో మంత్రి తుమ్మలతో కలిసి పర్యటన..**

ఖమ్మం/తల్లాడ డిసెంబర్ 9 (అక్షరంన్యూస్)



ఖమ్మం: రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఆదివారం ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పర్యటించనున్నారు. మంత్రి హెూదాలో తొలిసారి ఉమ్మడి జిల్లా పర్యటనకు వస్తున్నారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో కలిసి రానున్నారు. జిల్లా సరిహద్దు కూసుమంచి మండలం నాయకన్ గూడెం వద్ద ఉదయం తొమ్మిది గంటలకు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పొంగులేటి అభిమానులు అధిక సంఖ్యలో తరలివచ్చి ఘన స్వాగతం పలికేందుకు ఏర్పాట్లు చేశారు. ఈ ముగ్గురితో పాటు ఉభయజిల్లాల కాంగ్రెస్ ఎంఎల్ఏలు కూడా వెంట ఉండనున్నారు. ఈ సందర్భంగా ఖమ్మం, కొత్తగూడెం, భద్రాచలం నియోజక వర్గాల్లో వీరి పర్యటన కొనసాగుతుంది. ఈ పర్యటనను విజయవంతం చేయాలని పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి ఓ ప్రకటనలో కాంగ్రెస్ పార్టీ నాయకులను, కార్యకర్తలను, అభిమానులను కోరారు.

## సోనియా గాంధీ పుట్టినరోజు వేడుకలు....



భద్రాద్రికొత్తగూడెం, పినపాక, డిసెంబర్ 09(అక్షరంన్యూస్):అగ్రనాయకురాలు సోనియాగాంధీ జన్మదినం రోజే గతంలో తెలంగాణ ప్రకటన వచ్చిందని , తెలంగాణ ఇచ్చిన దేవత సోనియా గాంధీ అని కాంగ్రెస్ మండల అధ్యక్షులు రామనాథం అన్నారు. పినపాక మండలం ఈ బయ్యారం క్రాస్ రోడ్డు లో గల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు ప్రజా ప్రతినిధులు నడుమ సోనియాగాంధీ జన్మదినం వేడుకలు ఘనంగా నిర్వహించారు . కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కొరస ఆనంద్ ఈ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ ఇచ్చిన మాట ప్రకారం సోనియా గాంధీ తెలంగాణ ఇచ్చారని చెప్పారు. సోనియా గాంధీ 78వ పుట్టిన రోజు వేడుకలను మండల కార్యాలయం తో పాటు జానంపేట, దుగినే పల్లి, పినపాక, తో పాటు పలు గ్రామాలలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఉడుముల లక్ష్మారెడ్డి, గంగిరెడ్డి వెంకటరెడ్డి, గట్ల శ్రీనివాస్ రెడ్డిలు మాట్లాడుతూ లక్షలాది మంది తెలంగాణ బిడ్డలకు నేనున్న అంటూ భరోసా ఇచ్చిన దేవత సోనియా అని కొనియాడారు. తెలంగాణలో ప్రజాప్రభుత్వం ఏర్పాటైందని, కాంగ్రెస్ ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తోందన్నారు.మార్పు కోసం రాష్ట్ర ప్రజలు అద్భుత తీర్పు ఇచ్చారనన్నారు. కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు రాధా, సోషల్ మీడియా ఇన్చార్జ్ అచ్చ నవీన్, భూపాలపట్నం సర్పంచ్ కృష్ణంరాజు, పొట్లపల్లి సర్పంచ్ కళ్యాణి, ప్రజా ప్రతినిధులు, పొంగులేటి అభిమాని, కాంగ్రెస్ నాయకులు ఉడుముల రవి, గంగిరెడ్డి శ్రీనివాసరెడ్డి, చందర్రావు, ఎట్టి సర్వేశ్, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర అసెంబ్లీలో చెన్నూరు ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేసిన వివేక్

- **సోనియాగాంధీ జన్మదినంతో ఆర్కేపిలో ఆమె చిత్రపటానికి పాలాభిషేకం**
- **కేక్ కట్ చేసి,పండ్లు పంపిణీ చేసిన కాంగ్రెస్ నాయకులు**













మంచిర్యాలబ్యూరో,డిసెంబరు9, (అక్షరం న్యూస్) : తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేయడానికి మొట్టమొదటి సారిగా అడుగు పెడుతున్నా తరుణంలో శనివారం తెలంగాణ అమరవీరులకు,స్వర్గీయ కాక వెంకటస్వామికి చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ వివేక్ వెంకటస్వామి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం తెలంగాణ అసెంబ్లీలో చెన్నూరు అసెంబ్లీ నియోజకవర్గ ఎమ్మెల్యేగా ఆరోజు గడ్డం వివేక్ వెంకటస్వామి ప్రమాణ స్వీకారం చేసారు.

**ఆర్కేపిలో ఘనంగా సోనియాగాంధీ 77వ జన్మదిన వేడుకలు**

చెన్నూరు నియోజకవర్గంలోని రామకృష్ణాపూర్ పట్టణంలో గల సూపర్ బజార్ చౌరస్తా ప్రాంతంలోని కాంగ్రెస్ పార్టీ ఆఫీసు ముందు శనివారం చేపట్టిన ప్రత్యేక కార్యక్రమంలో ఆ పార్టీ పట్టణ అధ్యక్షులు పల్లెరాజు ఆధ్వర్యంలో సోనియా గాంధీ 77వ జన్మదిన వేడుకలను స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు.ఆ సందర్భంగా సోనియా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేయడంతోపాటు పాలభి షేకం సైతం చేసారు.అనంతరం కేక్ కట్ చేసి ఆ పార్టీ నాయకులు ఒకరికి ఒకరు తినిపించుకున్నారు.అనంతరం పండ్ల పంపిణీ చేసారు.ఆ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిన్నంటీ రఘునాథ్ రెడ్డి,మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గొపతి రాజయ్య,సీనియర్ నాయకులు ఎండి.అబ్దుల్ అజీజ్,శ్యామ్ గౌడ్,యాకూబ్ ఆలీ,మహంకాళి శ్రీనివాస్,పలిగిరి కనకరాజు,మెట్ట సుధాకర్,ఆకుల రాజన్న,కొట్టే రాజన్న,బత్తుల వేణు,కనకం వెంక్కటేశ్వర్లు,బుస్సా సదానందం,నక్క శ్రీనివాస్,రేశవేని మల్లేష్,బింగి శివ కిరణ్,ఎర్రబెల్లి రాజేష్,సత్యపాల్,కళ్యాణ్,మల్లేష్,కుమార్,రాజయ్య,రవి కల్పన,రాజేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమానికి తొలి అడుగు పడింది

**మహిళలను అభినందిస్తూ సిఎం రేవంత్ ట్వీట్**

హైదరాబాద్, డిసెంబర్9అక్షరంన్యూస్)

ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీల్లో ఒకటైన బస్సు ఉచిత ప్రయాణం 'మహాలక్ష్మి' పథకాన్ని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం బస్సులో ప్రయాణించారు. ప్రయాణికులకు పాసులను పంపిణీ చేశారు. తెలంగాణ ఆడబిడ్డలకు ట్విట్టర్ వేదికగా సీఎం రేవంత్ రెడ్డి అభినందనలు తెలిపారు. సంక్షేమానికి మొదటి అడుగు వేశామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ట్వీట్ చేశారు. తెలంగాణ మహాలక్ష్ములకు సీఎం రేవంత్ రెడ్డి అభినందనలు తెలిపారు. సోనియమ్మ ఇచ్చిన మాట ప్రకారం అన్న కార్యాచరణ మొదలైందని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. తెలంగాణ ఆడబిడ్డ మొహాల్లో ఆనందం చూడడమే ఇందిరమ్మ పాలన లక్ష్యమని రేవంత్ రెడ్డి అన్నారు. నేడు ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రారంభించిందని సీఎం రేవంత్ రెడ్డి ట్వీట్ చేశారు.

## సాదాసీదాగా చివరి సర్వసభ్య సమావేశం





హనుమకొండ/భీమదేవరపల్లి/డిసెంబర్ 9 (అక్షరం న్యూస్):

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ జక్కుల అనిత అధ్యక్షతన శనివారం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. వివిధ శాఖల మండల స్థాయి అధికారులు ప్రగతి నివేదికలను చదివి వినిపించారు. ఈ సందర్భంగా సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షుడు రాజిరెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లో సర్పంచులు చేసిన అభివృద్ధి పనుల బిల్లులు పెండింగ్ లో ఉన్నాయని, తమ పదవీకాలం పూర్తి కావస్తుండడంతో పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని స్పష్టం చేశారు. గ్రామాల్లో అప్పులు తెచ్చి అభివృద్ధి పనులు చేశామని,ఉన్నత అధికారుల సహకారంతో వెంటనే పెండింగ్ బిల్లులను విడుదల చేసే విధంగా చొరవ తీసుకోవాలన్నారు. సర్పంచ్ ల ఫోరం తరపున డిసెంబర్, జనవరి నెలల కరెంట్ బిల్లు చెల్లింపులు ఆపేలా చూడాలని, పెండింగ్ బిల్లులు విడుదల చేసేదాకా కరెంటు బిల్లులు కట్టేది లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం కో ఆప్షన్ నెంబర్ షర్ఫుద్దీన్ మాట్లాడుతూ భీమదేవరపల్లి గ్రామపంచాయతీ కార్యాలయం నుండి మండల కార్యాలయాల వరకు రోడ్డు అధ్వానంగా మారిందని పలుమార్లు సమావేశాల్లో లేవనెత్తిన ఆర్ అండ్ బి అధికారులు పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ఆర్ అండ్ బి అధికారులు స్పందించి రోడ్డు నిర్మాణానికి ప్రపోజల్స్ పంపామని తెలిపారు. సమావేశాన్ని ఉద్దేశించి ఎంపీపీ జక్కుల అనిత మాట్లాడుతూ అధికారంతో సంబంధం లేదని మనం చేసిన పనులే ప్రజలు మనల్ని గుర్తు పెట్టుకునేలా చేస్తుందని పేర్కొన్నారు. జిల్లాలోనే మండలాన్ని మొదటి స్థానంలో నిలిపిన అధికారులకు, ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి వంగ రవీందర్, ఎంపీడీవో భాస్కర్, ఎంపిఓ నాగరాజు, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ రాజమల్లారెడ్డి వివిధ శాఖల అధికారులు, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

## వైరాలో సోనియా గాంధీ జన్మదిన వేడుకలు..





ఖమ్మం/ వైరా డిసెంబర్ 9 (అక్షరంన్యూస్)

వైరాలో స్థానిక కాంగ్రెస్ కార్యాలయం నందు యూపీఏ మాజీ చైర్మన్, మాజీ ఏఐసిసి అధ్యక్షురాలు. శ్రీమతి సోనియా గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. టీపీసీసీ కార్యదర్శి కట్ల రంగారావు, రాష్ట్ర మాజీ మార్కెడ్ వైస్ చైర్మన్ బొర్రా. రాజశేఖర్, వైరా మున్సిపల్ చైర్మన్ సూతకాని జయపాల్, లు పాల్గొని సోనియా జన్మదిన కేకును కట్ చేసి కార్యకర్తలకు స్వీట్లు పంపిణీ చేయడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ శ్రీమతి సోనియా గాంధీ దయ వల్లే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని, తెలంగాణప్రజల ఆకాంక్షను శ్రీమతి సోనియా గాంధీ అర్థం చేసుకొని ప్రత్యేక రాష్ట్రాన్ని ఏర్పాటు చేశారని, సోనియా గాంధీ కుటుంబం త్యాగాల కుటుంబమని, శ్రీమతి సోనియా గాంధీ ఆయురారోగ్య ఐశ్వర్యాలతో సుఖంగా ఉండాలని పేర్కొన్నారు. ఈ జన్మదినం వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు కట్ల సంతోష్, మిట్టపల్లి నాగేశ్వరరావు, రేచర్ల నాగేశ్వరరావు, పణితి సైదులు, నంద్రు నాగరాజు,వెంపటి రంగారావు, సూర్యదేవర శ్రీధర్,గుడిమళ్ల రత్తయ్య,గుత్తికొండ వీరబాబు, తేజావత్ రామకృష్ణ, కర్నాటి హనుమంతరావు, ఐలూరు మోహన్ రెడ్డి, రేచర్ల పుల్లయ్య, రేచర్ల సత్యం, కంభంపాటి సత్యనారాయణ, కొమర్నేని కిరణ్, బొర్రా గోవిందరావు, జాలాద్రి రామకృష్ణ, కట్ల. శ్రీకాంత్, కన్నెగంటి హుస్సేన్, గుగులోతు లక్ష్మీబాయి, కట్ల సాయికిరణ్, తదితరులు సోనియాగాంధీ జన్మదిన వేడుకల్లో పాల్గొన్నారు.

# అభివృద్ధి చెందిన దేశంగా భారత్

- ప్రజలందరి సహకారంతో సాధించాలన్న లక్ష్యం
- ప్రజావసరాలు తీర్చే దిశగా పథకాల అమలుకు కృషి
- ప్రధానమంత్రి మోడీ సంకల్పం ఇదే
- కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్విని వైష్ణవ్




**విజయనగరం, డిసెంబర్9** (అక్షరం న్యూస్):

దేశ ప్రజలందరి సహకారంతో భారత్‌ను 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దాలన్న సంకల్పంతోనే దేశ ప్రధానమంత్రి నరేంద్రమోడి పనిచేస్తున్నారని కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ చెప్పారు. దేశంలోని ప్రతి వ్యక్తిలో, ప్రతి గ్రామంలో ప్రతి కుటుంబంలో కొత్త ఉత్సాహం తీసుకురావడం ద్వారా అభివృద్ధి చెందిన దేశంగా తీసుకురావడమే ముఖ్య ఉద్దేశ్యమన్నారు. అందరి తోడుతో అందరి అభివృద్ధి సాధిస్తూ అందరి విశ్వాసం(సబ్ కా సాత్, సబ్ కా వికాస్, సబ్ కా విశ్వాస్) పొందాలన్నది ప్రధానమంత్రి మోడి గారి ముఖ్య ఉద్దేశ్యమని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ సహాయంతో ప్రజలకు అందజేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలపై ప్రజల్లో అవగాహన కల్పించడంతోపాటు వాటిని అర్హులైన వారికి నూరుశాతం అందించే లక్ష్యంతో చేపట్టిన వికసిత్ భారత సంకల్ప యాత్రలో భాగంగా విజయనగరం జిల్లా వేపాడ మండలం వీలుపర్తిలో శనివారం జరిగిన కార్యక్రమంలో కేంద్ర రైల్వేమంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్రమోడి ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టిన అనంతరం గత తొమ్మిదిన్నరేళ్ల కాలంలో దేశంలో ప్రతి కుటుంబానికి ఏదో ఒక ప్రయోజనం చేకూరిందన్నారు.పట్టణ ప్రాంతాలలో మాత్రమే వుండే ఇంటింటికీ కొళాయిల ద్వారా నీటి సరఫరాను, గ్రామీణ ప్రాంతాల్లోనూ అందించడమనేది ఎవరూ ఎన్నడూ ఊహించలేదని, దీనిని ప్రధానమంత్రి సాధ్యంచేసి చూపించారని పేర్కొన్నారు. కోవిడ్ సమయంలో రెండు విడతలుగా ప్రతి వ్యక్తికి ఇచ్చిన వ్యాక్సిన్ ఎందరికో ఆరోగ్య సంరక్షణ కలిగించిందన్నారు.గతంలో ఇంట్లో ఎవరైనా అనారోగ్యం పాలైతే ఆసుపత్రిలో చేర్పించాల్సి వస్తే ఆ ఖర్చులు ఎలా భరించాలనే ఆందోళన వుండేదిన, ఆయుష్మాన్ భారత్ కార్డు ద్వారా రూ.5 లక్షల వరకు ఆరోగ్య బీమా సౌకర్యాన్ని మోడీ ప్రభుత్వం కల్పించిందన్నారు. ప్రజల అవసరాలు తీర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా వివిధ సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని చెప్పారు.ఈ సందర్భంగా పి.ఎం.ఉజ్జ్వల యోజన గ్యాస్ పథకం ఎంతమంది అందుకున్నారని

కార్యక్రమానికి హాజరైన మహిళలను అడిగి మంత్రి తెలుసుకున్నారుకోవిడ్ సమయంలో ఎంతమంది రెండు దపాలుగా టీకాలు వేసుకున్నారని ప్రశ్నించారు. దీనికి బదులుగా అందరూ చేతులు పైకెత్తి తెలిపారురాష్ట్ర ఉపముఖ్యమంత్రి, జిల్లా ఇన్ చార్జి మంత్రి బూడి ముత్యాల నాయుడు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ సహకారంతో ఎన్నో సంక్షేమ, అభివృద్ధి పథకాలను రాష్ట్రంలో మన ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం ప్రజలకు అందజేస్తోందన్నారు. రాష్ట్రంలో వలంటీర్లు, సచివాలయ వ్యవస్థ ద్వారా అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందిస్తున్నామని చెప్పారు.జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి మాట్లాడుతూ జిల్లాలో నవంబరు 25 నుంచి వికసిత్ భారత్ సంకల్పయాత్ర నిర్వహిస్తున్నామని చెప్పారు. ఇప్పటివరకు 156 గ్రామాల్లో యీ యాత్ర పూర్తయ్యిందన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను తెలియజేయడంతోపాటు అర్హులందరికీ శతశాతం అందించేలా చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు.

రైతులు తదితర వర్గాల వారికి పలు పథకాల కింద ప్రయోజనాలను కూడా యీ కార్యక్రమం ద్వారా అందిస్తున్నామని తెలిపారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా జీవన ప్రమాణాలు పెంచేందుకు గత నాలుగున్నరేళ్లుగా ఎన్నో కార్యక్రమాలు చేపట్టాయని ఎస్.కోట ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు చెప్పారు. రాష్ట్రంలో గ్రామ స్థాయిలో ఏర్పాటైన పరిపాలన వ్యవస్థల వల్ల పథకాలను ప్రజలకు అందించడం సులువైందన్నారు.ఎస్.కోట నియోజకవర్గానికి రైల్వేమంత్రి వరాలునియోజకవర్గంలో పర్యటించిన రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ పలు వరాలు ప్రకటించారు. కొత్తవలస రైల్వేస్టేషన్ ను ప్రపంచస్థాయి రైల్వేస్టేషన్‌గా తీర్చిదిద్దుతామని ప్రకటించారు. కె.కె.లైన్‌ను డబుల్ లైన్‌గా మార్పు చేస్తున్నట్టు చెప్పారు. దీనివల్ల యీ మార్గంలో రైళ్ల రాకపోకలు పెరిగి అభివృద్ధి చెందేందుకు మరింత అవకాశం ఏర్పడుతుందన్నారు. విశాఖ - కిరండోల్ ఎక్స్‌ప్రెస్ రైలును ఎస్.కోట రైల్వే స్టేషనులో నిలిపేందుకు చర్యలు చేపడతామని కేంద్ర మంత్రి చెప్పారు. రాష్ట్రంలోని రైల్వే ప్రాజెక్టులకు కేటాయిస్తున్న నిధులను గణనీయంగా పెంచామని కేంద్ర రైల్వే మంత్రి చెప్పారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోనే రాష్ట్రంలో రైల్వేల ప్రాజెక్టుల కోసం రూ.800 బ్జడెట్ కేటాయించగా, విభజన అనంతరం ఏర్పడిన ఆంధ్రప్రదేశ్‌లో రూ.8000 కోట్లు కేటాయించడం జరిగిందన్నారు.యీ సందర్భంగా జిల్లాలోని ప్రభుత్వ శాఖలు స్టాల్స్ ఏర్పాటు చేశాయి. ఆయా స్టాళ్లను కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ సందర్శించారు. వైద్య ఆరోగ్యశాఖ స్టాల్‌ను సందర్శించి నిక్షయ్ మిత్ర కింద టి.బి.రోగులకు పౌష్టికాహారాన్ని అందజేశారు. బ్యాంకుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్‌ను సందర్శించి ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమాయోజన, పి.బి.సురక్ష బీమాయోజన, ప్రధానమంత్రి ఎంఎ÷-లాయ్‌మెంట్ గ్యారంటీ స్కీమ్ పథకాల కింద లబ్దిదారులకు చెక్కులు అందజేశారు. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్‌లో భూఆరోగ్య కార్డులు అందజేశారు. పి.ఎం. ఉజ్జ్వల యోజన కింద పలువురు లబ్దిదారులకు గ్యాస్ కనెక్షన్లు అందజేశారు. పి.ఎం.పోషణ యోజన స్టాల్‌ను సందర్శించి మహిళాశిశు సంక్షేమ శాఖ ద్వారా అంగన్‌వాడీ సిబ్బంది తయారుచేసిన బూరెలు తదితర వంట పదార్థాలను రుచి చూసి బాగున్నాయంటూ మెచ్చుకు న్నారు. వికసిత్ భారత్ స్టాల్‌ను సందర్శించిన కేంద్ర మంత్రికి సెంట్రల్ బ్యూర్ ఆఫ్ కమ్యూనికేషన్స్ అధికారి బి.తారకప్రసాద్ కేంద్ర పథకాల ప్రచార సామాగ్రి గురించి వివరించారు. ఈ సందర్భంగా వికసిత్ భారత్ క్యాలెండర్‌ను కేంద్ర రైల్వేమంత్రి, ఇతర ప్రముఖులు ఆవిష్కరించారు.యీ కార్యక్రమంలో జిల్లాపరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, రాజ్యసభ సభ్యులు జివిఎల్ నరసింహారావు, తూర్పుకోస్తా రైల్వే జనరల్ మేనేజర్, విశాఖ రైల్వే డి.ఆర్.ఎం. రాజాం ఎమ్మెల్యే కంబాల జోగులు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.కార్యక్రమంలో భాగంగా ప్రధానమంత్రి నరేంద్రమోడి దేశ రాజధాని నుంచి ఇచ్చిన సందేశాన్ని కేంద్ర మంత్రి ఇతర ప్రముఖులు, కార్యక్రమానికి హాజరైన ప్రజలు తిలకించారు.

# 7.7శాతానికి చేరువగా జిడిపి

**న్యూఢిల్లీ, డిసెంబర్9 (అక్షరంన్యూస్)**

భారతదేశ జిడిపి వృద్ధిరేటు 7.7 శాతానికి చేరువయ్యే అవకాశముందని ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు. శనివారం ఢిల్లీలో జరిగిన 'ఇన్ఫినిటీ ఫోరమ్ 2.0' సదస్సులో వీడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా ప్రధాని మోడీ ప్రసంగించారు. ఈ సందర్భంగా మోడీ మాట్లాడుతూ.. 'ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మొదటి ఆరు నెలల్లో భారత్ జిడిపి వృద్ధి రేటు 7.7కి చేరువయ్యే అవకాశం ఉంది. నేడు ప్రపంచం మొత్తం భారత్‌పైనే ఆశలు పెట్టుకుంది. ఈ ఆర్థిక వృద్ధి గత పది సంవత్సరాల్లో అమలు చేసిన ఆర్థిక సంస్కరణల ప్రతిబింబం. భారత్ నేడు ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఫిన్‌టెక్ మార్కెట్‌లలో ఒకటి. జిఐఎఫ్‌టి ఇంటర్నేషనల్ ÷నాన్షియల్ సర్వీసెస్ సెంటర్ (ఐఎఫ్ఎస్‌సి) దాని కేంద్రంగా అభివృద్ధి చెందుతోంది.' అని అన్నారు. ఇక ఈ సదస్సునుద్దేశించి ఆయన మాట్లాడుతూ.. 'గుజరాత్ ఇంటర్నేషనల్ ÷నాన్స్ టెక్ (జిఐఎఫ్‌టి) సిటీని కొత్త యుగం ప్రపంచ ఆర్థిక, సాంకేతిక సేవల ప్రపంచ నాడీ కేంద్రంగా మార్చాలని తమ ప్రభుత్వం కోరుకుంటుందని ఆయన అన్నారు. అలాగే గ్రీన్ క్రెడిట్స్ కోసం మార్కెట్ మెకానిజంను అభివృద్ధి చేయడంపై తమ ఆలోచనలను పంచుకోవాలని ఆయన నిపుణులను కోరారు. ఇదిలావుంటే ప్రధాని నరేంద్ర మోదీచరిష్మా మరో సారి ప్రపంచయవనికపై నిలిచింది. ప్రపంచంలోనే అత్యంత ప్రజాదరణ పొందిన నేతగా మోదీ మరోసారి తన పట్టు నిలుపుకున్నారు. యూఎస్ ఆధారిత కన్‌స్టలెన్సీ సంస్థ మార్నింగ్ కన్సల్ట్ డిసెంబర్ 7న విడుదల చేసిన డేటా ప్రకారం.. మోదీ 76 శాతం రేటింగ్ తో అగ్రస్థానంలో నిలిచారు. మెక్సికో అధ్యక్షుడు ఆండ్రెస్ మాన్యుయెల్ లోపెజ్ ఒబ్రాడోర్ 66 శాతం ఆమోదం రేటింగ్‌తో జాబితాలో రెండో స్థానంలో ఉన్నారు.స్విస్ కాన్ఫెడరేషన్ అధ్యక్షుడు అలైన్ బెర్సెట్ 58 శాతం ఆమోదం రేటింగ్‌తో మూడో స్థానంలో నిలిచారు. బ్రెజిల్ లులా డ సిల్వా, ఆస్ట్రేలియాకి చెందిన ఆంథోనీ అల్బనీస్ వరుసగా నాలుగు, ఐదో స్థానాల్లో ఉన్నారు. అయితే జా ప్రెసిడెంట్ జో బిడెన్ 37 శాతం ఆమోదం రేటింగ్‌తో ఎనిమిదో స్థానానికి పరిమితమయ్యారు, చెక్ రిపబ్లిక్ ప్రధాన మంత్రి పీటర్ ఫియాలా అతి తక్కువగా 16 శాతం రేటింగ్ పొందారు. బ్రిటన్ ప్రధాన మంత్రి రిషి సునక్ 25 శాతం రేటింగ్ పొందారు. అయితే నిరాకరణల రేటింగ్ విషయానికొస్తే.. మోదీని 18 శాతం ప్రజలు వద్దనుకుంటున్నారు. వారం రోజుల పాటు ఆయా దేశాల్లో స్టడీ చేసి రిపోర్ట్ విడుదల చేశామని కన్‌స్టలెన్సీ అధికారులు తెలిపారు. మోదీ అంతర్జాతీయ రేటింగ్ లో అగ్రభాగాన నిలవడంపై బీజేపీ నేతలు ఆయన నాయకత్వాన్ని కొనియా డారు. మోదీ మ్యాజిక్ అంటూ కామెంట్స్ చేస్తున్నారు. ఈ సర్వే ప్రధాని పనితీరుకు నిదర్శనం అని చెబుతున్నారు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609

## బిఆర్ఎస్ శాసనసభాపక్ష నేతగా కెసిఆర్

### ఏకగ్రీవంగా ఎన్నకున్న ఎమ్మెల్యేలు

హైదరాబాద్,డిసెంబర్9((అక్షరం న్యూస్)

బీఆర్ఎస్ ఎల్పీ నేతగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఎన్నికయ్యారు. శనివారం బీఆర్ఎస్ పీపీ నేత కేశవరావు అధ్యక్షతన జరిగిన బీఆర్ఎస్ ఎల్పీ సమావేశంలో కేసీఆర్‌ను బీఆర్ఎస్ఎల్పీ నేతగా ఎమ్మెల్యేలు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బీఆర్ఎస్ ఎల్పీ నేతగా కేసీఆర్ పేరును మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి ప్రతిపాదించగా.. మాజీ మంత్రులు కడియం శ్రీహరి, తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆమోదించారు. శాసనసభాపక్షం మిగతా కమిటీని ఎంపిక చేసే బాధ్యతను కేసీఆర్‌కు అప్పగిస్తూ సమావేశం ఏకగ్రీవంగా తీర్మానం ఆమోదించింది. కాగా... ఈ సమావేశానికి మాజీ మంత్రి కేటీఆర్ , పద్మారావు హాజరుకాలేదు. తుంటి ఎముక విరిగి యశోదా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న కేసీఆర్ వెంట కేటీఆర్ ఉండగా.. పద్మారావు దైవ దర్శనం నిమిత్తం వేరే రాష్ట్రానికి వెళ్లడంతో సమావేశానికి గైర్హాజరయ్యారు. బీఆర్ఎస్ ఎల్పీ సమావేశం ముగిసిన అనంతరం బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు అసెంబ్లీకి బయలుదేరారు.

## ప్రోటెం స్పీకర్‌గా అక్బరుద్దీన్

### రాజ్‌భవన్‌లో ప్రమాణం చేయించిన గవర్నర్

హైదరాబాద్,డిసెంబర్9(అక్షరం న్యూస్)

తెలంగాణ అసెంబ్లీ ప్రోటెం స్పీకర్‌గా అక్బరుద్దీన్ ఓవైసీ ప్రమాణ స్వీకారం చేశారు. శనివారం ఉదయం రాజ్‌భవన్‌లో అక్బరుద్దీన్‌తో గవర్నర్ తమిళసై సౌందర రాజన్ ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి, మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి, మంత్రులు, మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. మరోవైపు ఈరోజు తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ఉదయం 11 గంటలకు ప్రారంభం అయ్యాయి. కొత్త ఎమ్మెల్యేలతో ప్రోటెం స్పీకర్ అక్బరుద్దీన్ ఒవైసీ ప్రమాణ స్వీకారం చేయించనున్నారు. ఈ సారి అసెంబ్లీకి కొత్తగా 51 మంది ఎమ్మెల్యేలు ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఎన్నికైన ప్రతీ ఎమ్మెల్యే గెలిచిన పత్రం రెండు కాపీల జిరాక్స్, రెండు ఫోటోలు తేవాలని అసెంబ్లీ సెక్రెటరీ ఆదేశాలు జారీ చేశారు. అక్బరుద్దీన్ ఓవైసీ ప్రోటెం స్పీకర్‌గా ఎన్నిక వల్ల బీజేపీ అసెంబ్లీ సమావేశాలను బహిష్కరించింది. ఎమ్మెల్యేల ప్రమాణ స్వీకారం తరువాత స్పీకర్ ఎన్నిక నోటిఫకేషన్ వెలువడనుంది.

## మంత్రులకు శాఖల కేటాయింపు

### ఆర్థికశాఖ మంత్రిగా భట్టి విక్రమార్క

### రెవెన్యూ, సమాచారశాఖ మంత్రిగా పొంగులేటి

### ఐటి, శాసనసభా వ్యవహారాల మంత్రిగా శ్రీధర్ బాబు

హైదరాబాద్,డిసెంబర్9(అక్షరం న్యూస్)

ఎట్టకేలకు మంత్రులకు శాఖలను కేటాయించారు. డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్కకు ఆర్థిక శాఖను కేటాయించారు. అలాగే ఐటి, సభా వ్యయహారాలను శ్రీధర్ బాబుకు కేటాయించారు. ఢిల్లీలో కాంగ్రెస్ అధిష్టానంతో చర్చించిన సిఎం రేవంత్ కొత్తగా ప్రమాణం చేసిన 11 మంది మంత్రులకు శాఖలు కేటాయించారు. ఢిల్లీ వెళ్లి అధినాయకత్వంతో చర్చించి శాఖలు కేటాయించారు. ఆయా మంత్రులకు శాఖలు కేటాయించినట్టు రాజ్‌భవన్‌కు సందేశం సీఎం కార్యాలయం పంపించింది. సీఎం రేవంత్ రెడ్డి వద్దే హోంశాఖతోపాటు ఇతర కీలకమైన శాఖలు ఉండబోతున్నాయి. మిగతా మంత్రుల ఖాళీలు భర్తీ అయ్యేంత వరకు ఆ శాఖలు ఆయన చూస్తారు. ఆయన వద్ద మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ ,అర్బన్ డెవలప్‌మెంట్, జనరల్ అడ్మినిస్ట్రేషన్, లా అండ్ ఆర్డర్, కేటాయించని విద్య ఇతర శాఖలు కూడా ఉన్నాయి. డిప్యూటీ సీఎంగా ఉన్న మల్లు భట్టి విక్రమార్కకు కీలకమైన శాఖలు కేటాయించారు. ఆర్థిక శాఖతోపాటు విద్యుత్ శాఖ బాధ్యతలను కూడా అప్పగించారు. మిగతా మంత్రులకు కేటాయించిన శాఖలు ఇలా ఉన్నాయి. ఉత్తమ్ కుమార్ రెడ్డి – నీటిపారుదల, సీఏడీ, ఫుడ్ అండ్ సివిల్ సప్లై, దామోదర్ రాజనర్సింహా– వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ, సైన్స్ అండ్ టెక్నాలజీ, కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి– రోడ్లు భవనాల శాఖ, సినిమాటోగ్రఫీ, దుద్దిళ్ల శ్రీధర్ బాబు– ఐటీ, ఎలక్ట్రానిక్స్,కమ్యూనికేషన్స్ ఇండస్ట్రీస్, కామర్స్ లెజిస్లేటివ్ అఫైర్స్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి– రెవన్యూ, హౌసింగ్, సమాచార శాఖలను కేటాయించారు. పొన్నం ప్రభాకర్– రవాణా, బీసీ వెల్ఫేర్ శాఖ,కొండా సురేఖ– ఎన్విరాన్‌మెంట్, అటవీశాఖ, దేవాదాయ శాఖలను, అనసూయ సీతక్క – పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీశిశు సంక్షేమ శాఖలను,తుమ్మల నాగేశ్వరరావు– వ్యవసాయ శాఖ, చేనేత శాఖ, మార్కెటింగ్ కో ఆపరేషన్, జూపల్లి కృష్ణారావు– ఎక్సైజ్ శాఖ, పర్యాటక సాంస్కృతిక శాఖలను కేటాయించారు.

## ఆర్థికశాఖపై భట్టి సమీక్ష

### అధికారులతో వాస్తవ పరిస్థితులపై ఆరా



హైదరాబాద్,డిసెంబర్9అక్షరం న్యూస్)

కాంగ్రెస్ ప్రభుత్వం తన ఎన్నికల హామీలపై కసరత్తు చేస్తోంది. పథకాలకు అవసరమైన నిధులకు సంబంధించి దృష్టి సారించింది. ఈ క్రమంలో ఆర్థిక శాఖను కేటాయించిన తర్వాత తొలిసారిగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సెక్రటేరియట్‌కు వచ్చిన సందర్భంగా ఆర్థిక శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ కె రామకృష్ణారావు, సెక్రటరీ టి కె. శ్రీదేవి, జాయింట్ సెక్రటరీలు కృష్ణ భాస్కర్, కే హరిత, అడిషనల్ సెక్రటరీ ఆర్ రవి, వివిధ శాఖల ఉన్నత అధికారులు స్వాగతం పలికారు. ఆర్థిక శాఖ కార్యాలయంలో సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కీలక అంశాలపై చర్చించినట్లు తెలుస్తోంది. ప్రధానంగా రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితి , స్థితిగతులు ఆరు గ్యారెంటీ స్కీంల కోసం నిధులు సమీకరణ తదితర అంశాలపై సమీక్ష జరిపారు. తెలుస్తోంది. ఆర్థిక స్థితిపై వాస్తవాలను తెలుసుకునే ప్రయత్నంలో భట్టి ఉన్నారు.

## సిఎంవోలో నకిలీ కేటుగాడి అరెస్ట్

### పోలీసుల అదుపులో పైరవీలకు తెరలేపిన ప్రవీణ్

హైదరాబాద్,డిసెంబర్9(అక్షరం న్యూస్)

సీఎంఓ కార్యాలయంలో కేటుగాడిని పోలీసులు అరెస్టు చేశారు. తెలంగాణ ముఖ్యమంత్రి పబ్లిసిటీసెల్‌లో దొంగ ప్రోటో కాల్ ఆఫీసర్‌ని అరెస్టు చేశారు.ల్యాండ్ సెటిల్మెంట్స్, అసైన్డ్ ల్యాండ్ రీ అ సైన్డ్ చేస్తానంటూ కేటుగాడు మోసాలకు పాల్పడుతున్నాడు. పలువురికీ సీఎం ప్రోటో కాల్ నకిలీ స్టిక్కర్స్ ప్రవీణ్ సాయి ఇప్పించారు. హోం మినిస్టర్, మినిస్టర్స్ లెటర్ హెడ్స్‌తో ఉద్యోగాలు ఇప్పిస్తానంటూ కేటుగాడు మోసాలకు పాల్పడుతున్నాడు. వనస్థలిపురంలో నివాసం ఉంటున్న అత్తిలి ప్రవీణ్ సాయిగా పోలీసులు గుర్తించారు. 6 నెలల క్రితం ప్రభుత్వ పైరవీలు చేస్తూ పలువురికి శఠగోపం పెట్టినట్లు తెలుస్తోంది. ప్రవీణ్ సాయిని ఎల్బీ నగర్ ఎూక్షి పోలీసులు అరెస్ట్ చేశారు. ఇన్నోవా కార్, సెల్ ఫోన్‌ని పోలీసులు సీజ్ చేశారు. నిందితుడిపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## కాంగ్రెస్ ఎంపి బంధువుల ఇంట్లో ఐటి సోదాలు

### భారీగా నగదు పట్టివేత



న్యూఢిల్లీ,డిసెంబర్9((అక్షరం న్యూస్)

జార్ఖండ్‌కు చెందిన కాంగ్రెస్ ఎంపీ ధీరజ్ సాహూ బంధువులకు చెందిన డిస్టిలరీలపై మూడు రోజులుగా ఐటీ దాడులు కొనసాగుతున్నాయి. ఈ దాడుల్లో ఇప్పటివరకూ రూ.200 కోట్లకు పైగా లెక్కల్లో చూపని నగదు పట్టుబడింది. బుధవారం నుంచి ఒడిశా, జార్ఖండ్‌లలో ఐటీ దాడులు చేస్తున్న విషయం తెలిసిందే. శనివారం కూడా ఐటీ అధికారులు సోదాలు చేపట్టారు. ఈ సోదాల్లో రాంచీలోని ధీరజ్ సాహూకు చెందిన ఆఫీసులో మరో మూడు బ్యాగులను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. అదేవిధంగా ఒడిశాలో జరుగుతున్న దాడుల్లో మద్యం ఫ్యాక్టరీల నిర్వహణకు ఇన్‌ఛార్జ్‌గా వ్యవహరిస్తున్న బంటీ సాహూ అనే వ్యక్తి ఇంట్లో దాదాపు 19 బ్యాగుల్లో సొమ్మును ఐటీ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఈ పట్టుబడిన బ్యాగుల్లో మొత్తం రూ.20 కోట్లకుపైగానే నగదు ఉంటుందని అంచనా. ప్రస్తుతం ఒడిశాలో దాడులు జరుగుతున్నాయి. స్వాధీనం చేసుకున్న మొత్తాన్ని లెక్కపెట్టేందుకు అధికారులు మూడు డజన్ల కౌంటింగ్ మెషీన్లను వాడుతున్నారు. ఇప్పటి వరకూ దాదాపుగా రూ.300 కోట్ల మేర సొమ్మును పట్టుబడినట్లు సమాచారం. కౌంటింగ్ ప్రక్రియ ఇంకా కొనసాగుతోంది. పన్ను ఎగవేత ఆరోపణలపై ఆదాయపు పన్ను శాఖ అధికారులు మొదట డిసెంబర్ 6న డిస్టిలరీలపై దాడులు చేపట్టారు. ఆ తర్వాత బల్దియో సాహు గ్రూప్ ఆఫ్ కంపెనీల్లోనూ తనిఖీలు చేపట్టారు. అక్కడ 156 బ్యాగుల్లో నగదును స్వాధీనం చేసుకున్నారు. ఒడిశాలోని టిట్లాగఢ్, సంబల్పూర్, సుందర్‌గఢ్, భువనేశ్వర్, జార్ఖండ్‌లోని కొన్ని ప్రదేశాల్లో ఏకకాలంలో దాడులు నిర్వహించినట్లు అధికారిక వర్గాలు తెలిపాయి. రూర్కెలా, రాయగడలో కొందరు మద్యం వ్యాపారులకు సంబంధించిన ఆస్తులపై కూడా సోదాలు జరిగాయి.

## శస్త్ర చికిత్స తరువాత వాకర్ సహాయంతో నడిచిన మాజీ సిఎం కెసిఆర్

### సంపూర్ణంగా కోలుకోవడానికి 6-8 వారాల సమయం పడుతుందని వైద్యుల వెల్లడి



హైదరాబాద్,డిసెంబం్9(అక్షరం న్యూస్)

: బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు తుంటి ఎముక మార్పిడి శస్త్రచికిత్స విజయవంతమైన విషయం తెలిసిందే. ప్రస్తుతం ఆయన సోమాజిగూడలోని యశోద ఆస్పత్రిలో వైద్యుల పర్యవేక్షణలో ఉన్నారు. గాయం నుంచి క్రమంగా కోలుకుంటున్నారు. శస్త్రచికిత్స తర్వాత కేసీఆర్‌ను వైద్యులు తొలిసారి నడిపించారు. వైద్యుల సూచనల మేరకు వాకర్ సాయంతో బీఆర్ఎస్ అధినేత మెల్లగా అడుగులు వేశారు. ఇందుకు సంబంధించిన వీడియోని బీఆర్ఎస్ పార్టీ ఎక్స్ వేదికగా షేర్ చేసింది. ఇది చూసిన నెటిజన్లు, పలువురు రాజకీయ ప్రముఖులు కేసీఆర్ త్వరగా కోలుకొని ప్రజా సేవలోకి రావాలని కాంక్షిస్తున్నారు. శస్త్రచికిత్స తర్వాత కేసీఆర్ ఆరోగ్యం మెరుగుపడిందని యశోద వైద్యులు తెలిపారు. త్వరితగతిన కోలుకునేందుకు అనుకూలంగా కేసీఆర్ శరీరం సహకరిస్తోందని చెప్పారు. మానసికంగా కూడా కేసీఆర్ దృఢంగా ఉన్నారన్నారు. మరో రెండు మూడు రోజుల్లో ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ అయ్యే అవకాశం ఉందని తెలిపారు. కాగా, కేసీఆర్ ఎర్రవల్లిలోని తన నివాసంలో గురువారం రాత్రి కాలు జారిపడ్డారు. దీంతో కుటుంబసభ్యులు హుటాహుటిన ఆయనను సోమాజిగూడలోని యశోద దవాఖానకు తరలించారు. వైద్యులు సీటీ స్కాన్ సహా అనేక రకాల వైద్య పరీక్షలు నిర్వహించారు. కేసీఆర్ ఎడమ కాలి తుంటి భాగంలో ఫ్రాక్చర్ అయినట్టు గుర్తించారు. ఈ మేరకు వైద్యులు హెల్త్ బులెటిన్ విడుదల చేశారు. సాయంత్రం కేసీఆర్‌కు తుంటి ఎముక మార్పిడి శస్త్ర చికిత్స నిర్వహించారు. శస్త్ర చికిత్స అనంతరం కేసీఆర్ సంపూర్ణంగా కోలుకోవడానికి 6–8 వారాల సమయం పడుతుందని వెల్లడించారు. కేసీఆర్ ఆరోగ్య పరిస్థితి నిలకడగానే ఉన్నదని తెలిపారు.

## ప్రపంచంలో ఎక్కువ ఆదరణ పొందిన నేతలెవరంటే?



న్యూఢిల్లీ, డిసెంబర్9(అక్షరం న్యూస్)

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మరోసారి ప్రపంచంలోకెల్లా అత్యధిక ప్రజామోదం గల నేతగా నిలిచారు. దేశంలో మోదీ నాయకత్వాన్ని 76 శాతం మంది ప్రజలు సమర్థిస్తుండగా.. 18 శాతం మంది మాత్రమే వ్యతిరేకిస్తున్నట్లు ఓ సంస్థ నిర్వహించిన సర్వేలో వెల్లడైంది. యుఎస్‌కు చెందిన మార్నింగ్ కన్సల్ట్ అనే సంస్థ నిర్వహించిన ఈ సర్వేలో.. భారతదేశంలో 76 శాతం మంది ప్రజలు ప్రధాని మోదీ నాయకత్వాన్ని కోరుకుంటున్నారు. 18 శాతం మంది మాత్రం వ్యతిరేకిస్తున్నారు. మరో ఆరు శాతం మంది ఎటువంటి అభిప్రాయాన్ని వెల్లడించలేదు. ఇక మోదీ తర్వాతి స్థానంలో మెక్సికో అధ్యక్షుడు ఆండ్రెస్ మాన్యుయెల్ లోపెజ్ ఒబ్రేడర్ ఉన్నారు. ఆయన నాయకత్వాన్ని మెక్సికో ప్రజలు 66 శాతం మంది ఆమోదిస్తుండగా.. 29 శాతం మంది వ్యతిరేకిస్తున్నారు. ఆండ్రెస్ తర్వాత స్విట్జర్లాండ్ ప్రెసిడెంట్ అలైన్ బెర్సెట్ మూడో స్థానంలో నిలిచారు. ఆయన నాయకత్వాన్ని 58 శాతం ప్రజలు కోరుకుంటుండగా.. 28 శాతం మంది వ్యతిరేకిస్తున్నారు. ఈ సర్వేలో బ్రెజిల్‌కు చెందిన లులా డ సిల్వా, ఆస్ట్రేలియాకు చెందిన ఆంథోనీ అల్బనీస్ వరుసగా నాలుగు, ఐదు స్థానాల్లో నిలిచారు. ఇటలీ మాజీ ప్రధాని జార్జియా మెలోనీ ఈ సర్వేలో ఆరో స్థానంలో నిలిచారు. 41 శాతం మంది ఇటలీ వాసులు ఆమె నాయకత్వాన్ని కోరుకుంటున్నారు. బెల్జియంకు చెందిన అలెగ్జాండర్ డి క్రూ, అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ ఇద్దరూ 37 శాతం ప్రజామోదంతో 7, 8 స్థానాల్లో నిలిచారు. ఈ సర్వేలో కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడోకు 31 శాతం, బ్రిటన్ ప్రధాని రిషి సునక్‌కి 25 శాతం, ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మెక్రాన్‌కు కేవలం 24 శాతం మాత్రమే ఆమోదం లభించింది.

## తెలంగాణ అసెంబ్లీ సభ 14వ తేదీకి వాయిదా

హైదరాబాద్,డిసెంబర్9అక్షరం న్యూస్)

తెలంగాణ శాసనసభ సమావేశాలు 14వ తేదీకి వాయిదా పడ్డాయి. తొలి రోజు ఎమ్మెల్యేల ప్రమాణస్వీకార కార్యక్రమం ముగిసిన అనంతరం సభను 14వ తేదీకి వాయిదా వేస్తున్నట్లు ప్రొటెం స్పీకర్ అక్బరుద్దీన్ ఒవైసీ ప్రకటించారు. అదే రోజున స్పీకర్‌ను ఎన్నుకోనున్నారు. ఆ మరుసటి రోజు ఉభయసభలను ఉద్దేశించి గవర్నర్ తమిళిసై ప్రసంగించనున్నారు. తర్వాతి రోజు గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానాన్ని ప్రవేశపెట్టి చర్చిస్తారు. ఆ తర్వాత సభ ఎన్ని రోజులు నిర్వహించాలనేది స్పీకర్ ఎన్నిక అనంతరం జరిగే బీఏసీలో నిర్ణయించనున్నారు.

# నేడు ఖమ్మం జిల్లాకు ముగ్గురు మంత్రులు

**అమాత్యుల హోదాలో తొలిసారి రాక**

**భారీగా స్వాగత ఏర్పాట్లలో కాంగ్రెస్ నేతలు**

ఖమ్మం,డిసెంబర్9(అక్షరం న్యూస్)

అమాత్య హోదాలో తొలిసారి...– డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మరో మంత్రి తుమ్మలతో కలిసి ఖమ్మంలో పర్యటించనున్నారు. రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఆదివారం ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పర్యటించనున్నారు. మంత్రి హోదాలో తొలిసారి ఉమ్మడి జిల్లా పర్యటనకు వస్తున్నారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో కలిసి రానున్నారు. జిల్లా సరిహద్దు కూసుమంచి మండలం నాయకన్ గూడెం వద్ద కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పొంగులేటి అభిమానులు అధిక సంఖ్యలో తరలివచ్చి ఘన స్వాగతం పలికేందుకు ఏర్పాట్లు చేశారు. ఈ ముగ్గురితో పాటు ఉభయజిల్లాల కాంగ్రెస్ ఎంఎల్‌ఏలు కూడా వెంట ఉండనున్నారు. ఈ సందర్భంగా ఖమ్మం, కొత్తగూడెం, భద్రాచలం నియోజక వర్గాల్లో వీరి పర్యటన కొనసాగుతుంది. ఈ పర్యటనను విజయవంతం చేయాలని పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి ఓ ప్రకటనలో కాంగ్రెస్ పార్టీ నాయకులను, కార్యకర్తలను, అభిమానులను కోరారు.

# మాజీమంత్రి తలసాని ఓఎస్‌డి నిర్వాకం

**కీలక ఫైళ్లను ఎత్తుకెళ్లిన అధికారి**

**కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు**

హైదరాబాద్,డిసెంబర్9(అక్షరం న్యూస్)

మాసబ్‌ట్యాంక్ పశుసంవర్ధక శాఖలో కీలక ఫైళ్లు అదృశ్యం అయ్యాయి. మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ఓఎస్డీ కల్యాణ్ ఆఫీస్‌లో ఇవి మాయం అయినట్లు తెలుస్తోంది. ఓఎస్డీ కల్యాణ్, ఆపరేటర్ మోహన్ ఎలిజ, వెంకటేష్, ప్రశాంత్‌పై అధికారులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. కిటికీ గ్రిల్స్ తొలగించి ఫైళ్లు ఎత్తుకెళ్లినట్లు సీసీ కెమెరాలో దృశ్యాలు రికార్డు అయ్యాయి. కాగా కార్యాలయంలో ముఖ్యమైన ÷ల్స్ ఎత్తుకెళ్లినట్లు పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. శుక్రవారం నాడే ఇవి మాయం అయినట్లు అధికారులు గుర్తించారు. ఆఫీస్‌లో చెల్లాచెదురుగా ఫైళ్లు పడి ఉండడం అందులో ముఖ్యమైన ÷ళ్లు లేకపోవడంతో అక్కడి అధికారులు వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో సెంట్రల్ జోన్ డీసీపీ శ్రీనివాస్ బృందం రంగంలోకి దిగింది. కార్యాలయంలో ఉన్న సీసీ కెమెరాల ఆధారంగా నిందితులను పట్టుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. అయితే ఘటనాస్థలంలో డీసీపీ శ్రీనివాస్‌కి కొన్ని ఆధారాలు సేకరించినట్లు సమాచారం. ఈ ఆధారాలతో డైరెక్టర్‌ను డీసీపీ శ్రీనివాస్ ప్రశ్నించినట్లు తెలుస్తోంది. ఫైల్స్ మాయంపై ఎలాంటి సమాచారం లేదని డైరెక్టర్ తెలిపారు. ఫైల్స్ అదృశ్యంపై సమగ్ర దర్యాప్తు చేస్తున్నామని డీసీపీ శ్రీనివాస్ పేర్కొన్నారు.

# అధికారులూ అభివృద్ధికి సహకరించండి

**ఓడినా గౌరవించి పిలవండి: జగ్గారెడ్డి**

సంగారెడ్డి,డిసెంబర్9(అక్షరం న్యూస్)

విధి నిర్వహణలో అధికారులు అశ్రద్ధ, నిర్లక్ష్యం వహించొద్దని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి అన్నారు. ప్రజల ఆకాంక్షల మేరకు ప్రభుత్వం పనిచేయడంలో అధికారులు కృషి చేయాలన్నారు. ఇందుకు పూర్తి చిత్తశుద్ధితో పనిచేయాలన్నారు. శనివారం నాడు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ... ఏఐసీసీ ప్రెసిడెంట్ మల్లిఖార్జున ఖర్గే, ఏఐసీసీ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, సీఎం రేవంత్‌రెడ్డి ఎన్నికల్లో మాట ఇచ్చిన్నట్లు మహిళలకు ఉచిత బస్ పథకం అమలు చేస్తున్నాం. ఈ రోజు ఆరోగ్య శ్రీ పథకం కింద 10 లక్షలు కూడా అమల్లోకి వచ్చింది. సంగారెడ్డి నియోజకవర్గ అధికారులు నా సూచనలు ఫాలో అవ్వాలి. ఇక నుంచి సంగారెడ్డి నియోజకవర్గంలో జరిగే ప్రతి అధికారిక కార్యక్రమాలకు నా భార్య నిర్మల జగ్గారెడ్డిని పిలవాలి. గతంలో నేను ఎమ్మెల్యేగా ఉన్నప్పటికీ ప్రతిపక్షంలో ఉన్నా సమయంలో సంగారెడ్డి నియోజకవర్గంలో ఓడిపోయినా ఎమ్మెల్యేనే అన్ని ప్రభుత్వ కార్యక్రమాలకు పిలిచేవారు. కానీ నేను హుందాగా వ్యవహరించాను.. ఏమి అనలేదు అప్పుడు.. ఇప్పుడు కొన్ని పరిస్థితుల వాళ్ల నేను ఓడిపోయినా.. కానీ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. నా తరుపున ఇక నుంచి ప్రతి ప్రభుత్వ కార్యక్రమానికి నా భార్య నిర్మల హాజరవుతారు. అధికారులు అందరు నిర్మలకి సమాచారం ఇవ్వాలి. ఆమె సంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు కూడా. ఒక వర్కింగ్ ప్రెసిడెంట్‌గా, సంగారెడ్డి నియోజకవర్గ మూడుసార్లు ఎమ్మెల్యేగా చేసిన వ్యక్తిగా చెబుతున్నానని జగ్గారెడ్డి తెలిపారు.

# బైకు దొంగల పట్టివేత

రంగారెడ్డి,డిసెంబర్9(అక్షరం న్యూస్)

జిల్లాలో పోలీసుల తనిఖీల్లో బైక్ దొంగతనాలకు పాల్పడుతున్న నిందితులను పట్టుకున్నారు. జిల్లాలోని గ్రీన్ ఫార్మాసిటీ పోలీస్ స్టేషన్ పరిధిలో గల మీర్ఖాన్ పేట చౌరస్తాలో ఈ నిందితులు దొంగతనాలకు పాల్పడుతుండగా పోలీసులు చాకచక్యంగా పట్టుకున్నారు. నిందితులు బండారి శివ, ఉదయ్ కిరణ్ అనుమానాస్పందంగా తిరుగుతుండడంతో వీరిని పోలీసులు అదుపులోకి తీసుకొని విచారించారు. ఈ విచారణలో విస్తుపోయే విషయాలు వెలుగులోకి వచ్చాయి. నిందితుల దగ్గరి నుంచి మూడు ద్విచక్ర వాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకుని వారిని రిమాండ్‌కి తరలించారు.

# దక్షిణమధ్య రైల్వేకు అవార్డులు

హైదరాబాద్,డిసెంబర్9(అక్షరం న్యూస్)

దక్షిణ మధ్య రైల్వేకు అవార్డుల పంట పండింది. విద్యుత్ పొదుపు అంశాల్లో ఏడు నేషనల్ ఎనర్జి కన్జర్వేషన్ అవార్డులు అందుకున్నట్లు రైల్వే అధికారులు శనివారం తెలిపారు. ఈ అవార్డులు 2023 సంవత్సరంలో చేసిన విద్యుత్ పొదుపు మేరకు దక్కాయన్నారు. ఈ నెల 14 నుంచి 21 వరకు నిర్వహించనున్న ఇంధన పొదుపు వారోత్సవాలు ఘనంగా నిర్వహించనున్నామని పేర్కొన్నారు. ఈ దశలోనే ఇంధన పొదుపు అవార్డులను ప్రకటిస్తూ కేంద్ర ఇంధన మంత్రిత్వ శాఖ నిర్ణయం తీసుకుందని వివరించారు. దక్షిణ మధ్య రైల్వే ఆధ్వర్యంలో హైదరాబాద్ ప్యాసింజర్ రిజర్వేషన్ సిస్టం (పీఆర్‌ఎస్) ప్రథమ బహుమతి, విజయవాడలోని వ్యాగన్ డిపోకు ప్రథమ బహుమతి వచ్చిందని వెల్లడించారు. దక్షిణ మధ్య రైల్వే జోన్‌కు ద్వితీయ బహుమతి, లేఖా భవనానికి ద్వితీయ బహుమతి, రేటిగుంట, గుంతకల్ రన్నింగ్ రూంలకు మెరిట్ సర్టిఫికెట్లు, డివిజనల్ రైల్వే మేనేజర్ ఆఫీస్‌కు మెరిట్ సర్టిఫికెట్లు దక్కాయన్నారు.

# ఎంఎల్‌సి పదవులకు పల్లా, కౌశిక్‌రెడ్డి, కడియం రాజీనామా



హైదరాబాద్,డిసెంబర్9((అక్షరం న్యూస్)

ఎమ్మెల్సీ పదవులకు పలువురు బీఆర్ఎస్ నేతలు రాజీనామా చేశారు. పల్లా రాజేశ్వర్ రెడ్డి, కడియం శ్రీహరి, పాడి కౌశిక్ రెడ్డి ఎమ్మెల్సీలుగా నేడు రాజీనామా చేశారు. ఈ మేరకు రాజీనామా లేఖలను శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డికి అందజేశారు. వీరి రాజీనామాలను మండలి ఛైర్మన్ ఆమోదించారు. ఇటీవలే జరిగిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో వీరు ముగ్గురూ ఎమ్మెల్యేలుగా గెలిచిన విషయం తెలిసిందే. జనగామ, స్టేషన్ ఘన్‌పూర్, హుజూరాబాద్ నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలుగా వీరు ఎన్నికయ్యారు. నిబంధనల ప్రకారం 15 రోజుల్లోపు ఏదో ఒక సభ్యత్వానికి రాజీనామా చేయాల్సి ఉంటుంది. ఈ నేపథ్యంలో వారు ఎమ్మెల్సీ పదవులకు రాజీనామా చేశారు. ఖాళీ అయిన ఈ స్థానాలకు ఎన్నికల కమిషన్ ఆరు నెలల్లో ఎన్నికలు నిర్వహిస్తుంది.

# సోనియాగాంధీకి ప్రధాని మోడీ జన్మదినోత్సవ శుభాకాంక్షలు



న్యూఢిల్లీ, డిసెంబర్9అక్షరం న్యూస్)

యూపీఏ చైర్‌పర్సన్ సోనియా గాంధీ పుట్టిన రోజు నేడు. ఈ సందర్భంగా సోషల్ మీడియాలో సోనియాకు శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. రాజకీయ పార్టీలకు అతీతంగా పలువురు నేతలు కాంగ్రెస్ నాయకురాలికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతున్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సైతం సోనియాకు గ్రీటింగ్స్ తెలియజేశారు. 'సోనియా గాంధీకి పుట్టినరోజు శుభాకాంక్షలు. ఆమెకు సంపూర్ణమైన, ఆరోగ్యవంతమైన జీవితాన్ని ప్రసాదించాలని ఆ దేవుడిని ప్రార్థిస్తున్నా' అంటూ మోదీ ఎక్స్‌లో పోస్టు పెట్టారు. మోదీతో పాటుగా కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున్ ఖర్గే, కేసీ వేణుగోపాల్, శశి థరూర్, తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ తదితరులు సోనియా గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# ఏకకాలంలో 41 చోట్ల ఎన్ఐఏ దాడులు




న్యూఢిల్లీ, డిసెంబర్9(అక్షరం న్యూస్)

:ఇస్లామిక్ స్టేట్ ఉగ్రవాద కుట్ర కేసులో జాతీయ దర్యాప్తు సంస్థ ఎన్ఐఏ శనివారం ఆకస్మిక దాడులు చేపట్టింది. కర్ణాటక, మహారాష్ట్రలో ఏకకాలంలో 41 చోట్ల ఉదయం నుంచి విస్తృతంగా దాడులు నిర్వహిస్తోంది. మహారాష్ట్రలో 40 ప్రాంతాల్లో దాడులు కొనసాగుతున్నాయి. థానే రూరల్ ప్రాంతంలో 31 చోట్ల, థానే సిటీలో 9 చోట్ల, పూణెలో రెండు చోట్ల, మీరా భయాందర్‌లో ఒక చోట ఎన్ఐఏ అధికారులు సోదాలు చేపడుతున్నారు. కర్ణాటక రాష్ట్రంలో ఒక చోట అధికారులు తనిఖీలు చేపడుతున్నారు.

ఈ దాడుల్లో 13 మందిని ఎన్ఐఏ అధికారులు అరెస్ట్ చేశారు. వీరికి ఇస్లామిక్ స్టేట్‌తో సంబంధం ఉన్నట్లు అధికారులు చెప్పారు. దేశవ్యాప్తంగా ఉగ్రదాడులకు పాల్పడేందుకు ఇస్లామిక్ స్టేట్ ఉగ్రవాద సంస్థ కుట్ర పన్నిందన్న సమాచారంతోనే జాతీయ దర్యాప్తు సంస్థ ఈ దాడులు చేపడుతున్నట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి.

# రజినీ 170 సినిమా టైటిల్ ఆయన పుట్టినరోజే లాంచ్?

హైదరాబాద్,డిసెంబర్9(అక్షరం న్యూస్) జైలర్ వంటి బ్లాక్ బస్టర్ హిట్ తర్వాత సూపర్‌స్టార్ రజినీకాంత్ ప్రస్తుతం బ్యాక్ టు బ్యాక్ సినిమాలను లైన్‌లో పెట్టాడు. ఇప్పటికే తలైవా 170తో రజినీ బిజీగా ఉన్నాడని తెలిసిందే. జై భీమ్ ఫేం టీజే జ్ఞానవేళ్ దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీ ప్రస్తుతం షూటింగ్ దశలో ఉంది. లైకా ప్రొడక్షన్స్ బ్యానర్‌పై సుబాస్కరన్ నిర్మిస్తున్న ఈ మూవీలో బాలీవుడ్ మెగాస్టార్ అమితాబ్ బచ్చన్ కీలక పాత్ర పోషిస్తున్నాడు. తాజాగా ఈ సినిమా నుంచి ఒక సాలిడ్ న్యూస్ బయటకు వచ్చింది. ఈ సినిమా టైటిల్‌ను రజినీకాంత్ పుట్టినరోజు సందర్భంగా డిసెంబర్ 12న లాంఛ్ చేయనున్నట్లు తెలుస్తుంది. కాగా దీనిపై చిత్రబృందం నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. యథార్ధ సంఘటనల ఆధారంగా అల్లుకున్న ఆసక్తికర కథాంశంతో ఈ చిత్రం రూపొందుతోంది. ఇందులో



రజనీ బూటకపు ఎన్‌కౌంటర్లకు వ్యతిరేకంగా పోరాడే పోలీసు అధికారిగా కనిపించనున్నట్లు సమాచారం. ఈ మూవీలో గురు ఫేం రితికా సింగ్ వన్ ఆఫ్ ది ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోండగా.. ఈ చిత్రంలో రానా దగ్గుబాటి, ఫహద్ ఫాసిల్, మంజువారియర్, దుషారా విజయన్ ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రానికి అనిరుధ్ రవిచందర్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. తలైవా 170 మూవీ 2024లో థియేటర్లలో సందడి చేయనుంది. జైభీమ్ లాంటి సామాజిక సందేశాన్ని అద్భుతంగా ఆవిష్కరించిన జ్ఞానవేళ్ సిల్వర్ స్క్రీన్‌పై తలైవాను ఎలా చూపించబోతున్నాడని ఎక్జయిటింగ్‌గా ఎదురుచూస్తున్నారు సినీ జనాలు. రజినీకాంత్ మరోవైపు కూతురు ఐశ్వర్య రజినీకాంత్ దర్శకత్వంలో లాల్‌సలామ్‌లో కూడా నటిస్తుండగా.. షూటింగ్ పూర్తయింది. ఈ మూవీ పొంగళ్ 2024 కానుకగా విడుదల కానుంది. రజినీకాంత్ దీంతోపాటు స్టార్ డైరెక్టర్ లోకేశ్ కనగరాజ్ దర్శకత్వంలో తలైవా 171 కు కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడు. ఖైదీ, విక్రమ్ లాంటి బ్లాక్ బస్టర్ చిత్రాలను ఇండస్ట్రీకి అందించిన లోకేశ్ కనగరాజ్–రజినీకాంత్ కాంబోలో రాబోతున్న ఈ సినిమా ఎలా ఉండబోతుందోనని అంతా ఎక్జయిటింగ్‌గా చర్చించుకుంటున్నారు.

# త్రిష, చిరంజీవిలపై పరువునష్టం దావా

హైదరాబాద్,డిసెంబర్9(అక్షరం న్యూస్)

కోలీవుడ్ స్టార్ హీరోయిన్ త్రిష తమిళ నటుడు మన్సూర్ ఆలీ ఖాన్ క్షమాపణలు చెప్పిన విషయం తెలిసిందే. త్రిషపై ఇటీవలే ఆయన చేసిన అనుచిత వ్యాఖ్యలు చిత్ర పరిశ్రమలో తీవ్ర దుమారం రేగాయి. ఆయన వ్యాఖ్యలపై సినీలోకం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ విషయంలో తమిళ, టాలీవుడ్ చిత్ర ప్రముఖులు త్రిషకు అండగా నిలిచారు. ఆయనపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అయినప్పటికీ ఆయన మాత్రం క్షమాపణలు చెప్పేదే లేదని తేల్చి చెప్పారు. అయితే, పరిస్థితి తీవ్రత నేపథ్యంలో తాజాగా త్రిషపై చేసిన వ్యాఖ్యల విషయంలో ఆయన వెనక్కి తగ్గారు. ఈ మేరకు త్రిషకు బహిరంగ క్షమాపణలు చెప్పారు. అయితే ఈ పంచాయితీ మళ్లీ మొదటికొచ్చింది. ఈ వివాదం మగిసింది.. అంతా అయిపోయింది అనుకుంటున్న సమయంలో మరోసారి ఈ గొడవ కొత్త రూపం సంతరించుకుంది. త్రిషకు బహిరంగ క్షమాపణలు చెప్పిన మరుసటి రోజు మన్సూర్ ఆలీ ఖాన్ మీడియా ముందు మాట్లాడుతూ.. త్రిషకు, ఖుష్బూ, చిరంజీవిలకు పరువునష్టం కింద నోటీసులు పంపిస్తున్నానంటూ ప్రకటించిన విషయం తెలిసిందే. చెప్పినట్లుగానే.. త్రిషకు, ఖుష్బూ, చిరంజీవిలపై శుక్రవారం మద్రాస్ హైకోర్టులో పరువు నష్టం దావా వేశారు. తన లాయర్ ధనంజయన్ ద్వారా కోటి నష్టపరిహారం చెల్లించాలని పిటిషన్‌లో కోరారు. ఇక ఈ పిటిషన్‌లో వీడియో మొత్తం చూడకుండా తన పరువుకు భంగం కలిగించారని మన్సూర్ అలీఖాన్ పేర్కొన్నాడు. ఈ కేసు డిసెంబర్ 11న మద్రాసు హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సతీష్ కుమార్ ధర్మాసనం ముందు విచారణకు రానుంది. రీసెంట్‌గా ఒక ఇంటర్వ్యూలో పాల్గొన్న తమిళ నటుడు మన్సూర్ అలీ ఖాన్ 'లియో' మూవీపై మాట్లాడుతూ.. లియో చిత్రంలో త్రిష నటిస్తున్నారని నాకు తెలిసింది. నేను కూడా ఈ సినిమాలో నటిస్తున్న అయితే త్రిషతో నేను చేసే సన్నివేశాలలో ఒక్క సన్నివేశం అయినా బెడ్‌రూమ్ సీన్ ఉంటుందని అనుకున్నా. నా మునుపటి సినిమాల లాగానే ఈ సినిమాలో కూడా త్రిషను బెడ్రూమ్ కి తీసుకెళ్లవచ్చని అనుకున్నాను. కానీ అలా జరగలేదు. నేను ఇంతకుముందు చాలా సినిమాల్లో చాలా రేప్ సీన్లు చేశాను. రేప్ సీన్లు నాకు కొత్త కాదు. కానీ కశ్మీర్‌లో షూటింగ్ జరుగుతున్నప్పుడు సెట్స్‌లో త్రిషను కనీసం నాకు చూపించలేదు. అంటూ మన్సూర్ కామెంట్స్ చేశారు. దీంతో ఈ వార్తలు సోషల్ మీడియాలో తెగ వైరల్ అయ్యాయి. దీంతో మన్సూర్ అలీ ఖాన్ వ్యాఖ్యలపై పలువురు సినీతారలు మండిపడుతున్నారు. మరోవైపు ఈ ఘటనపై త్రిష కూడా ఘాటుగా స్పందించింది. మన్సూర్ అలీ ఖాన్ నా గురించి నీచంగా, అసహ్యంగా మాట్లాడిన వీడియో నా దృష్టికి వచ్చింది. నేను దీనిని తీవ్రంగా ఖండిస్తున్నాను. ఇది లైంగికంగా, అగౌరవంగా, స్త్రీ ద్వేషపూరితంగా, అసహ్యకరమైనదిగా అనిపిస్తోంది. అతనిలాంటి దయనీయ వ్యక్తితో ఇప్పటివరకు స్క్రీన్ స్పేస్‌ను ఎప్పుడూ పంచుకోనందుకు నేను అదృష్టవంతురాలిని. నా మిగిలిన కెరీర్ లో అలాగే నా సినిమాలో అతడు లేకుండా చూసుకుంటాను. మన్సూర్ అలీ ఖాన్ లాంటి వారి వల్ల మానవాళికి చెడ్డపేరు వస్తుంది. అంటూ త్రిష ట్విట్టర్‌లో రాసుకొచ్చింది.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609